సోమవారం

11-3-2024

సంపుటి : 20 సంచిక : 180

పేజీలు : 12 + 24

వెల : రూ. 6/-

www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.


## అరుణ్ గోయెల్‌కు 'సెల్యూట్'

### పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ



**కోల్‌కతా:** సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తోన్న వేళ కేంద్ర ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయెల్ అనూహ్యంగా తన పదవికి రాజీనామా చేయడం దేశ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ఈ పరిణామంపై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. భాజపా ఒత్తిడికి లొంగి పోలేదంటూ గోయెల్‌పై

# నీలాగా రాంగ్ రూట్లో రాలేదు

అసంబద్ధ హామీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కామారెడ్డి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ప్రజలు మోసపోవాలనే కోరుకుంటారు అని రేవంత్ రెడ్డి టీవీల్లో చెప్పారు.

- తెలంగాణ ఉద్యమం నుంచి వచ్చిన బిడ్డను నేను
- మోసగాడైనా.. నిజాయితీగల్ల మోసగాడు రేవంత్ రెడ్డి
- కాంగ్రెస్ పార్టీకి బొంద తవ్వేది ఆడబిడ్డలే
- కామారెడ్డి ఫలితం చేదు జ్ఞాపకాన్ని మిగిల్చింది
- తెలంగాణలో మళ్లీ పూర్వ వైభవం వస్తది
- మన జైత్రయాత్ర మొదలు పెడుదాం
- సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**కామారెడ్డి, మార్చి10 (నినాదం న్యూస్) :** ప్రజలు మోసగాళ్లనే నమ్ముతారు.. ప్రజలు కోరుకునేది మేం చేస్తాం అని రేవంత్ చెప్పిండు. ఆయన నిజాయితీగా చెప్పిండు. మోసగాడైనా నిజాయితీగల్ల మోసగాడు రేవంత్ రెడ్డి.. మోసం చేస్తా అని చెప్పిండు మోసం చేసిండు అని కేటీఆర్ పేర్కొన్నారు. గొర్రెలు కసాయిలను నమ్ముతది.. అట్లనే మోసపోయేటోళ్లు మోసం చేసే వాళ్లనే నమ్ముతారు అని తెలిపారు. పొంకనాల పోతిరెడ్డి లాగా ఎన్నో మాటలు చెప్పిండు రేవంత్ రెడ్డి. రూ. 2 లక్షల రుణం తెచ్చుకుంటే డిసెంబర్ 9న మాఫీ చేస్తానని పొంకనాల పోతిరెడ్డి నరికిండు. డిసెంబర్ 9, జనవరి 9, ఫిబ్రవరి 9 పాయే.. మార్చి 9 కూడా పీకింది. ఇప్పుడు మనం యాది చేస్తే.. ఏవేవో మాట్లాడుతున్నారు. యాది చేస్తాం.. రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోతే నీ భరతం పడుతాం అని రేవంత్ రెడ్డిని కేటీఆర్ హెచ్చరించారు. ఆడపిల్లల వివాహాలకు తులం బంగారం ఇస్తానని రేవంత్ ఎన్నికల సమయంలో చెప్పిండు.. మూడు నెలలు అవుతుంది.. ఇంత వరకు తులం బంగారం ఇవ్వలేదు. ఇప్పటికీ కేసీఆర్ అమలు చేసిన కల్యాణలక్ష్మి చెక్కులే ఇస్తున్నారు. రూ. లక్షనే ఇస్తుండు. బంగారం లేదు.. మన్ను లేదు.

మిగతా 2వ పేజిలో..

### సీఎం బోటి పేగులు కొడుతున్నడా..? : కేటీఆర్

సీఎం రేవంత్‌రెడ్డి మెడల పేగులు వేసుకుంటా అంటున్నడని.. ఆయన బోటి పేగులు కొడుతున్నడా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పేరు పొంగనాలు రేవంత్‌రెడ్డి అని అంటున్నానన్నారు. గంభీరావుపేట మండల బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్నారు.

### కేంద్ర ఎన్నికల సంఘంలో ఇద్దరు

# కొత్త కమిషనర్లు..!

### 15లోగా భర్తీ చేయనున్న సెలక్షన్ కమిటీ..!

**న్యూఢిల్లీ, మార్చి10 (నినాదం న్యూస్) :** కేంద్ర ఎన్నికల సంఘంలో ఖాళీలను భర్తీ చేసే దిశగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఎన్నికల కమిషన్‌లో ఇద్దరు కమిషనర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కేవలం సీఈసీ రాజీవ్ కుమార్ మాత్రమే మిగిలారు. ఇంతకు ముందు కమిషనర్లుగా కొనసాగిన అనూప్ చంద్ర పాండే పదవీ విరమణ చేయగా.. అరుణ్ గోయల్ రాజీనామా చేశారు. లోక్‌సభ ఎన్నికలకు షెడ్యూల్‌ను ప్రకటించే తరుణంలోనే ఆయన అనూహ్య నిర్ణయం తీసుకున్నారు. ఆయన రాజీనామాకు రాష్ట్రపతి ద్రౌపది ఆమోదం తెలిపారు. ఈ ఖాళీలను మార్చి 13లోగా భర్తీ చేసేందుకు కేంద్రం ఏర్పాట్లు చేస్తున్నది. హోం సెక్రటరీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ సెక్రటరీతో కూడిన

మిగతా 2వ పేజిలో..




## చీపురుతో బీఆర్ఎస్‌ను ఊడ్చేసినా సిగ్గులేదా



ఏం సాధించారని 'కదనభేరీ' సభను పెడుతున్నారు - బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్

**కరీంనగర్, మార్చి10 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలను నాలుగు రోజుల్లో అమలు చేయాల్సిందేనని.. హామీలను అమలు చేయకపోతే వదిలి పెట్టమని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు. మంత్రుల కేబినెట్ మీటింగ్‌లో 6 గ్యారెంటీలకు ఆమోదం తెలిపి నిధులను విడుదల చేయాల్సిందేనని పట్టుబట్టారు. ఆదివారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అనవసరంగా తన గురించి మాట్లాడుతున్నారని చెప్పారు. పార్లమెంట్ రికార్డులు చూసుకుంటే తాను పార్లమెంట్‌కు వెళ్లానో లేదో కేటీఆర్‌కు తెలుస్తుందని చెప్పారు.

మిగతా 2వ పేజిలో..

# వరదల బీభత్సం


### ఇండోనేసియాలో భారీ వరదలు : 21 మంది మృతి



ఇండోనేసియాలో వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఈ దేశంలోని సుమత్ర ద్వీపంలో కుండపోత వర్షాల కారణంగా తలెత్తిన వరదలతో 21 మంది మృతి చెందారు. మరో ఏడుగురు గల్లంతయినట్లు అధికారులు తెలిపారు.

**జకార్తా:** ద్వీపం పశ్చిమ భాగంలోని పెసిసిర్ సెలటన్ జిల్లాలో నది ఉప్పొంగడం వల్ల టన్నుల కొద్దీ మట్టి, బండరాళ్లు నివాసాల్లోకి వచ్చినట్లు విపత్తు నిర్వహణ అధికారి తెలిపారు. కుంభవృష్టి వర్షం కారణంగా భారీ వృక్షాలు కూడా నేలకొరిగినట్లు చెప్పారు. పట్టణాలు, గ్రామాల్లోకి మోకాళ్ల లోతున వరద నీరు చేరింది. బోట్ల సాయంతో వర్షంలోనే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు అధికారులు తరలించారు. వరద ఉద్ధృతితో రహదారులన్నీ నదులను తలపిస్తున్నాయి. ఆకస్మిక వరదల కారణంగా రెండు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విపత్తు నిర్వహణ అధికారులు తెలిపారు. గల్లంతయిన

## కల్లు సీసాల్లో పాము



**మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి, మార్చి 10(నినాదం న్యూస్):** మహబూబ్ నగర్ జిల్లాలోని భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలో గల అమిస్తాపూర్‌లో ఉన్న చెన్న గౌడ్ కల్లు దుకాణంలోని కల్లు సీసాలో పాము కనిపించడం కలకలం సృష్టించింది. సీసాల్లో పాము ఉన్న విషయాన్ని గమనించక కల్లు తాగిన అమిస్తాపుర్ గ్రామానికి చెందిన మహిళ స్పృహ తప్పి పడిపోయింది. మహిళా ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తూ కల్లు దుకాణం

## నేను అలాంటి నేతను కాను

- దేశాభివృద్ధి కోసమే నా ప్రయాణం..
- 15 విమానాశ్రయ ప్రాజెక్టులు ప్రారంభించిన ప్రధాని మోదీ



**లఖ్‌నవూ:** ఎన్నికల సమయంలో ఓటర్లను నమ్మించేందుకు గత ప్రభుత్వాలు తప్పుడు హామీలు ఇచ్చి ఆ తర్వాత కనిపించకుండా పోయేవని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తాను మాత్రం అటువంటి నేతను కాదన్నారు. ఉత్తరప్రదేశ్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మోదీ.. అనంతరం ఏర్పాటు

2వ పేజిలో..

### సమరానికి సిద్ధం

## కావాలి

- కాషాయ పార్టీని మట్టికరిపించడమే విపక్ష కూటమి లక్ష్యం
- డీఎంకే చీఫ్, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్



2

## మోదీ జపం చేస్తే..డిన్నర్ క్యాన్సిల్



### మహిళలకు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పిలుపు

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేరెత్తితే తమ భర్తలకు భోజనం పెట్టొద్దని మహిళలకు ఢిల్లీ ముఖ్య మంత్రి అరవింద్ కేజ్రీవాల్ పిలుపు నిచ్చారు.

**న్యూఢిల్లీ, మార్చి10 (నినాదం న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేరెత్తితే తమ భర్తలకు భోజనం పెట్టొద్దని మహిళలకు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పిలుపునిచ్చారు. మహిళా సాధికారత కోసం తమ ప్రభుత్వం ఎంతో చేసిందన్నారు.

మిగతా 2వ పేజిలో..

## కాళేశ్వరం విషయంలో కేసీఆర్‌ది తప్పుడు నిర్ణయం



- ఒక డ్యాం పేరుతో లక్ష కోట్లు దోచుకున్నారు
- కాళేశ్వరంలా కూలిపోయిన ప్రాజెక్టు దేశ చరిత్రలోనే లేదు: కోదండరాం

**హైదరాబాద్, మార్చి10 (నినాదం న్యూస్):** కాళేశ్వరం ప్రాజెక్టుపై తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొ. కోదండరాం సంచలన ఆరోపణలు చేశారు. దేశ చరిత్రలోనే కాళేశ్వరం లాగా కూలిపోయిన ప్రాజెక్టు లేదంటూ.. తీవ్ర విమర్శలు చేశారు. కాళేశ్వరంలో 3 పిల్లర్లు కుంగిపోవటం కాదని.. మూడు వ్యవస్థలే కుప్పకూలిపోయాయంటూ

# నలుగురు జంప్

### బీఆర్ఎస్‌కు బిగ్ షాక్.. బీజేపీలో చేరిన కీలక నేతలు..





**న్యూఢిల్లీ, మార్చి10 (నినాదం న్యూస్) :** పార్లమెంట్ ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన నలుగురు కీలక నేతలు బీజేపీ లో చేరారు. మాజీ ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు సైదిరెడ్డి, జలగం వెంకట్రావు, మాజీ ఎంపీలు గొడెం నగేష్, సీతారాం నాయక్ బీజేపీలో చేరారు. బీజేపీ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ తరుణ్ చుగ్, లక్ష్మణ్ పార్టీ కండువా కప్పి వారిని ఆహ్వానించారు. హుజూర్‌నగర్ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచిన సైదిరెడ్డి.. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిపాలయ్యారు. కేటీఆర్‌కు అంత్యంత సన్నిహితుడిగా సైదిరెడ్డికి పేరుంది. ఇక జలగం వెంకట్రావు ఖమ్మం జిల్లాలో కీలక నేత. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం జిల్లా నుంచి ఆయనొక్కరే బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలపొందారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఆయనకు టికెట్ ఇవ్వలేదు. దాంతో అసంతృప్తిలో

మిగతా 2వ పేజిలో..

### కాంగ్రెస్‌లో

## కోల్డ్ వార్

- భట్టి విక్రమార్క నా మీద పగ పట్టిండు
- కన్నీరు పెట్టుకున్న వీ హనుమంతరావు



**హైదరాబాద్, మార్చి10 (నినాదం న్యూస్) :** ఖమ్మం ఎంపీ టికెట్ రాకుండా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తన మీద పగ పట్టిండు, కక్ష పెంచుకున్నాడని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత

మిగతా 2వ పేజిలో..

### కేసీఆర్ పార్టీతో పొత్తుకు

## మాయావతి గ్రీన్ సిగ్నల్

**లక్నో/హైదరాబాద్ :** తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికల ముందు కొత్త రాజకీయ పొత్తు ఖరారైంది. బీఆర్



## ప్రణీత్ రావుపై కేసు నమోదు



**హైదరాబాద్, మార్చి10 (నినాదం న్యూస్):** గత కేసీఆర్ ప్రభుత్వంలో స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచి (ఎస్ఐబీ) డీఎస్పీగా పనిచేసిన దుగ్యాల ప్రణీత్ రావు కేసు దర్యాప్తులో పోలీసులు వేగం పెంచారు. ఈ కేసు విచారణ సమయంలో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. దర్యాప్తులో

మిగతా 2వ పేజిలో..

# ప్రణీత్ రావుపై కేసు నమోదు

భాగంగా ప్రణీత్ రావుపై పంజాగుట్ట పోలీసులు ఈరోజు(ఆదివారం) కేసు నమోదు చేశారు. ఆయనతో పాటు మరికొంత మందిపై కేసు నమోదు చేశారు. ఎస్ఐబీ అదనపు ఎస్పీ డి.రమేష్ ఫిర్యాదు మేరకు ఈ కేసును పోలీసులు నమోదు చేశారు. ఎస్ఐబీ కార్యాలయంలోని రెండు గదుల్లో ఉన్న 17 కంప్యూటర్లను ప్రణీత్‌రావు అనధికారికంగా రహస్య సమాచారాన్ని సేకరించినట్లు అధికారులు గురించారు. ఇటీవల స్వాధీనం చేసుకున్న కొన్ని కంప్యూటర్లలో కీలక రికార్డులు మాయమైనట్లు అధికారులు గుర్తించారు. ఎలక్ట్రానిక్ డివైసుల్లోని డేటా, ఇతర డాక్యుమెంట్లు మాయ కావడం పోలీసుశాఖతో పాటు రాజకీయ వర్గాల్లోనూ ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత తన వద్ద ఉన్న సమాచారాన్ని ఇతర హార్డ్ డిస్కుల్లోకి ప్రణీత్ రావు మార్చుకున్నట్లు అధికారులు గుర్తించారు. ప్రణీత్ రావు మీద ఏపీసీ 409, 427, 201, 120(బీ), పీడీపీపీ, ఐటీ యాక్ట్‌లను పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో %వా×దీ% (స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్) డీఎస్పీగా పని చేసిన దుగ్యాల ప్రణీత్ రావు సస్పెండ్ అయిన విషయం తెలిసిందే. ఈ మేరకు తెలంగాణ డీజీపీ రవి గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధుల ఫోన్లు టాప్ చేసినట్లు ఆయనపై పెద్దఎత్తున ఆరోపణలు వచ్చాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వం మారటంతో ఆయన వ్యవహారశైలిపై విచారణ చేయించారు. విచారణలో అది నిజమని తేలటంతో తాజాగా.. ఆయనను తెలంగాణ ప్రభుత్వం సస్పెండ్ చేసింది.

# నేను అలాంటి నేతను కాను

చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. "35 ఏళ్ల క్రితం చేసిన వాగ్దానాలను ఇప్పటికీ నెరవేర్చలేకపోయారు. గత ప్రభుత్వాల్లో కొందరు నేతలు ప్రజలను మోసం చేసేందుకు హామీలు ఇచ్చేవారు. ఫలితాల అనంతరం వారితో పాటు హామీలు కూడా కనుమరుగయ్యాయి. అలాంటి జాబితాలో నన్ను కూడా చేర్చేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నం చేస్తున్నాయి. కానీ, నేను అలాంటి నాయకుడిని కాదు. మోదీ ఎప్పుడూ భిన్నమైన వ్యక్తి" అని అభివర్ణించుకున్నారు. "అభివృద్ధి కోసం 2019లో మా ప్రభుత్వం వేసిన పునాది ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని చేసింది కాదు. ఆ ప్రాజెక్టులను నేడు ప్రారంభించాం. నా ప్రయాణం కేవలం దేశ అభివృద్ధి కోసమే. 2047 నాటికి దేశాన్ని 'వికసిత్ భారత్'గా మార్చాలనే సంకల్పంతో పని చేస్తున్నా" అని మోదీ పేర్కొన్నారు. యూపీలో రూ. 34,700 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. వీటిలో 16 విమానాశ్రయాలు, బహుళ అభివృద్ధి ప్రాజెక్టులున్నాయి. సీఎం యోగి ఆదిత్యనాథ్, భాజపా నేతలతో కలిసి అజంగఢ్‌లోని మందూరిలో మోదీ పర్యటించారు.

# మోదీ జపం చేస్తే.. డిన్నర్ క్యాన్సిల్

మహిళలందరూ తమ కుటుంబసభ్యులతో ఆప్‌కు ఓటేయించాలని విజ్ఞప్తి చేశారు. శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ, 'అనేక మంది పురుషులు ఈ మధ్య మోదీ పేరు జపిస్తున్నారు. ఈ పరిస్థితిని మీరే (మహిళలు) చక్కదిద్దాలి. మీ భర్తలు మోదీ పేరెత్తితే వారికి రాత్రి భోజనం పెట్టొద్దు. కుటుంబ సభ్యులు ఆప్‌కు ఓటేసేలా మీ మీద వారితో ఒట్టు వేయించుకోండి. బీజేపీకి మద్దతు ఇస్తున్న మహిళలకు మీ సోదరుడు కేజీవాల్ గురించి చెప్పండి. నేను వాళ్లకు ఎప్పటికీ అండగా ఉంటానని వివరించండి' అని మహిళలకు కేజ్రీవాల్ విజ్ఞప్తి చేశారు. 'నేను ఉచిత విద్యుత్, ఉచిత బస్ టిక్కెట్లు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేయండి. ఇప్పుడు నేను 18 ఏళ్లు పైబడ్డ మహిళలందరికీ నెలనెలా రూ.1000 ఇస్తున్నాను. మరి బీజేపీ మహిళలకు ఏం చేసింది? బీజేపీకి ఓటు వేయాల్సిన అవసరం ఏముంది?' అని ఆయన ప్రశ్నించారు. మహిళా సాధికారత పేరిట దేశంలో మోసాలు జరుగుతున్నాయని కేజ్రీవాల్ అన్నారు. 'ఈ పార్టీలు ఏదొక మహిళకు ఓ పోస్టు ఇచ్చి మహిళలందరూ సాధికారత సాధించారని చెప్పుకుంటున్నాయి. మహిళలకు అధికారం వద్దని నేను అనట్లేదు. వాళ్లకు కూడా పెద్ద పోస్టులు కావాలి. టిక్కెట్లు ఇవ్వాల్సిందే. వాళ్ళకు అన్నీ అందాలి. అయితే, ఇద్దరో నలుగురో మహిళలు ఈ ప్రయోజనాలు పొందితే మిగతా వారి పరిస్థితి ఏంటి అన్నదే తాను ప్రశ్నిస్తున్నాను అని చెప్పారు. తమ కొత్త పథకం ముఖ్యమంత్రి మహిళా యోజన సమ్మాన్‌తోనే మహిళలకు నిజమైన సాధికారత వస్తుందన్నారు. ఈ పథకం ప్రపంచంలోనే అతిపెద్ద మహిళా సాధికారత కార్యక్రమని చెప్పారు. శ్రీరాముడు ఈ కాలంలో జీవించివుంటే తమ పార్టీలో చేరాలని భారతీయ జనతా పార్టీ నేతలు ఒత్తిడి చేసేవారని, అందుకు ఆయన నిరాకరించివుంటే ఈడీ, సీబీఐని ఉసిగొల్పేందని ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఎద్దేవా చేశారు. దేశంలో తానేదో పెద్ద ఉగ్రవాదిని అయినట్టుగా ఈడీ అధికారులు పదేపదే సమన్లు పంపిస్తున్నారంటూ మండిపడ్డారు. తనను జైలుకు పంపి తమ ప్రభుత్వాన్ని కూలదోయాలని చూస్తుందని ఆరోపించారు. ఇటీవల ఢిల్లీ అసెంబ్లీలో తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై అరవింద్ కేజ్రీవాల్ ప్రసంగిస్తూ, శ్రీరాముడు కనుక ఈ కాలంలో ఉండివుంటే బీజేపీ ఆయనను కూడా వదిలేది కాదన్నారు. తమ పార్టీలో చేరమని ఒత్తిడి చేసి ఉండేదన్నారు. ఒకవేళ రాముడు కనుక బీజేపీలో చేరేదిలేదని చెబితే ఈడీ, సీబీఐలను ఆయనపైకి ఉసిగొల్పి ఉండేదని వ్యాఖ్యానించారు. తమ ప్రభుత్వం వికాస్ మోడల్‌ను కొనసాగిస్తుంటే బీజేపీ మాత్రం వినాశ్?ను ఎంచుకుని ప్రతిపక్ష పార్టీలను ఏలుతున్న ప్రభుత్వాలను పడగొడుతుందని ఆరోపించారు. తనకు 8 సమన్లు పంపడంపై ఆయన తీవ్ర స్థాయిలో స్పందించారు. తనను అరెస్టు చేసి జైలుకు పంపి తమ ప్రభుత్వాన్ని పడగొట్టాలని చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోనే తాను అతిపెద్ద ఉగ్రవాదిని అయినట్టు వారు తనకు నోటీసులు పంపారని పేర్కొన్నారు.

# వరదల బీభత్సం

ఏడుగురి కోసం సిబ్బంది గాలిస్తున్నట్లు, సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు అధికారులు వెల్లడించారు. కాగా, గురువారం నుంచి పడాంగ్ సహా మొత్తం ఎనిమిది ప్రాంతాల్లో కొండచరియలు విరిగి పడి దాదాపు 200 ఇళ్లు నేలమట్టం అయినట్లు వెల్లడించారు. పలు చోట్ల వంతెనలు, రోడ్లు దెబ్బతిన్నాయి. కొండచరియలు విరిగిపడి చాలా మార్గాలు మూసుకుపోయినట్లు అధికారులు తెలిపారు. మెరుపు వరదలతో సుతేరా ఉప జిల్లాలో 200 కుటుంబాలున్న గ్రామానికి ఇతర ప్రాంతాలతో సంబంధాలు తెగిపోయాయి. వరద నీరు తగ్గుముఖం పట్టినా కొండచరియల శిథిలాల కారణంగా సహాయ కార్యక్రమాలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. కాగా, వరద ప్రభావిత ప్రాంతాల్లోని సుమారు 80 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు ఇండోనేషియా ప్రభుత్వం వెల్లడించింది. సుమత్ర ప్రావిన్స్‌లోని 9 జిల్లాల్లో 20 వేల ఇళ్లు ఈ భారీ వర్షాల కారణంగా నీటిలో మునిగినట్లు అధికారుల తెలిపారు.

## కేంద్ర ఎన్నికల సంఘంలో

# ఇద్దరు కొత్త కమిషనర్లు..!




న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ నేతృత్వంలోని సెర్చ్ కమిటీ మొదట రెండు పోస్టులకు ఐదుగురి పేర్లతో రెండు వేర్వేరు పేర్లను షార్ట్‌లిస్ట్ చేస్తుంది. ఆ తర్వాత ప్రధాని మంత్రి నేతృత్వంలోని కమిటీ ఇద్దరు కమిషనర్లను ఖరారు చేసింది. ఈ కమిటీలో ప్రధానితో పాటు కేంద్రమంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నేత అధిర్ ర ఉంటారు. అయితే, కమిటీలో సభ్యుల సౌకర్యాన్ని బట్టి ఈ నెల 13, 14 తేదీల్లో సెలక్షన్ కమిటీ సమావేశం అయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ నెల 15లోగా నియామకాలను పూర్తి చేసే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి.

# కాళేశ్వరం విషయంలో కేసీఆర్‌ది తప్పుడు నిర్ణయం

తనదైన స్టైల్‌లో విమర్శలు గుప్పించారు. దేశ చరిత్రలోనే.. ఇప్పటివరకు కాళేశ్వరంలా కూలిపోయిన ప్రాజెక్టు లేదని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. కాగ్ సూచనలను ఏమాత్రం పట్టించుకోకుండా గత ప్రభుత్వం సొంత నిర్ణయాలతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించిందంటూ తీవ్ర విమర్శలు చేశారు. కాళేశ్వరంలో 3 పిల్లర్లు కుంగిపోవటం కాదని.. 3 వ్యవస్థలు కుప్పకూలిపోయాయని కోదండరాం ఆరోపించారు. గుండు గుత్తగా ప్రాజెక్టు నిర్మాణాన్ని కాంటాక్టులకు కేసీఆర్ ప్రభుత్వం అప్పజెప్పిందని కోదండారం ఆరోపించారు. ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం మాత్రం.. కాళేశ్వరం కుంగుబాటుకు బాధ్యులను గుర్తించి కఠినంగా శిక్షించాలని కోందండరాం కోరారు. బీఆర్ఎస్ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టు పైన అసత్య ప్రచారాలు చేసి తప్పించుకుందామని ప్లాన్ చేస్తున్నారని విమర్శించారు. మేడిగడ్డ నుంచి కాళేశ్వరం ప్రాజెక్టుకు 80 శాతం నీళ్లు ఎత్తిపోస్తామని గత ప్రభుతం మాటలు చెప్పిందని.. కానీ మల్లన్న సాగర్‌లో 20 టీఎంసీలు నీళ్లు నింపితేనే 5 లక్షల మంది ప్రాణాలకు అపాయమని అధికారులు హెచ్చరిస్తున్నట్టు కోదండరాం గుర్తు చేశారు.

కాళేశ్వరం ప్రాజెక్టుపై సరైన విచారణ జరగకుండా డబ్బు ఖర్చు పెట్టకూడదని రేవత్ రెడ్డి సర్కారుకు కోదాండరాం సూచించారు. కృష్ణా నది మీద ఉన్న ప్రాజెక్టుల నిర్మాణాలను పూర్తిగా పక్కన పెట్టారని మండిపడ్డారు. అంతర్జాతీయ నిపుణుల సూచనలు తీసుకొని ప్రాజెక్ట్ మరమ్మతు విషయంలో ముందుకు వెళ్లాలని సూచించారు. ఒక డ్యాం పేరుతో లక్ష కోట్లు దోచుకున్నారని కేసీఆర్ కుటుంబంపై కోదండరాం తీవ్ర స్థాయి ఆరోపణలు.

# సీఎం బోటి పేగులు కొడుతున్నడా..? : కేటీఆర్

ఈ సందర్భంగా కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. తుమ్మిడి, బమ్మిడి చేసి అడ్డగోలుగా అబద్ధాలు చెప్పి 420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని కేటీఆర్ విమర్శించారు. సీఎం జీవో తీసి రైతులకు, పెంచిన పెన్షన్లు, రైతుబంధు, రూ.500 బోనస్ ఇవ్వాలన్నారు. పార్లమెంట్ ఎన్నికలు అయ్యాకా.. కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచిన బీజేపీలో చేరుతాడన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాదని.. బీజేపీకి వత్తాసు పలుకుతున్నాడని ఆరోపించారు. ఉన్నది కాంగ్రెస్ పార్టీ కాదు సగం బీజేపీ.. సగం కాంగ్రెస్ అన్నారు. బండి సంజయ్‌ని ఐదు సంవత్సరాలు ప్రజలు ఎట్లా భరించారోనన్న కేటీఆర్.. ఆయన మాత్రం కరీంనగర్‌కు గుది బండ సంజయ్ అన్నారు. గంభీరావుపేటకు 24గంటల నీళ్లు ఉండాలని కేసీఆర్ చిరకాల కోరిక అని.. ఎగువ మానేరు నర్మాల ప్రాజెక్టులో నిత్యం నీళ్లు ఉండేవి ఇప్పుడు అందులో నీళ్లు ఉన్నాయా..? అంటూ ప్రశ్నించారు. ఎర్రటి ఎండల్లో కూడా కాళేశ్వరంలో రోజుకు ఐదు వేల క్యూసెక్కుల నీళ్లు సముద్రం పాలవుతున్నాయన్నారు. కేసీఆర్ సీఎం అయితే.. అవి ఒడిసి పట్టి నీళ్లు ఎత్తిపోసేలా ఇంజినీర్లు కృషి చేశారన్నారు. సీఎంకి చిత్తశుద్ధి ఉంటే కాళేశ్వరం రిపేర్ చేయించి నీళ్లు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యలు కోసం గొంతు విప్పుతామని.. కాంగ్రెస్ భరతం పడుతామన్నారు. 100 రోజుల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని.. లేకపోతే ప్రజలు మీ వీపులు పగుల గొడుతరన్నారు. కరీంనగర్ పార్లమెంట్ కదన భేరి సభపై కుట్రలు పన్నుతున్నారని.. పొలాలు ఎండిపోతే బోనస్ ఇవ్వకుండా కుట్రలు చేస్తున్నారన్నారు. ఎండిన పంటలకు రూ.10వేల బోనస్ ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# నీలాగా రాంగ్ రూట్లో రాలేదు

వంద రోజులు నిండిన తర్వాత కాంగ్రెస్ పార్టీకి బొంద తవ్వేది ఈ ఆడబిడ్డలే అని చెబుతున్నాను. ఎక్కువ టైం పట్టదు.. మార్చి 17కు వంద రోజుల సినిమా పూర్తవుతది. మహాలక్ష్మి కింద ఇంట్లో కోడళ్లు ఉంటే రూ. 2500 ఇస్తా, అత్తలకు నెలకు రూ. 4 వేలు, వారి భర్తలకు రూ. 4 వేలు ఇస్తా అని చెప్పిండు రేవంత్. మరి మహాలక్ష్మి ఎక్కడికి పోయింది. రైతులకు క్వింటా ల్‌కు రూ. 500 బోనస్ ఇస్తా అన్నాడు.ఇప్పుడు యాసంగి పంట కోతకు వస్తుంది. నీకు చిత్తశుద్ధి ఉంటే, రైతుల మీద ప్రేమ ఉంటే.. ఎన్నిల కోడ్ వచ్చే లోపు బోనస్ ప్రకటించాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. నేను అయ్య పేరు చెప్పుకుని రాజకీయాల్లో రాలేదన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గట్టి కౌంటర్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి లాగా తాను రాంగ్ రూట్లో రాలేదని, బరాబర్ తెలంగాణ ఉద్యమం నుంచి వచ్చిన బిడ్డను అని కేటీఆర్ తేల్చిచెప్పారు. కామారెడ్డి నియోజ కవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. రాహుల్ గాంధీ అమ్మ, అయ్య పేరు చెప్పుకోని బతుకుతుండు. అంత ఎందుకు నీ పక్కన ఉన్న శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ వాళ్ల అయ్యల పేర్లు చెప్పుకొని వచ్చారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వాళ్ల అన్న పేరు.. భట్టి విక్రమార్క వాళ్ల అన్న మల్లు అనంత రాములు పేరు చెప్పుకుని వచ్చారు. దొంగల మధ్య ఉన్న నువ్వు ఇలాంటి మాటలు మాట్లాడటం సరికాదన్నారు కేటీఆర్. మా అయ్య పేరు కేసీఆర్.. బరాబర్ ఉద్యమం నుంచి వచ్చిన బిడ్డను నేను. మీలాగా వాళ్ల, వీళ్ల బూట్లు నాకి, సంచులు మోసి రాలేదు.. ఒక్కసారి కాదు ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచాను. నీలాగా రాంగ్ రూట్లో రాలేదు. చవుట పనులు చేసి, పార్టీలు మారి దిక్కుమాలిన పనులు చేసి రాలేదు. చేతగాని వాడినైతే మళ్లా నేను సిరిసిల్లలో గెలుస్తానా..? ఐదుసార్లు గెలిపించారు. కారు కూతలు, రోత మాటలు వద్దు.. ముఖ్యమంత్రిలాగా మాట్లాడు అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సూచించారు.మొన్నటి ఎన్నికల్లో కామారెడ్డి ఫలితం చేదు జ్ఞాపకాన్ని మిగిల్చింది. దాన్ని గురించి చర్చ, రాద్ధాంతం వద్దు. గతం గతః భవిష్యత్‌పై ముందు చూపు ఉండాలి. కామారెడ్డి నుంచి 5 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై అందరికీ అందుబాటులో ఉన్న గంప గోవర్ధన్ మీకు అండగా ఉన్నారు. రేపటి రోజున గంప గోవర్ధన్ నాయకత్వంలో పార్లమెంట్ ఎన్నికలకు ముందుకు పోతామని కేటీఆర్ తెలిపారు. ఎతెలంగాణలో మళ్లీ పూర్వ వైభవం వస్తది.. మంచి రోజులు వస్తాయి.

తెలంగాణ వచ్చిన తర్వాత మొదటిసారి అర్ధరాత్రి బాయికాడికి పోయే రోజులు వచ్చాయని రైతులు అంటున్నారు. పంటలు ఎండిపోతున్నా యని తెలిపారు. గందరగోళం ఉంది. బతుకు ఆగమయ్యే పరిస్థితి వచ్చిందని రైతులు అంటున్నారు. ప్రతి పంటకు రైతుబంధు పడుతుండే.. ఇవాళ కాంగ్రెస్ గవర్నమెంట్‌లో రైతుబంధు రాలేదు.. మోటార్లు కూడా కాలుతున్నాయి.. రిపేర్లకు 2 లక్షలు ఖర్చు పెట్టామని రైతులు చెబుతున్నారు. తినే పల్లెంలో మట్టి పోసుకుంటిమి అని అందరూ అనుకుంటున్నారు అని కేటీఆర్ తెలిపారు. మొన్న ఎన్నికల్లో ఎదురైన దెబ్బను పక్కకు పెట్టి.. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కామారెడ్డిలో తిరిగి మన జైత్రయాత్ర మొదలు పెట్టాలని కోరుతున్నాను. రకరకాల ప్రచారాలు చేసి, ఇష్టమొచ్చినట్లు నోటికొచ్చిన హామీలిచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఇక్కడ బీజేపీ ఎమ్మెల్యే గెలిచిండు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 9 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. బాల్కొండ, బాన్సువాడలో గెలిచాం. బోధన్, జుక్కల్, కామారెడ్డిలో స్వల్ప తేడాతో ఓడిపోయాం. చిన్నచిన్న పొరపాట్లు, పట్టింపుల వల్ల కొంత నష్టం జరిగిన మాట వాస్తవం అని కేటీఆర్ తెలిపారు.

# ఢిల్లీ పర్యటనలు మాని..

# కరువు పర్యటనలు చేయండి..

## రేవంత్ రెడ్డికి జగదీశ్‌రెడ్డి హితవు

సీఎం రేవంత్‌రెడ్డి ఇకనైనా సోయి తెచ్చుకొని.. ఢిల్లీ పర్యటనలు మానుకొని.. రాష్ట్రంలో కరువు పర్యటనలు చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జి. జగదీశ్‌రెడ్డి హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతకానితనంతో వచ్చిన కరువుతో రైతులు అల్లాడిపోతున్నారని.. కరువు పర్యటనలు చేపట్టి వెంటనే రైతులకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రైతులు కరువుపై ఎక్కడ ప్రశ్నిస్తారోననే భయం, ఎక్కడ నీళ్ల కోసం అడ్డుపడతారోననే జంకుతో ఇప్పటికీ వ్యవసాయరంగంపై సమీక్ష చేసేందుకు సీఎం వెనకాడుతున్నారని మండిపడ్డారు. తక్షణమే వ్యవసాయ, సాగునీటి శాఖలపై సమీక్షలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఒకవైపు తాగునీళ్లు లేక ప్రజలు.. సాగునీళ్లు లేక రైతులు అల్లాడిపోతుంటే సోయి లేకుండా కేసీఆర్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్నారని జగదీశ్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మానవబాంబులు తయారు చేయడానికి ఉగ్రవాదివా..? పేగులు మెడలో వేసుకొని తిరగడానికి నువ్వేమన్న కసాయోడివా? ముఖ్యమంత్రివా..?' అని ప్రశ్నించారు. 'మూడు నెలల అసమర్థ పాలన వల్ల లక్షలాదిమంది రైతుల పేగులను మెడలో వేసుకున్నవ్.. ఆ పాపం ఊరికే పోదు' అంటూ జగదీశ్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు కోరుకున్న మార్పు ముందుకెళ్లడం లేదని.. మూడు నెలల్లోనే అది తిరోగమనంలో పయనిస్తున్నదని ఎద్దేవా చేశారు. కర్ణాటక నుంచి నీళ్లు తీస్కరా.. కాంగ్రెస్ నేతలు నిష్ప్రయోజనంగా మార్చుతున్న కాళేశ్వరం నుంచి ఇప్పటికైనా రైతులకు సాగునీరు అందించవచ్చని జగదీశ్‌రెడ్డి సూచించారు. కర్ణాటకలో కూడా కాంగ్రెస్ సర్కారే ఉందని.. అక్కడి ప్రాజెక్టుల నుంచి తెలంగాణకు నీళ్లు తీసుకురావొచ్చని కోరారు. ఇన్నిసార్లు ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి.. అదే ఢిల్లీ పెద్దలతో కర్ణాటక నేతలతో మాట్లాడించి నీళ్లు తెచ్చే దమ్ములేదని అన్నారు. గతంలో రైతులు కేసీఆర్‌పై భరోసా వేశారని.. ఎలాగైనా అన్ని పంటలకు నీళ్లు ఇస్తారనే నమ్మకంతో ఉంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం వారి పంటలను ఎండబెడుతున్నదని అన్నారు. నీళ్లు లేక రైతులు పంటలను పశువుల మేతకు వదిలే దారుణ పరిస్థితులను కాంగ్రెస్ తీసుకొచ్చిందన్నారు. సాగర్ ఎడమకాల్వ ఆయకట్టు ఎండిపోతుంటే నల్లగొండ మంత్రులకు, ముఖ్యమంత్రి సోయిలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉంటే ఈ దుస్థితి ఉండేదా? అని ప్రశ్నించారు. పంటలపై నాడు తమకొక అంచనా ఉందని, నేటి ప్రభుత్వానికి ముందస్తు అంచనా ఏమీ లేదన్నారు. ఢిల్లీకి ముడుపులు, మూటలు సర్దడంపైనే



తెలంగాణ కాంగ్రెస్ నేతలకు ముందుస్తు ప్రణాళిక ఉందని ఎద్దేవా చేశారు. ప్రధాన పత్రికల్లో కరువుపై రాస్తున్న వార్తలు ప్రభుత్వానికి కనిపించడం లేదా? అని జగదీశ్‌రెడ్డి ప్రశ్నించారు. కేసీఆర్ నిర్మించిన బ్రిడ్జీలకు శంకుస్థాపనలు చేయడం, ప్రాజెక్టులకు కొబ్బరి కాయలు కొట్టడం, కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇవ్వడం కాదని.. సీఎం రేవంత్‌రెడ్డికి దమ్ముంటే కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వాలని సవాల్ విసిరారు. కొత్త ప్రాజెక్టులు కట్టకుండా.. ఉన్న ప్రాజెక్టులు నీటికి కొట్టుకుపోతే బాగుండనే దుర్మార్గపు ఆలోచన ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారిపై కేసులు పెట్టడం, చిత్రహింసలు పెట్టడం దారుణమని మండిపడ్డారు. మంచినీళ్లు లేవని, సాగునీరు లేక పొలం ఎండిపోయిందని సోషల్ మీడియాలో పోస్టులు పెట్టినా కేసు పెట్టిస్తావా? అంటూ ప్రశ్నించారు. సీఎం రేవంత్ చర్యల వల్ల గ్రామాల్లో సహా హైదరాబాద్‌కు సైతం తాగునీటి సమస్య రాబోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అర్ధరాత్రిళ్లు కరెంటుతో పాములు, తేళ్లు కుట్టి చనిపోతున్న రైతుల మరణాలతో మార్పు బాగానే మొదలైందని ఎద్దేవా చేశారు. నాడు సీఎం రేవంత్ గురువు చంద్రబాబుతో ఎలాంటి మార్పు మొదలైందో.. నేడు శిష్యుడి పాలనలోనూ అదే మార్పును చూస్తున్నామని అన్నారు. కేసీఆర్ ఒక్క ఆడబిడ్డ కూడా ఇబ్బంది పడొద్దని తాగునీరు ఇస్తే.. కాంగ్రెస్ చేతగాని తనం వల్ల గ్రామాల్లో, పట్టణాల్లోనూ ట్యాంకర్లతో నీటిని తెచ్చుకోవల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ తెచ్చిన కృత్రిమ కరువుపై సోయి తెచ్చుకొని.. ఇకనైనా సమీక్షలు చేయాలన్నారు.

# కాంగ్రెస్‌లో కోల్డ్ వార్..

వీ హనుమంతరావు కన్నీరు పెట్టుకున్నారు. ఆదివారం హైదరాబాద్‌లో వీహెచ్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ దయవల్లే ఈ స్థాయికి ఎదిగాను అని వీహెచ్ స్పష్టం చేశారు. గత ఏడు, ఎనిమిది ఏండ్ల నుంచి తనకు ఎలాంటి పదవి ఇవ్వలేదు. క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ లేదు.. స్టార్ క్యాంపెయిన్‌లో చోటు ఇవ్వలేదు. అయినప్పటికీ తనకు ప్రజల్లో అభిమానం ఉంది. ఎవరు తనకు వ్యతిరేకం చేసిన ఆ భగవంతుడు ఉన్నాడని వీహెచ్ పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి పార్టీ కోసం కష్టపడ్డారు.. ఆయనే సీఎం కావాలన్నాను.. అందులో తప్పేముంది..? పార్టీ బలోపేతానికి రేవంత్ ఎంతో కృషి చేశారు. న్యాయ యాత్ర చేస్తున్న రాహుల్ గాంధీ దీన్ని గమనించి తనకు న్యాయం చేయాలి. హెలికాప్టర్‌లో రేవంత్ రెడ్డి తిరిగితే.. తాను కార్లలో తిరిగి ప్రచారం చేశాను. భారతదేశంలో హనుమంతరావు అంటే తెలియని వారు లేరు. భట్టి విక్రమార్క సీఎల్పీ స్థాయికి ఎదిగేందుకు తన సహాయం కూడా ఉంది. రాజకీయంగా అంచెలంచెలుగా ఎదిగేందుకు భట్టి విక్రమార్కకు తాను సహాయం చేస్తే.. ఇవాళ్నేమో ఆయన తనను వ్యతిరేకిస్తున్నారు. ఖమ్మం టికెట్ వస్తే తప్పకుండా గెలుస్తా. రాజీవ్ గాంధీ ఆలోచనను ఇంప్లీమెంట్ చేస్తాను. ఖమ్మం ప్రజలు తనను కోరుకుంటున్నారు. బీసీలు అవసరం లేదా..? బీసీలు ఓట్లు వేసే మేషిన్లమా.. న్యాయం జరగదా..? తాను ఎంతో మందికి సహాయం చేశాను. రాజశేఖర్ రెడ్డిని పీసీసీ ప్రెసిడెంట్‌గా చేసింది కూడా తానేనని వీ హనుమంతరావు పేర్కొన్నారు.

# నలుగురు జంప్

ఉన్న జలగం వెంకట్రావు.. బీజేపీలో చేరారు. వీరే కాదు.. రానున్న రోజుల్లో మరికొందరు నేతలు సైతం బీజేపీలో చేరుతారని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. బీఆర్ఎస్ పని ఖతం.. బీఆర్ఎస్ నేతలు బీజేపీలో చేరిన సందర్భంగా ఎంపీ లక్ష్మణ్ ప్రసంగించారు. తెలంగాణలో బీఆర్ఎస్ పని ఖతం అయిపోయిందన్నారు. తెలంగాణలో గతంలో కంటే ఎక్కువ పార్లమెంట్ స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎలాంటి ఆరోపణలు లేకుండా మోడీ ప్రభుత్వం దేశం కోసం పని చేస్తుందన్నారు లక్ష్మణ్.

# సమరానికి సిద్ధం కావాలి

**తమిళనాడు :** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన తమ కూటమి లోక్‌సభ ఎన్నికల్లోనూ కొనసాగుతుందని డీఎంకే చీఫ్, తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 40 లోక్‌సభ నియోజకవర్గాల్లో స్టాలిన్ తమ అభ్యర్థిగా భావించి పార్టీ శ్రేణులు లోక్‌సభ ఎన్నికల సమరానికి సిద్ధం కావాలని సూచించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాషాయ పార్టీని మట్టికరిపించేందుకు విపక్ష ఇండియా కూటమి లక్ష్యంగా ముందుకు సాగుతామని చెప్పారు. బీజేపీ వ్యతిరేక ఓట్లు చీలకుండా ఉండేందుకు వివిధ రాష్ట్రాల్లో పలు పార్టీలతో సంప్రదింపులు జరుగుతున్నాయని, సీట్ల సర్దుబాటు వివిధ రాష్ట్రాల్లో తుది దశకు చేరుకుందని స్టాలిన్ వివరించారు. ఇక తమిళనాడులో పాలక డీఎంకే విపక్ష ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీలో సీట్ల సర్దుబాటును ఖరారు చేసింది. కాంగ్రెస్ 9 స్థానాల్లో పోటీ చేనుండగా, పాలక డీఎంకే 21 స్థానాల్లో బరిలో నిలవనుంది. ఎండీఎంకే, ఐయూఎంఎల్, కేఎండీకే ఒక్కో స్థానంలో పోటీ చేయనుండగా, వీసీకే, సీపీఎం, సీపీఐకి రెండేసి లోక్‌సభ స్థానాలను కేటాయించారు. పుదుచ్చేరిలోని ఒక లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ బరిలో నిలుస్తుంది. ఇక 2019 లోక్‌సభ ఎన్నికల్లో డీఎంకే నేతృత్వంలోని కూటమి 38 స్థానాలను గెలుచుకుని ఘన విజయం సాధించింది. కాంగ్రెస్ తాను పోటీ చేసిన 9 స్థానాల్లో ఏకంగా 8 స్థానాల్లో విజయం సాధించింది.

# కల్లు సీసాల్లో పాము

యజమానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీకల్లును నివారించడంలో జడ్చర్ల ఎక్సైజ్ పోలీసులు విఫలమయ్యారని గ్రామస్తులు విమర్శిస్తున్నారు. కాగా ఏజెన్సీ నుండి వచ్చే కల్లును తాను దినసరి కూలి కింద అమ్ముతున్నన్ని కల్లు తయారీలో తన పాత్ర ఏమాత్రం ఉండదని యజమాని తెలుపడం కొస మెరుపు.

# అరుణ్ గోయెల్‌కు 'సెల్యూట్'

ప్రశంసలు కురిపించిన దీదీ.. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాషాయదళానికి ఓటమి ఖాయమన్నారు. కోల్‌కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న ఆమె.. వచ్చే ఎన్నికల్లో ఓట్లను కొల్లగొట్టేందుకు భాజపా ప్రయత్నిస్తోందని ఆరోపించారు. 'లోక్‌సభ ఎన్నికలు, పశ్చిమబెంగాల్‌లో కేంద్ర బలగాల మోహరింపునకు సంబంధించి దిల్లీ నేతల (భాజపా) నుంచి వచ్చిన ఒత్తిళ్లకు లొంగనందుకు అరుణ్ గోయెల్‌కు సెల్యూట్ చేస్తున్నా. ఎన్నికల పేరుతో వాళ్లు(ఎన్డీయే ప్రభుత్వం) ఏం చేయాలనుకుంటున్నారో దీంతో రుజువైంది' అని మమతా బెనర్జీ పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు చేస్తున్నారని.. నిధులు మాత్రం విడుదల చేయడం లేదని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరి పోరుపై స్పందిస్తూ.. రాష్ట్రంలో కాంగ్రెస్, భాజపా, సీపీఎంలకు వ్యతిరేకంగా పోటీ చేస్తామని మమతా బెనర్జీ వెల్లడించారు. అస్సాం, మేఘాలయాల్లోనూ పోటీ చేస్తామని చెప్పారు. యూపీలో ఒకచోట పోటీపై ఎస్పీ నేత అఖిలేశ్ యాదవ్‌తో సంప్రదింపులు జరుపుతున్నామన్నారు.

## చీపురుతో బీఆర్ఎస్‌ను

# ఊడ్చేసినా సిగ్గులేదా

పార్లమెంట్‌కు వెళ్లకుండా తాగి పండుకున్న చరిత్ర కేసీఆర్‌దని చెప్పారు. చీపురుతో బీఆర్ఎస్‌ను ఊడ్చేసినా సిగ్గులేదా అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ నేతలు ఏం సాధించారని కరీంనగర్ 'కదనభేరి' సభని నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. కరీంనగర్ సభ సాక్షిగా కేసీఆర్ ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తాను బరాబర్ హిందుత్వం గురించి మాట్లాడతానని, కేటీఆర్, బీఆర్ఎస్ నేతలకు దమ్ముంటే బాబర్, ఔరంగజేబు గురించి మాట్లాడాలని సవాల్ విసిరారు. ప్రజల కోసం తాము పోరాడితే కాంగ్రెస్‌కు ఓటేయడం న్యాయమా అని బండి సంజయ్ ప్రశ్నించారు.

## కేసీఆర్ పార్టీతో పొత్తుకు

# మాయావతి గ్రీన్ సిగ్నల్

ఎస్ పార్టీతో పొత్తుకు బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి అంగీకారం తెలిపారు. ఈ మేరకు పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సోషల్ మీడియా ఎక్స్(ట్విట్టర్) వేదికగా ట్వీట్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ? ప్రస్తుతం ఏ కూటమిలోనూ లేనందున మాయావతి పొత్తుకు అంగీకరించినట్లు ఆర్ఎస్ ప్రవీణ్ వెల్లడించారు. ఎంపీ ఎన్నికల్లో గులాబీ పార్టీతో కలిసి పోటీ చేస్తున్నట్లు, ఇరు పార్టీల పొత్తుపై త్వరలో కేసీఆర్‌తో తదుపరి చర్చలు ఉంటాయని ప్రవీణ్? కుమార్? తెలిపారు. ఈ క్రమంలో కేసీఆర్‌తో చర్చలకు ఎంపీ రాంజీ మాయావతి దూతగా వస్తారని ఆయన వెల్లడించారు. ఇటీవల ఏ పార్టీతోనూ పొత్తు ఉండదని బీఎస్పీ అధినేత్రి మాయావతి చేసిన వ్యాఖ్యలతో సందిగ్ధత నెలకొన్న సంగతి తెలిసిందే. కాగా, ఇప్పటికే తెలంగాణ బీఎస్పీ పార్టీ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను ఇటీవల కలిసిన విషయం తెలిసిందే. ఈ సమావేశంలోనే పార్లమెంట్ ఎన్నికల్లో పొత్తుపై చర్చించారు. అప్పుడే పొత్తు ఉంటుందని ప్రకటించారు. ఈ క్రమంలోనే బీఎస్పీ అధినేత్రి మాయామవతి కూడా బీఆర్ఎస్ పార్టీతో పొత్తుకు అంగీకరించినట్లు తెలుస్తోంది. దీంతో త్వరలోనే సీట్ల పంపకాలపై చర్చించి, నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# వెంకటేశ్వర్లపల్లిలో అక్రమ మట్టి దందా...!

- నూతన రైస్ మిల్లుకు మట్టి తరలింపు ..
- నిర్లక్ష్యం నీడలో అధికార వ్యవస్థ
- హాలిడే రోజే మత్తకుంట చెరువులో మట్టి మాయం

**నడికుడ మండలం వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలో గ్రామపంచాయతీకి కూతవేటు దూరంలో ఉన్న మత్తకుంట చెరువులో ఎలాంటి అనుమతులు లేకుండా హాలిడే రోజు అక్రమ మట్టి దందాకు కొందరు ప్రబుద్ధులు తెరలేపుతున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే..**





**పరకాల మార్చి 10 (నినాదం న్యూస్) :** వెంకటేశ్వర్ల పల్లి గ్రామంలోని నూతన రైస్ మిల్ ఏర్పాటు చేస్తున్న రైస్ మిల్ యజమాని ఇరిగేషన్ మరియు రెవెన్యూ అధికారుల అనుమతులు తీసుకోకుండా గుట్టు చప్పుడు కాకుండా మత్తకుంట చెరువులో ప్రభుత్వ హాలిడే ఉన్న మహాశివరాత్రి రోజు, ఆదివారం చెరువులో మట్టి తీసి సొంత రైస్ మిల్లు ఏర్పాటు చేసుకోవడానికి వాడుకోవడం జరుగుచున్నది. హాలిడే అయితే సరే మత్తకుంట చెరువులో మట్టి మాయమవుతుందని గ్రామ ప్రజలు రెవెన్యూ అధికారులకు సమాచారం తెలిపిన పట్టి పట్టినట్టుగా అధికారులు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. వారి అండదండలతోనే ఈ మట్టి దండ రైస్ మిల్ యజమాని నిర్వహిస్తున్నాడని పలువురు వాపోతున్నారు. గత కొన్ని ఏళ్ల క్రితం మత్తకుంట చెరువులో అక్రమ మట్టి దందా నిర్వహించడం వలన భారీగా గుంతలుగా ఏర్పడి గుంతలలో పడి ఒకరు మృతి చెందడం జరిగిందని. మళ్లీ గుంతలు తీయడం వలన గ్రామ ప్రజలకు ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు వాపోతున్నారు. ఈ రైస్ మిల్ యజమాని ఏ రాజకీయ అండదండలతో ఎలాంటి అనుమతులు లేకుండా సొంత వ్యాపారం కోసం హాలిడే రోజు అక్రమ అట్టి దందా నిర్వహిస్తున్నాడు. ..వీరికి ఎన్ని శాఖల అధికారుల అండదండలు ఉన్నాయో. మనం ఏ అధికారికి చెప్పినా ఎందుకు పట్టించుకోవడం లేదు .అంటూ పలువురు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. మత్తకుంట చెరువులో భారీ గుంతలు తీసి అక్రమ మట్టి దందా నిర్వహించిన వారిపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం భారీ జరిమానా విధించి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామస్తులు వాపోతున్నారు . మత్తకుంట చెరువులో మట్టి తీయడంపై రెవెన్యూ ఇన్స్పెక్టర్ ను వివరణ కోరగా. వెంకటేశ్వర్ల పల్లి ఒక మత్తకుంట చెరువులో కాదు నడికుడ మండల రెవెన్యూ పరిధి చెరువులలో ఎలాంటి అనుమతులు లేకుండా చెరువులలో అక్రమ మట్టి తీస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం ఖాయమని ఎవరిని ఉపేక్షించేది లేదు అని అన్నారు.

# ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దరమే లక్ష్యం...







- మండలంలోని గ్రామాలను దశలవారీగా అభివృద్ధి చేస్తా
- అభివృద్ధి సంక్షేమం పై ప్రత్యేక దృష్టి
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు
- పలు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే

**సుల్తానాబాద్, మార్చి 10 (నినాదం న్యూస్):** మండలంలోని గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని,అభివృద్ధిని దశలవారీ గా చేస్తానాని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజ య రమణారావు ధీమా వ్యక్తం చేశారు. ఈ మేర కు ఆదివారం సుల్తానాబాద్ మండలంలో చేప ట్టిన అభివృద్ధి పనులను ప్రారంభం,శంకుస్థాపన లను చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడు తూ గ్రామాల అభివృద్ధిలో భాగంగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు,కమ్యూనిటిహాల్, ప్రభుత్వ భవనాలు, అంగన్వాడి కేంద్రాలు,మహిళ భవనాలను దశల వారీగా పూర్తి చేసేందుకు కృషి చేస్తానాని అన్నారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం చే యుతను ఇచ్చేవిధంగా చర్యలు చేపట్టుతుందని తెలిపారు.

కార్యక్రమాల్లో ఎంపీటీసీలు పులి అనూష,శ్రీనివాస్,అనిత తహసీల్దార్ మధుసూ దన్ రెడ్డి, ఎంపీడీఓ దివ్యదర్శన్ రావు, పీఆర్ డీ ఈ ఈ,ఏఈ సతీష్,మాజీసర్పంచ్ బండారి రమే ష్, మాజీ ఎంపీటీసీ పులి వెంకటేశం గౌడ్,కాంగ్రె స్ సీనియర్ నాయకులు మినుపాల ప్రకాశ్రావు, దామోదర్ రావు,రాములు,జానీ,తిరుపతి, శ్రీని వాస్,దర్శణాల రాజు, లక్ష్మయ్య,నాగరాజు,సం పత్,శంకర్ సతీష్ గౌడ్, పాల్గొన్నారు.

**వివిధ గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు ....**

సాంబయ్యపల్లి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు రూ 5 లక్షల సీసీ రోడ్డు, గొల్లపల్లి రూ. 10 లక్షలు,నారాయణారావుపల్లి లో రూ. 5 లక్షలు,ఐతరాజుపల్లి రూ. 10 లక్షలు, ఎస్ ఎఫ్ 10 లక్షలు,నర్సయ్యపల్లి రూ. 20లక్ష లతో జీపీ భవనం నిర్మాణం,రూ. 5లక్షలతో సీసీ రోడ్డు, కాట్నపల్లి రూ. 5లక్షలు,రేగడిమద్దికుంటరూ. 10లక్షలతో చేపట్టిన పనులను ప్రారంభించ గా, గర్రెపల్లి రూ. 10 లక్షలు డీ ఎంఎఫ్ రూ5 లక్ష లు,కనుకుల రూ. 10 లక్షలు,ఎల్డీఎఫ్ రూ. 5 లక్ష లతో సీసీ రోడ్డు,రామునిపల్లి రూ. 5 లక్షలు,సీసీ రోడ్డు నిర్మాణాలకు ఎమ్మె ల్యే చింతకుంట విజ య రమణారావు శంకుస్థాపన చేశారు.

## పేద ప్రజల సంక్షేమమే
# తమ ప్రభుత్వ ధ్యేయం.
## రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి..



**నల్గొండ బ్యూరో, మార్చి 10(నినాదం న్యూస్):** పేద ప్రజల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రోడ్డు , భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి అన్నారు.ఆదివారం అయన నల్గొండ జిల్లా, దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.ముందుగా మంత్రి దేవరకొండ నియోజకవర్గం, చింతపల్లి సాయిబాబా ఆలయానికి దర్శనానికి రాగా, ఆలయ చైర్మన్ మంచి కంటి ధనుంజయ్,ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.మంత్రి సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ భద్రాచలం రామయ్య పాదాల సాక్షిగా ఈనెల 11న ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే కార్యక్రమాన్ని మొదలు పెడుతున్నామన్నారు. పేదవారికి ఆర్థిక సహాయం అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని,పేదవారి సంక్షేమం కోసం ముఖ్యమంత్రి, మంత్రులందరూ 24 గంటలు కష్టపడి పని చేస్తున్నారని చెప్పారు.ఎస్ఎల్బీసీ సొరంగ మార్గం, డిండి ప్రాజెక్టులను 3 సంవత్సరాల్లో పూర్తి చేయడమే లక్ష్యం గా పెట్టుకున్నట్లు మంత్రి వెల్లడించారు.దేవరకొండ నియోజకవర్గం లో ఎక్కడ పంచాయతీ రోడ్డు ఉన్న దానిని రోడ్లు మరియు భవనాల రోడ్డుగా మార్చి ప్రతి తండాకు ,గ్రామానికి రోడ్లు వేయించే బాధ్యత తనదని అన్నారు.ఈ ప్రాంత అడవి బిడ్డలకు ఎంత చేసినా తక్కువేనని మంత్రి తెలిపారు. చింతపల్లి మండల కేంద్రంలో 2 కిలోమీటర్ల మేర హైదరాబాద్ - నాగార్జున సాగర్ రహదారిని 4కోట్ల వ్యయంతో టు వే లైన్ నుండి ఫోర్ వే లైన్ గా వెడల్పు చేసి పటిష్టపరిచే పనుల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి దేవరకొండ పట్టణంలో గుట్ట పైన వెలసిన నిర్మాణంలో ఉన్న శ్రీ గోదాదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి పనులను పరిశీలించారు. ఆలయ నిర్మాణ పనులు, జరుగుతున్న తీరును పరిశీలించారు.పనుల నిర్మాణం, గుట్ట పైకి రహదారి, ఆలయ అభివృద్ధి కి సంబంధించిన విషయాలను ఆలయ కమిటీ మెంబర్లు మంత్రి దృష్టికి తీసుకురాగా, గుట్టపైకి రహదారి మంజూరు తో పాటు, ఆలయ అభివృద్ధికి నిధులు ఇస్తానని మంత్రి తెలిపారు. ఆ తర్వాత మంత్రి డిండి క్రాస్ రోడ్ లో దేవరకొండ మండలం మైనంపల్లి నుండి డిండి క్రాస్ రోడ్ వరకు చేపట్టనున్న రోడ్డు వెడల్పు మరియు పటిష్టపరిచే 14 కోట్ల రూపాయల పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమాలలో దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ , రోడ్లు , భవనాల శాఖ ఎస్ ఈ రాజేశ్వర్ రెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలన దగా కోరు పాలన..





- పార్టీ మారిన వారితో ఎలాంటి నష్టం లేదు..
- మా కార్యకర్తల జోలికి వస్తే తాట తీస్తా....
- బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చల్లా..

**పరకాల మార్చి 10 (నినాదం న్యూస్) :** పరకాల పట్టణంలోని పద్మశాలి భవనంలో పరకాల పట్టణ,పరకాల మరియు నడికుడ మండలాలకు చెందిన బి.ఆర్.ఎస్.పార్టీ ముఖ్య నాయకులతో కార్యకర్తలతో విస్తృతస్థాయి సమా వేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హాజరయ్యా రు. చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. స్వార్ధ రాజకీయాల కోసం పార్టీలు మారిన వారితో నష్టం లేదు..కొత్త వారికి అవకాశాలిస్తాం. నాయకులు,కార్యకర్తలు ధైర్యం ఉండాలి..మీకు అండగా నేనుంటా. నాని మాజీ ఎమ్మెల్యే చల్లా అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెం టీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని.. ప్రజల్లో వ్యతిరేకత మొదలు కావడం జరిగిందని.. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు అని అన్నారు.. పార్టీలు మారిన వారు ఎందుకు మారామా అని పచ్చాత్తాపం పడేరోజులు త్వరలోనే ఉన్నాయి.. కాంగ్రెస్ పాలన అంటేనే దగా అని అన్ని వర్గాలను మోసం చేస్తున్నది.

రైతుల ధాన్యానికి ఇచ్చే బోనస్, రుణమాఫీ, ఉచిత కరెంట్, రైతుబంధు.. ఇలా అన్నింటా దగా చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం.. గ్రామాలలో పట్టణాలలో కాంగ్రెస్ నేతల దొంగ ప్రచారా లను నిలదీయాలి' అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్లమెంటు ఎన్నికల్లో బి.ఆర్.ఎస్.గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఒక సైనుడిలా కృషి చేయాలి.. పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ, పరకాల, నడికుడ మండలాల ఎంపిలు, జెడ్పీటీసీలు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, సొసైటీ, మార్కెట్ చైర్మన్లు, సభ్యులు,పరకాల పట్టణ,పరకాల, నడికుడ మండల, గ్రామ, అనుబంధ కమిటీలఅధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంథని, రామగిరి పోలీస్ స్టేషన్‌లను సందర్శించిన సిపి

- నేరాలు అదుపు చేసేందుకు ప్రత్యేక చర్యలు
- రాబోయే ఎన్నికలలో ప్రజలు శాంతియుతంగా వినియోగించుకోవాలి :
- రామగుండం సీపీ శ్రీనివాసులు





**మంథని మార్చి 10( నినాదం న్యూస్):** మంథని, రామగిరి పోలీస్ స్టేషన్‌లను ఆకస్మిక తనిఖీచేసిన సిపి శ్రీనివాసులు కు ఏసీపీ ఎం. రమేష్ సీఐ వెంకటేశ్వర్లు మొక్కను అందించి ఆహ్వానం పలికారు.ఆదివారం పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్‌స్టేషన్‌లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించారు. పోలీస్ అధికా రులు సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పని తీరు, వారికీ ఏదైనా సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధి బౌగోలిక పరిస్థితులు, ప్రాజెక్ట్ లు, ముఖ్య మైన ప్రదేశాలు, గ్రామపంచాయతిలు, హమ్లెట్ గ్రామాలు, పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికం గా జరుగుతున్నాయనే, వాటిని ఏవిధంగా నియంత్రణ చేయాలి అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవరిస్తూ కేసుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని జాప్యం చేయకుండా పరిష్కరించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో బీట్లు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహిస్తూ నేరాలను నియంత్రణ చెయ్యాలని అన్నారు. పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని తెలిపారు. రామగుండం పోలీస్‌కమిషనర్‌గా చార్జ్ తీసుకున్న తర్వాత మొదటిసారిగా మంథని, రామగిరి పోలీస్ స్టేషన్ లను విసిట్ చేయడం జరిగిందన్నారు. మంథని, రామగిరి పోలీసులు నేరాలు అదుపు చేసేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల సందర్భంగా Free, Fair and peacefull Elections జరిగేలా, ఎన్నికల సమయంలో సమస్యలును సృష్టించిన వారిపై పూర్తి నిఘా,వారినీ, బాడిలీ ఆఫెండర్స్ ను, రౌడీ షీటర్స్ ను, సస్పెక్ట్ షీట్ ఉన్నవారిని, హిస్టరీ షీట్ ఉన్న వారిని బైండోవర్ చేయాలని తెలిపారు. పోల్టికల్ వైలెన్స్, దాడులు, లా అండ్ ఆర్డర్ సమస్య, గొడవలు సృష్టంచే అవకాశం ఉన్న సోషల్ మీడియా సందేశాలు, వీడియో లు వైరల్ చేసే విషయాలు, సమస్యాత్మక గ్రామాలను విధిగా పర్యటిస్తూ గ్రామాలపై దృష్టిసారించాలని, రాబోయే ఎన్నికలలో కూడా ఎన్నికలలో ప్రజలు ఎవరు గొడవలకు తావు లేకుండా స్వచ్ఛందంగా తమ నచ్చిన విధంగా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. ప్రభు త్వ పాలసీలకు వ్యతిరేకంగా పాల్పడే చట్ట వ్యతిరేకమైన చర్యలపై, చేసే వారిపై ప్రత్యేకంగా నిఘా ఉంటుందని చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు చేసేవారిని ఉపేక్షించేది లేదని పిడి యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఇప్పటి నుండి ఎలాంటి చట్ట విరుద్ధమైన చర్యలు చేపట్టిన సహించేది లేదని ప్రవర్తన మార్చుకోవాలని తెలిపారు. అక్రమ దందాలు అరికట్టేందుకు స్థానిక పోలీస్, టాస్క్ ఫోర్క్ పని చేస్తున్నాయని, చట్ట వ్యతిరేకమైన చర్యలు చేసే వారిపై కేసులు కూడా చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, మంథని సీఐ వెంకటేశ్వర్లు, మంథని ఎస్ఐ వెంకట కృష్ణ, రామగిరి ఎస్ఐ సందీప్ లు ఉన్నారు.

# చిన్నదామేర చెరువులో ఎఫ్‌టిఎల్ ఆక్రమణ, 11అక్రమ నిర్మాణాలు

## బిఆర్ఎస్ నాయకులు చర్చకు సిద్ధమా: బిజెపి




**కుత్బుల్లాపూర మార్చి 10 (నినాదం న్యూస్):** దుండిగల్ మున్సిపల్ పరిధిలోని చిన్న దామర చెరువులో ఎఫ్ టి ఎల్ ఆక్రమణ, ఎంఎల్ఆర్ విద్యాసంస్థలకు చెందిన 11 అక్రమ నిర్మాణాలు అక్రమంగా చేపట్టారని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి శాఖ నేతలు తెలిపారు.నిజాంపేట్ కార్పొరేషన్ బిజెపి ప్రగతి నగర్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో బిజెపి అధ్యక్షులు ఆకుల సతీష్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం, కుత్బుల్లాపూర్ ప్రజాప్రతినిధులు ప్రభుత్వ భూములు, చెరువులు, పార్కులు కబ్జాలకు ప్రోత్సహించడం కాకుండా ప్రత్యక్షంగా ,పరోక్షంగా సహకరించరని వివరాలు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన చెరువులు కుంటల ఆక్రమణ, అక్రమ నిర్మాణాలపై కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక దుండిగల్ చిన్న దామరచెరువు(ఐడి :2811)చెరువును నందు మాజీ మంత్రి మల్లారెడ్డి, అతని అల్లుడు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి సంబంధించిన ఎం.ఎల్.ఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఏరోనాటికల్ ఇంజనీరింగ్ కాలేజ్ సంబంధించిన 11 భవనాలు/షేడ్స్ ఎఫ్ టి ఎల్/బఫర్ జోన్ ( ఆర్39-ఆర్48) మధ్యలో సర్వే నెంబర్లు 486-బఫర్లోజోన్ 10 గుంటలు%ఢ%489 1.12 ఎకరాల ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ 1.12 ఎకరాలు అండ్ 492 ఎఫ్టిఎల్లో ఎకరం భూమి, బఫర్లో 19 గుంటలు, సర్వేనెంబర్ 483,484లో మొత్తం కలుపుకొని ఎఫ్.టి.ఎల్ 4 ఎకరాలు, 4 నాలుగెకరాల బఫర్ జోన్ ఆక్రమణ, అక్రమ నిర్మాణాలుపై అడ్వకేట్ కమిషన్ (డబ్ల్యూ పి:14728/2007) చెరువు పర్యటన తర్వాత ప్రభుత్వము ఆదేశాల మేరకు అధికారులు 7/3/2024 కూల్చివేతలు చేపట్టారు. ఈ అక్రమ నిర్మాణాలకు కూల్చివేత విషయంలో మున్సిపల్, రెవెన్యూ అధికారులు సహకరించకపోవడం అండ్ బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినికే సహకరించడం వల్ల కూల్చివేతలు పూర్తి కాకపోవడం, అదే రోజు హైకోర్టు(డబ్ల్యూ పి:6283/2024) స్టే పొందడం కారణమైనాయన్నారు. మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ అడ్వకేట్ జగన్ మాధవరావు బిఆర్ఎస్ నాయకులకే సహకరించడం, చెరువులో కబ్జాల పై చర్యలకు ఆటంకం కలిగించడం, చిన్నదామరకుంట చెరువులో అధికారాన్ని అడ్డం పెట్టుకొని గ్రామపంచాయతీ నుంచి జి ప్లస్ టు అనుమతులు తీసుకొని, జి ప్లస్ 5 అంతస్తులు నిర్మాణం ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు? వీటికి కళాశాలకు అనుమతులు ఎలా ఇచ్చారని పేర్కొన్నారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటే తప్పేంటని, చెరువుల పరిరక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కోణం ఉన్న చెరువుల అక్రమ నిర్మాణాలపై తీసుకుంటున్న చర్యలు ప్రభుత్వ భూముల పరిరక్షణకు ఎంతగానో ఉపకరిస్తాయన్నారు. కుత్బుల్లాపూర్ లో ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు గెస్ట్ హౌస్ భూమి అక్రమ రిజిస్ట్రేషన్, 30 గుంటలు పైచిలుకు ప్రభుత్వ భూమి కబ్జాపై ఇప్పటివరకు చర్యలు తీసుకోలేదని అధికారుల చర్యలను తప్పుపట్టారు. ప్రభుత్వ చర్యలు తప్పుపడుతున్న ఎమ్మెల్సీ శబిపూర్ రాజు, మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎం.ఎల్.ఆర్ కళాశాలల అధినేత ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చెరువు ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై చర్చకు సిద్ధమా అని బి ఆర్ ఎస్ నేతలకు ఆయన సవాల్ విసిరారు. ఇప్పటికైనా దుండిగల్ మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో, ప్రస్తుత ఇరిగేషన్ ఏ ఈ కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే బంధువు కావడం పై తక్షణమే చర్యలు తీసుకొని బదిలీ చేయాలని సూచించారు. హైకోర్టులో మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ అడ్వకేట్ జగన్ మాధవరావును మార్చాలని, హైకోర్టులో కలెక్టర్, ఎమ్మార్వో, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారు ఎంఎల్ఆర్ కళాశాలకు చెందిన కేసులో తక్షణమే ఇన్వాల్వ్ కావాలని కోరారు. చెరువులు ఆక్రమించుకున్న 11 అక్రమ నిర్మాణాలను కూల్చివేసి, చెరువుల కబ్జాలపై క్రిమినల్ కేసు నమోదు చేయడం కాకుండా, భవిష్యత్తులో ఎవరు కూడా చెరువుల ఆక్రమణ ,అక్రమ నిర్మాణాలు చేయకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో చెరువులు కబ్జాలపై గత బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిది సంవత్సరాల్లో మూడు పూలు ఆర్ కాయల్లాగా వర్ధిల్లాయని వాపోయారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న నిజాంపేట కార్పొరేషన్ లో 22 చెరువులో 17 చెరువులలో ఆక్రమణలు ఉన్నాయని వాటిని తొలగించాలని కోరారు.

ఎర్రకుంట చెరువులో ఆక్రమణ అక్రమ నిర్మాణం పై ఇప్పటివరకు చర్యలు లేవని బిజెపి ప్రధాన కార్యదర్శి బిక్షపతి యాదవ్ డిమాండ్ చేయగా, ప్రగతి నగర్ సర్వేనెంబర్149 నందు కేజీఆర్ ఫంక్షన్ హాల్ మేయర్ భర్త నిబంధనలకు విరుద్ధంగా తీసుకోవడం కాకుండా ఆక్పెన్స్ నందు సర్వే నంబర్ 149, 155 చూపిస్తూ అనుమతులు పొందడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ఫంక్షనాల్ల నుండి ఇరిగేషన్ నాళాలు వెళ్తున్న ఎలా నిర్మాణా అనుమతులు పొందారని? సర్వే నెంబరు 150 లో రోడ్ డాక్టర్ మన పై చర్యలు తీసుకోవాలని బిజెపి సెక్రటరీ ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ సెక్రటరీ అరుణ్ రావు కిసాన్ మోర్చా అధ్యక్షులు ప్రసాద్ రాజు ఎగ్జిక్యూటివ్ నెంబర్ సతీష్ కృష్ణ ట్రేడర్ సెల్ కన్వీనర్ ఈశ్వర్ రెడ్డి 29వ డివిజన్ అధ్యక్షులు సచిన్ ,ఖమ్మం సీనియర్ నాయకులు వీరెల్లి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIM TRIBUNAL-CUM-V ADDL. DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT. AT: L B NAGAR.**

MVOP. No. 193 OF 2020

**Between:**
**P. Dakshina Murthy,** ... PETITIONER
**AND**
**K. Kranthi Kumar, & Another,** ...RESPONDENTS

1.Kodirekka Guruvaiah, S/o. Late Ramachandraiah Bokka Penta Reddy,R/o. H. No. 4-9-65, Plot. No 90, Vijayanagar colony, HayatnagarRangareddy District, Pin Code 501 505,
...Respondent

**NOTICE**

Please take notice that in the above matter the Petitioner had filed case against you (Respondent No.2) for compensation for Rs.4,00,000/- and the same is posted for your appearance on 15-03-2024. You are advised to appear on 15-03-2024 at 10.30 A.M. before the said court either in person or through an Advocate filing which, the case will be decided Exparty.

**(BY THE ORDER OF THE COURT)**

P. THIRUPATHI
Advocate
H. No. 11-12-636,
Boudhanagar,
Warasiguda,
Secunderabad
500 061,
Mob: 9701413287.

## సంపాదకీయం


# భక్తుల కోరికలు నెరవేర్చే యాదగిరి లక్ష్మీనరసింహుడు

## మార్చి 11నుండి మార్చి 21 వరకు బ్రహ్మోత్సవాలు

తెలంగాణలోని ప్రముఖ ఆలయాలలో ఒకటైన, ఎత్తయిన గుట్టపై ఉన్న శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయములో మార్చి 11నుండి మార్చి 21వరకు స్వామివారి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగ నున్నాయి. తెలంగాణ తిరుమల క్షేత్రంగా విరాజిల్లుతున్న యాదగిరి గుట్టపై వెలసిన.. యాదాద్రీశుల వార్షిక బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు దేవస్థానం అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, కమీషనర్ అనిల్ కుమార్, దేవస్థాన ఈఓ రామకృష్ణారావు, ప్రధానార్చకులు నరసింహా చార్యులు, అర్చకులు, సిబ్బంది సమన్వయంతో యాదాద్రి క్షేత్రంలో ఏటా ఫాల్గుణ మాసంలో బ్రహ్మోత్సవాలు జరిగే ఉత్సవాలలో భాగంగా... ఫాల్గుణ శుద్ధ విదియ మొదలు శుద్ధ ద్వాదశి వరకు నిత్యపూజలు, కైంకర్యాలకు తోడు వేదమంత్రాల ఘోషతో స్వామివారి సన్నిధి మార్మోగుతుంది. క్షేత్రాభివృద్ధిలో భాగంగా ఆలయ ఉద్ఘాటన జరిగిన తర్వాత రెండోసారి జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నది. ఋష్యశృంగ మహర్షి, శాంతల పుత్రుడు యాదమహర్షి చిన్నతనం నుంచే హరి భక్తుడు. ఆంజనేయస్వామి సలహాపై ప్రస్తుతం యాదగిరిగా పిలవబడుతున్న ప్రదేశంలో చాలా కాలం తపస్సు చేశారు. అప్పుడు ఒక రాక్షసుడు ఆహార అన్వేషణలో అటుగావచ్చి నిశ్చల తపస్సులో వున్న ఈ ఋషిని చూసి తినబోయాడు. ఆ విషయం తపస్సులోవున్న ఋషికి తెలియలేదు గానీ, ఆయన ఎవరి గురించైతే తపస్సు చేస్తున్నాడో ఆ శ్రీ హరి ఆయుధం అయిన సుదర్శన చక్రం వచ్చి ఆ రాక్షసుని సంహరించింది. అది చూసిన ఋషి ఆ సుదర్శన చక్రాన్ని పలు విధాల ప్రార్థించి, భక్తులకు ఏవిధమైన బాధలూ కలుగకుండా దుష్ట సంహారం చేస్తూ అక్కడే వుండిపొమ్మని కోరగా ఆ సుదర్శనము అనతికాలము లోనే అక్కడ వెలయ బోవుచున్న లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ శిఖరాన షట్కోణాకారాన వెలసి స్వామి దర్శనానికి వచ్చు భక్తులను సదా కాపాడుతూ వుంటానని వరమిచ్చి అంతర్ధానం అయినట్లు కథనం. యాద మహర్షి తన తపస్సుని కొనసాగించగా, ఆయన తపస్సుకి మెచ్చి నరసింహస్వామి ప్రత్యక్షమై, యాద మహర్షి కోరిక మీద అక్కడ లక్ష్మీ నరసింహస్వామి గా వెలిశాడు. ఆ ఋషి కోరిక మీదే ఆ కొండ యాదగిరిగా ఋషి పేరుమీద ప్రసిద్ధికెక్కింది. ఆ ఋషి తపస్సు చేసింది, స్వామి ప్రత్యక్షమైంది కొండక్రిందవున్న పాత లక్ష్మీ నరసింహస్వామి గుడి దగ్గర అని అంటారు.యాద మహర్షి కోరిక మీదే ఆంజనేయస్వామి యాదగిరిలో క్షేత్రపాలకుడుగా వున్నాడు. ప్రహ్లాదుని రక్షించటానికి, అహోబిలంలో నరసింహస్వామి స్తంభాన్ని చీల్చుకుని వచ్చి హిరణ్యకశిపుని సంహరించిన తర్వాత ఆ భీకర రూపాన్ని శాంత పరచటం ఎవరికీ సాధ్యం కాలేదట. అప్పుడు దేవతలంతా లక్ష్మీదేవిని ప్రార్థిస్తే ఆమె ప్రత్యక్షమై స్వామిని శాంతింప చేసిందట. అప్పుడు ప్రహ్లాదుడు స్వామిని అక్కడే ప్రసన్న రూపంలో కొలువై వుండమని కోరాడట. అయితే స్వామి అతి భీకర రూపంలో దర్శనమిచ్చిన ఆ ప్రదేశంలో శాంత రూపంతో కొలువై వుండటం లోక విరుద్ధమని అక్కడికి సమీపంలో వున్న యాదగిరిలో లక్ష్మీ నరసింహస్వామి గా లోక కళ్యాణార్థం కొలువు తీరుతానని బయల్దేరారు, లక్ష్మీ సమేతుడై కొండపై గల గుహలో వెలిశారు. ఆయనవెంట ప్రహ్లాదుడూ, సకల దేవతలూ వచ్చి ఆయనతోపాటు ఇక్కడ కొలువుతీరి స్వామిని సేవిస్తూ వచ్చారట. రాక్షస సంహారంచేసి లోక కళ్యాణం చేశారని సంతోషంతో స్వామివారి కాళ్ళని బ్రహ్మదేవుడు ఆకాశ గంగతో కడిగాడట. ఆ ఆకాశ గంగ లోయలలోంచి పారి విష్ణు పుష్కరిణిలోకి చేరింది. ఈ పుష్కరిణికి కూడా చాలా ప్రాముఖ్యం వుంది. ఇందులో స్నానంచేసి స్వామిని సేవించినవారికి సకల కోరికలూ తీరుతాయి. ఇక్కడ పితృకార్యాలు చేస్తే పితృ దేవతలు తరిస్తారు.చాలామంది భక్తులు ఆరోగ్యం, గ్రహపీడా నివారణ, వగైరా కోరికలతో కొన్నాళ్ళపాటు ఇక్కడ వుండి విష్ణు పుష్కరిణిలో స్నానం చేసి స్వామిని సేవిస్తారు. అంతేగాక ఇప్పటికీ రోజూ రాత్రుళ్ళు ఆ చుట్టుప్రక్కల కొండలమీద తపస్సు చేసుకుంటున్న ఋషులు విష్ణు పుష్కరిణిలో స్నానంచేసి స్వామిని అర్చిస్తారట. దానికి నిదర్శనంగా వారు వచ్చేటప్పుడు మృదంగ ధ్వనులు వస్తాయట. పాదాల గుర్తులు కొందరు చూశారుట. వారు స్వామిని అర్చించిన గంధ పుష్పాదులు కూడా నిదర్శనమంటారు. మెట్ల మార్గాన వెళ్తే దోవలో శివాలయం కనబడుతుంది. ఇక్కడ శివుడు లక్ష్మీ నరసింహస్వామి కన్నా ముందు స్వయంభూగా వెలిశాడు. ఇంకో విశేషం .. ఈ మెట్లు ఎక్కి స్వామిని సేవించినవారి కీళ్ళ నొప్పులు తగ్గుతాయని భక్తుల విశ్వాసం యాదగిరి లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయ ముఖద్వారం యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రం నల్గొండ జిల్లాలో ప్రముఖ మైన దివ్య క్షేత్రం: యాదగిరి గుట్టకు సంబందించిన కథకు మూలం వాల్మీకి రామాయణంలో వున్నది. విభాండక ఋషి కుమారుడు రుష్యశృంగుడు. అతని కుమారుడు హాద ఋషి, అతనినే హాదర్షి అని కూడ అంటారు. అతను నరసింహ స్వామి భక్తుడు. అతనికి స్వామివారిని ప్రత్యక్షంగా చూడాలని కోరిక పుట్టింది. ఆంజనేయస్వామి సలహా మేరకు తపస్సు చేయగా స్వామి ప్రత్యక్షమవుతాడు. ఆ ఉగ్ర నరసింహ మూర్తిని చూడలేక శాంత స్వరూపంతో కనిపించమని యాదర్షి కోరగా స్వామి వారు కరుణించి లక్ష్మీ సమేతుడై దర్శన మిచ్చి "ఏంకావాలో కోరుకో" మంటే యాదర్షి స్వామి వారికి "శాంత మూర్తి రూపంలోనె కొలువై కొండపై ఉండి పొమ్మని కోరాడు. ఆవిధంగా లక్ష్మి నరసింహ స్వామి కొండపై అలా కొలువై ఉండి పోయాడు.

# పెన్సిలిన్ ఆవిష్కర్త ఫ్లెమింగ్

వెయ్యేళ్ల కాలంలోనే అతి గొప్ప ఆవిష్కరణగా, కోట్లాది మంది ప్రాణాలకు రక్షణగా గుర్తింపు పొందింది 'పెన్సిలిన్'. వైద్య శాస్త్రంలో అద్భుతమైన యాంటీ బయాటిక్ మందుగా పేరుపొందిన పెన్సిలిన్ పేరు చెప్పగానే వెంటనే స్ఫురించే పేరు అలెగ్జాండర్ ఫ్లెమిం గ్. తొలి యాంటీ బయోటిక్‌గా పేరొందిన ఆ మందును కనిపెట్టిన శాస్త్రవేత్తే అలగ్జాండర్ ఫ్లెమింగ్. ప్రపంచంలో అత్యంత విస్తృతంగా ఉపయోగించే యాంటీ బయాటిక్. వేరే ప్రయోగం చేస్తుండగా జరిగిన చిన్న పొరపాటు వల్ల ఇది బయట పడడం విశేషం. పెన్సిలిన్ వల్ల క్షయ, న్యూమోనియా, టైఫాయిడ్ లాంటి ఎన్నో ప్రాణాంతక వ్యాధుల నుంచి మానవాళికి రక్షణ కలుగు తోంది. దీన్ని కనిపెట్టినందుకు ఫ్లెమింగ్ 1945లో నోబెల్ బహు మతిని పొందారు. సర్ అలెగ్జాండర్ ఫ్లెమింగ్ (ఆగస్టు 6, 1881 – మార్చి 11, 1955) స్కాట్లాండుకు చెందిన జీవ శాస్త్ర వేత్త, వైద్యుడు. 1923 లో కనుగొన్న ఎంజైములు, లైసోజై ములు, 1928 లో కనుగొన్న ప్రపంచ మొట్ట మొదటి యాంటీ బయోటిక్ పెన్సిలిన్ ఆయన పరిశోధనల్లో ముఖ్యమైనవి. పెన్సిలిన్ కనుగొన్నందుకు ఆయన 1945లో హొవర్డ్ ఫ్లోరే, ఎర్నెస్ట్ బోరిస్ చైన్ లతో కలిసి వైద్య శాస్త్రంలో నోబెల్ బహుమతి అందుకున్నాడు. బ్యాక్టీరియాలజీ, ఇమ్యునాలజీ, కీమోథెరపీ మీద అనేక వ్యాసాలు రాశారు. స్కాట్లాండ్‌లో 1881 ఆగస్టు 6న రైతు కుటుంబంలో పుట్టిన ఫ్లెమింగ్, ఏడేళ్ల వయసులోనే తండ్రిని కోల్పోయి, ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువు మధ్యలోనే ఆపేసి షిప్పింగ్ కంపెనీలో గుమాస్తాగా చేరాల్సి వచ్చింది. అనుకోకుండా ఆస్తి కలిసి రావడంతో తిరిగి ఇరవయ్యేళ్ల వయసులో చదువును కొన సాగించడం ప్రపంచానికెంతో మేలు చేకూర్చింది. సెయింట్ మేరీస్ కాలేజీలో వైద్యవిద్యలో చేరి చురుగ్గా చదువుతూనే రైఫిల్ షూటింగ్, ఈత, వాటర్‌పోలో క్రీడల్లో బహుమతులు పొందుతూ ఉండేవారు. మేరీ మెడికల్ కాలేజీ నుంచి 1906 లో ఈయన డిగ్రీ తీసుకున్నారు. డిగ్రీ పొందాక పరిశోధనల్లో నిమగ్నమయ్యారు. మొదటి ప్రపంచ యుద్ధం ఫలితంగా 1918 లో మళ్ళీ సెయింట్ మేరీ మెడికల్ కాలేజీకి చేరారు. మొదటి ప్రపంచ యుద్ధం మొదలవడంతో సైనికులకు చికిత్స లు చేసే బృందానికి నాయకత్వం వహించారు. గాయాలకు సూక్ష్మ జీవుల వల్ల ఇన్ఫెక్షన్ సోకి చాలా మంది సైనికులు చనిపోవడాన్ని గమనించిన ఫ్లెమింగ్, యుద్ధా నంతరం బ్యాక్టీరియాపై పరిశోధన లు చేయసాగారు. లండన్ లోని సెయింట్ మేరీస్ హాస్పిటల్‌లోని ప్రయోగశాలలోని ఇన్‌క్యులేషన్ విభాగంలో ఫ్లెమింగ్ ఇన్ఫ్లుఎంజా వైరస్‌తో ప్రయోగాలు చేశారు. వాటిలో భాగంగా 'స్టైఫైలో కోకి' సూక్ష్మజీవులపై పరిశోధన చేస్తుండగా ఓ రోజున చిన్న పొర పాటు జరిగింది. ఆ బ్యాక్టీరియా ఉన్న పాత్రలను బల్లపై పెట్టి మర్చిపోయి ఇంటికి వెళ్లిపోయారు. ఆ మర్నాడు వచ్చి చూస్తే బయటి వాతావరణం ప్రభావం వల్ల ఓ పాత్రలో నీలిరంగులో బూజులాంటి తెట్టు (ఫంగస్) కట్టి ఉండడం గమనించారు. చిత్రంగా ఆ బూజు ఆశించినంత మేరా పాత్రలో సూక్ష్మజీవులు నాశనమై కనిపించా యి. అంటే ఆ బూజులో సూక్ష్మ జీవులను చంపే పదార్థమేదో ఉందని తెలుసు కున్నారు. దాంతో ఫ్లెమింగ్ దానిపై పరిశోధ నలు చేసి చిన్న కుంచెలాగా ఉండే పదార్థాన్ని వేరుచేయ గలిగారు. లాటిన్‌లో పెన్సిలియమ్ అంటే చిన్న కుంచె అనే అర్థం ఉండడంతో దానికి 'పెన్సిలిన్' అని పేరు పెట్టారు. దాన్ని 1928లో కనిపెట్ట గా, మరిన్ని పరిశోధనలు చేసి ఓ మందుగా మార్చి వాడుకలోకి తీసుకు రావడానికి 17 సంవత్స రాలు పట్టింది. దీంతో యాంటీ బయాటిక్ యుగానికి నాంది పలికినట్టయింది. ప్రచురించిన నివేదికలలో ఫ్లెమింగ్ ఇలా అంటారు: ఒకరు కొన్నిసార్లు తాను వెతకని దాన్ని కనుగొంటారు. నేను సెప్టెంబర్ 28, 1928 న తెల్లవారు జామున మేల్కొన్న పుడు, ప్రపంచం లోని మొట్ట మొదటి యాంటీ బయాటిక్ లేదా బ్యాక్టీరియా కిల్లర్‌ను కనుగొనడం ద్వారా ఔషధం మొత్తాన్ని విప్లవా త్మకంగా మార్చాలని నేను ఖచ్చితంగా అనుకోలేదు. కానీ నేను సరిగ్గా అదే చేశానని అనుకుంటు న్నాను. 1942 లో యునైటెడ్ స్టేట్స్‌లో స్ట్రెప్టోకోకల్ సెప్టిసిమియాకు మొదటి రోగికి విజయ వంతంగా చికిత్స అందించబడింది. రెండవ ప్రపంచ యుద్ధంలో సైనికుల మరణాలు మరియు విచ్ఛేదనం సంఖ్యను తగ్గించడానికి పెన్సిలిన్ సహాయ పడింది. రికార్డుల ప్రకారం, 1943 మొదటి



ఐదు నెలల్లో 400 మిలియన్ యూనిట్ల పెన్సిలిన్ మాత్రమే అందుబాటులో ఉన్నా యి. రెండవ ప్రపంచ యుద్ధం ముగిసే సమయానికి, అమెరికా కంపెనీలు నెలకు 650 బిలియన్ యూనిట్లను తయారు చేస్తున్నాయి. అలెగ్జాండర్ ఫ్లెమింగ్ స్కాటిష్ జీవశాస్త్రవేత్త, వైద్య రసాయన శాస్త్రవేత్త (ఫార్మకాలగిస్ట్) కాగా, ఆయన కనిపెట్టిన "ఎంజైము లైసోజైము(1923), అంటి బయోటిక్ ' పెన్సిలిన్(1928) ' ముఖ్యమైనవి. 1945లో వైద్య శాస్త్రానికి నోబెల్ బహుమానం ఈ పెన్సిలిన్ కనుగొన్నందుకు ఫ్లెమింగ్ తో పాటు హొవార్డ్ ఫ్లోరె, ఎర్నెస్ట్ చెయిన్ అనే మరో ఇద్దరు శాస్త్ర వేత్తలకు కూడా ఇచ్చారు.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

# పేదరికం కౌగిట్లో ప్రపంచ బాలలు

"నేటి బాలలే రేపటి పౌరులు" బాలలు జాతీయ సంపద భవిష్యత్తుమానవ వనరులు.వారి శ్రేయస్సు దేశాభివృద్ధికి మూలం అందుకే "నేటి బాలలే రేపటి పౌరులు "అన్నారు పెద్దలు .బాలల సంక్షేమం అభివృద్ధి పైపెట్టుబడి దేశాభివృద్ధికి సూచిక. బాల్యాన్ని ఆనందంగా అనుభవించడం ప్రతిబిడ్డ జన్మ హక్కు .సమాజంలో మంచి పౌరులుగా ఎధుగాలంటె బాల్యదశ కీలకమైంది.పిల్లల మనసులు చాలా సున్నితమైనవి బాల్యదశలో వారు ఎదురుకున్న ఇబ్బందులు కష్టాలువారి భవిష్యత్తు జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతాయని మానసిక శాస్త్రవేత్తలు తమ అధ్యయనాల్లో పేర్కొన్నారు .ఇంటిలో బడిలో అహల్లాధకరమైన వాతావరణంలో పిల్లలు పెరగడానికి కావలసిన పరిస్థితులు కలిపించి వనరులు సమకూర్చవలసిన బాధ్యత ప్రభుత్వాల మీద సమాజం మీద వుంటుంది. లిబాలలు బి కరోనా ప్రభావంలి కరోనా మహమ్మారి విజృంభణ వల్ల ,ప్రపంచ ఆర్థిక 'వ్యవస్థ విద్యా వ్యవస్థ తీవ్ర ప్రభావానికి గురైంది.మూతబడిన స్కూల్స్ ఊడిన ఉద్యోగాలు' స్తంభించిన ప్రజాజీవనం' మూతబడిన పరిశ్రమలు 'పెరిగిన నిరుద్యోగం' తగ్గిన ఆదాయం పిల్లల జీవితాలను ప్రభావితం చేసింది.ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది బాలలు మధ్య తరగతి పేద వర్గాలకు చెందిన బాలలు కనీస సౌకర్యాలు లేక ప్రాథమిక అవసరాలు తీర్చుకోలేని కటిన దారిద్ర్యం లోకి నెట్టివేయ బడ్డారనీ ఇటీవల "యూనిసెఫ్" నివేదిక పేర్కొంది. యూనిసెఫ్ నివేదిక బి బాలల స్థితి "యూనిసెఫ్ "అధ్యయనం ప్రకారం కోవిడ్ కారణాన అభివృధి చెందిన అభివృధి చెందుతున్న దేశాల్లో బాలలకు కావలసిన విద్యా 'వైద్య ఆరోగ్య' గృహ వసతి 'పోషకాహారం పారిశు ద్ధ్యం' తాగు నీరు అందుబాటులో లేని బాలల సంఖ్య 125 కోట్లు వుండగ వీరికి అధనంగ మరో15 కోట్ల మంది చేరారని ఈ పరిస్థితులు పేదరికం పెరగడానికి దారితీసింది. "ప్రపంచ బాంక్ యూనిసెఫ్ "నివేదిక ప్రకారం భారత దేశంలో 30 శాతం పైగా కఠిన పేదరికంలో బాలలు వున్నారని తేలింది. ప్రపంచ వ్యాప్తంగా జరిగిన గణనీయమైన అభివృధి వల్ల పేదరికం తగ్గినప్పటికీ దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్న కుటుంబాలలో బాలలు పేదరికాన్ని అనుభవిస్తుండం శోచనీయం. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం ప్రపంచ దేశాలలో 1981 సం""లో వున్న పేదలు 2010సం" నాటికి పేదలుగానే వున్నారని తేలింది. పేదరికములో జీవిస్తున్న బాలల సంఖ్య మారలేదని "ప్రపంచ బ్యాంకు అధ్యక్షులు జిమ్ యాంగ్ కింగ్" అన్నారు. పేదరికం నిరుద్యోగం బాలకార్మికల సంఖ్యపెరగడానికి దోహదపడిందని ప్రపంచ బ్యాంకు "ఆర్థిక.వేత్త కౌశిక్ బసు "పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పరిశీలిస్తే 30 శాతం పైగా అత్యంత పేదరికంలో నివసించే బాలలు భారత దేశములో ఉండడం గమనార్హం.

"ఎండింగ్ ఎక్ట్రీమ్ పావర్టీ ఫోకస్ ఆన్ చిల్డ్రన్ "నివేదిక ప్రకారం పేదరికంలో నివసించే పెద్దల కంటే బాలలు రెండు రెట్లు ఎక్కువ వుండే అవకాశం ఉందని తేలింది. జనాభాలో 3.వ వంతు ఉన్న బాలల్లో అందులో సగం మంది పేదరికంలో వున్నట్లు పలు అధ్యయనాలు తెలుపుతున్నాయి. 2013 నాటికి అభివృధి చెందుతున్న దేశాలలో తలసరి ఆదాయం1.90 డాలర్లు సంపాదిస్తున్న కుటుంబాలలో19.5 శాతం బాలలు పేదరికంలో వున్నట్లు తేలింది.7 దశబ్దాల స్వాతంత్ర భారత్ సాధించిన అభివృధి పథకాల ఫలితాలు భారత దేశములో గ్రామీణ ప్రాంతాలలో ఎస్సీ 'ఎస్టీ 'పేద బడుగు బలహీన వర్గాలకు అందక పోవటం వల్ల ఈ వర్గాల్లో 80.శాతం బాలలు పేదరికాన్ని అనుభవిస్తున్నారు. అభివృధి చెందిన దేశాలలో 5 యేళ్ల లోపు బాలల్లో ప్రతి ఐదుగురిలో ఒకరు అత్యంత పేదరిక కుటుంబాలలో నివసిస్తున్నారు. పేద 'మధ్య 'అల్ప 'ఆదాయ దేశాల మీద ఎక్కువ ప్రభావం చూయించింది. ప్రపంచ దేశాలతో పాటు బాలల జనాభా ఎక్కువ ఉన్న దేశాలలో వర్ధమాన దేశాలు భారత దేశం బాలల అభివృధి సంక్షేమ పట్ల ప్రతేక శ్రద్ధ పెట్టాలి. కరోనా బి బాలల భద్రత. ప్రపంచ వ్యాప్తంగా కరోనా మహమ్మారి విసిరిన పంజాకు సామాజిక' ఆర్థిక' విద్య 'వైద్య రంగాలు కుదేలైనాయి. పరిశ్రమలు మూతపడ్డాయి ఉద్యోగం లేక అనేక కుటుంబాల ఆదాయాలు తగ్గాయి.ఈ ప్రభావం బాలల మీద పడింది. విద్య' వైద్య 'ఆరోగ్య సౌకర్యాలు ప్రాథమిక అవసరాలు తీర్చుకోలేని స్థితిలో బాలలు కూరుకు పోవటంవల్ల వారి శారీరక మానసిక వికాసం కుంటుపడింది. కొరనా వల్ల బాలల్లో లింగపరమైన అసమానతలు :విద్యా పరమైన అంతరాలు పెరిగాయి.బాలల జీవనం పై కరోనా మహమ్మారి ప్రభావంపై ఇటీవల" సేవ్ ది చిల్డ్రన్"అనే సంస్థ ప్రతేక అధ్యయనాలు చేసింది కోరనా వల్ల 93 శాతం కుటుంభాలు సగానికి పైగాఆదాయం కోల్పోవడంతో ఆరోగ్య సేవలు పొందలేదని 62 శాతం కుటుంబాలు బాలలకు పౌష్టికాహారం అందించలేక పోయాయని.37.శాతం పేద కుటుంబాల బాలలు చదువు కోవడానికి అభ్యసన పరికరాలను కొనలేక పోయారని సర్వేలో తేలింది. కరోనా "లాకడౌన్ 'వల్ల స్కూల్స్ మూతబడ్డాయి. ఆన్లైన్ భోధన వల్ల టీచర్స్ పర్యవేక్షణ లేకపోవడం వల్ల ప్రతి 10 మంది లో ,8 మంది బాలలు ఏమి నేర్చుకోలేదని గృహ హింస పెరిగిందని 'బాలికల పై ఇంటి పని పిల్లల సంరక్షణ భారం ఒత్తిడి పెరిగి మానసిక ఆరోగ్యం దెబ్బతిని ప్రతికూల భావనలు పెరిగాయని సర్వే పేర్కొంది. విద్యా రంగములో అత్యవసర పరిస్థితిని పాటించడం వల్ల ఈ సంవత్సరం దాదాపు కోటి మంది పిల్లలు స్కూల్స్ కు తిరిగి రాక పోవచ్చును అన్న అంచనాలు విద్యావేత్తల్లో

తీవ్ర ఆందోళన కలిగిస్తుంది. ప్రపంచ బ్యాంక్ అంచనాల ప్రకారం భారత దేశములో కరోనా మహమ్మారి ప్రభావం వల్ల1.2 కోట్ల మంది దారిద్ర్య రేఖకు దిగువన చేరే అవకాశం వుందనీ పేర్కోవడం బాలల భద్రత కు పెను సవాలు గా పరిణమించింది

ప్రభుత్వాలు బి బాలల అభివృధి

బాలల సర్వతోముఖ అభివృధికొరకు ప్రభుత్వాలు సమగ్రమైన కార్యాచరణ ప్రణాళికలను అమలు చెయ్యాలి.బాలల కనీస అవసరాలు తీర్చి వారి వికాసానికి కృషి చేయడం ప్రభుత్వాల బాధ్యత ఐక్యరాజ్య సమితి బాలల హక్కుల రక్షణ కోసం 1989 నాటి అంతర్జాతీయ ఒడంబికను ప్రపంచ దేశాలు క్షేతరస్థాయిలో పటిష్టంగా అమలు చెయ్యాలి స్త్రీ శిశు సంక్షేమానికి ప్రాధాన్యతలి కేంద్ర రాష్ట్ర స్థానిక ప్రభుత్వాలు గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంరక్షణ మతా శిశు సంక్షేమ పథకాలు 'ఇమ్మునైజెషన్ పరిశుభ్రమైన నీరు పౌష్టికాహార పంపిణీ 'ప్రాథమిక.వసతులు ఏర్పాటు చెయ్యాలి. ప్రభుత్వాలు పేదవర్గాలకు సామాజిక రక్షణ పథకాలు చెయ్యాలి. పేద కుటుంబాలకు నేరుగా నగదు బదిలీ కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు చెయ్యాలి. పేద వర్గాలకు ఉచిత విద్య 'వైద్యం తాగునీటి సౌకర్యం 'గృహవసతి ఆరోగ్య సంరక్షణ మౌలిక వసతులు మెరుగు పరచాలి. అవస్థాపన పెట్టుబడులు పెంచాలి. కరువులు 'అంటువ్యాధుల నివారణ 'ఆర్థిక అస్థిరత అరికట్టాలి సుస్థిరాభివృదికి దారితీసే అభివృధి కార్యాచరణకు పూనుకోవాలి . బాలలసర్వతోమఖాభివృద్ధిలక్ష్యంగప్రయోజన కరమైన ఆర్థికవృద్ధిని పెంచే బహుముఖ "అభివృధి వ్యూహాన్ని" అమలు చెయ్యాలి. 2010 నుండి అమలు అవుతున్న ప్రాథమిక నిర్భంధ విద్యా హక్కును అమలుచేయడంలో ప్రభుత్వ యంత్రాంగం ముఖ్య పాత్ర పోషించాలి.గ్రామీణ ప్రాంతాలలో నగరాలలో "మురికి వాడల్లో" నివసించే పేదలను అక్షరాస్యులను చెయ్యాలి . పేదల కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగు పరచాలి.

ఉపాధి అవకాశాల కల్పన విస్త రణ పేదరిక నిర్మూలన ఉత్పత్తి ఉత్పాదకత పెంపు ఆదాయ సృష్టి ఆదాయ పంపిణీ ఏకకాలములో జరిగే విధంగా ప్రభుత్వాల పాలన యంత్రాంగం చర్యలు చేపట్టాలి. మనదేశంలో ప్రభుత్వం పేదరికం నిరుద్యోగం 'ఆర్థిక 'అసమానతల ఆకలి చావులు 'లింగ వివక్ష సమస్యల పరిష్కారానికి కృషి చెయ్యాలి .ఆరోగ్య భీమా పెన్షన్ సౌకర్యాలు కల్పించాలి. బాలల్లో పౌష్టికాహారం కొరతను అధిగమించేందుకు మధ్యాన్న భోజనం ఉచిత 'ఆరోగ్య సంరక్షణ పరీక్షలు "విటమిన్ టాబ్లెట్స్" ఉచితంగా అందించాలి. బాలల హక్కుల రక్షణ లో పౌరసమాజం స్వచ్ఛంద సంస్థలు క్రియాశీలక పాత్ర పోషించాలి. రాజ్యాంగం బాలల హక్కుల రక్షణ మహిళా శిశు సంక్షేమ శాఖ కార్మిక మంత్రిత్వ శాఖ సమిష్టిగా బాలల అభివృధి సంక్షేమ చట్టాలను పథకాలను ప్రజల్లోకి తీసుకవెళ్ళాలి పేద వర్గాల ప్రజలను సామాజిక ఆర్థిక అభివృధి ప్రణాళికలో భాగస్వాములను చెయ్యాలి. భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 23 ప్రకారం అన్ని రకాల బలవంతపు వెట్టి చాకిరీ ప్రమాదకరమైన గనుల్లో పనుల్లో బాలల చేత పని చేయించడం నిషేధాన్ని అమలు చేసి రాజ్యాంగంలోని ఆర్టికల్ 39 ప్రకారం బాలలకు స్వేచ్ఛ 'గౌరవం అహల్లాధకరమైన వాతావరణంలో బాలలకు ఎదిగే అవకాశాలు కల్పించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలి. పేదవర్గాల బాలకు ఉచితంగా డిజిటల్ టెక్నాలజీ పరికరాలు అందించాలి .బాలల హక్కుల సంరక్షణ చట్టాలు సమర్ధ వంతంగా అమలు చెయ్యాలి."బాలల అభివృద్ధే దేశాభివృద్ధి" లక్ష్యంగా ప్రభుత్వాలు సమగ్రమైన అభివృధి వ్యూహాలతో బాలలకు బంగారు భవితను కలిపించాలి

**నేదునూరి కనకయ్య అధ్యక్షులు**
**తెలంగాణ ఎకనామిక్ ఫోరం**
**హైదరాబాద్ 9440245771**

# పాత్రలలో మాధవపెద్ది స్వరం పరకాయ ప్రవేశం

"వివాహ భోజనంబు వింతైన వంటకంబు, వియ్యాల వారి విందు, ఒహ్హోహ్హో నాకే ముందు" అనే అలనాటి మల్టీ స్టారర్ చిత్రరాజం మాయా బజార్ చిత్రంలోని పాటను వినని తెలుగు వారుండరంటే అతిశయోక్తి కాదేమో. ఆ పాట గుర్తుకు రాగానే వెను వెంటనే కళ్ళ ముందు కదలాడతూనే రూపం ఎస్వీ రంగారావు ది. ఆ వెంటనే స్ఫురణకు వచ్చేది మాధవపెద్ది గాత్రమే. ఎస్వీఆర్ నటనకు జీవం పోసిన నేపథ్య గాయకుడు మాధవ పెద్ది. అంతేకాదు, దుర్యోధనుడు, రావణుడు, ఘటోత్కచుడు ఇలా ప్రతినాయక పాత్రలకు నేపథ్య గానం ఆయనదే. ఎస్వీరంగారావు, రేలంగి, రమణారెడ్డి లాంటి నాయకే తర నటుల నటనలతో ఆయన గొంతు మమేకం అయింది. మాధవ పెద్దిది సుస్వరం. వివాహ భోజనంబు' అని తిను బండారాల గురించి వర్ణించినా, సరదా సరదా సిగరెట్టు' అని ధూమ పానం అనర్థాల గురించి హెచ్చరిం చినా, అయయో జేబులో డబ్బులు పోయెనే' అంటూ పేకాట గురించి వాపోయినా, భళి భళి భళి భళి' దేవా అంటూ తత్వాన్ని బోధించినా, భలేచాన్సులే' అంటూ ఇల్లరికంలో ఉన్న మజాను తెలిపినా, మాధవ పెద్ది సుస్పష్ట స్వరం చెవులలో ఇంపుగా వినిపిస్తుంది. అపస్వరమే తెలియని గాయకుడు మా బాబాయ్' అని మాధవపెద్ది గురించి గాన గంధర్వుడు ఎస్పీ. బాలు అంటుండే వారు. మాధవపెద్ది సత్యం (మార్చి 11, 1922 – డిసెంబర్ 18, 2000) తెలుగు సినిమా నేపథ్య గాయకు డు, రంగస్థల నటుడు. ఈయన తెలుగు, తమిళం, కన్నడ, మళయా ళం, హిందీ, సింహళ భాషలతో సహా దాదాపు అన్ని భారతీయ భాషలలో 7,000 పైగా పాటలు పాడి ప్రసిద్ధి చెందాడు. సత్యం 1922, మార్చి 11 న బాపట్ల సమీపాన బ్రాహ్మణ కోడూరు గ్రామంలో మాధవపెద్ది లక్ష్మీ నరస య్య, సుందరమ్మ దంపతులకు జన్మించాడు. వృత్తిరీత్యా నటుడైన సత్యం చిన్నతనములో ఎనిమిదేళ్ల వయసునుండి రంగస్థల నాటకా లలో నటించేవాడు. తెలుగు రంగ స్థలముపై మల్లాది సూర్య నారాయ ణ నాటక బృందములో సభ్యునిగా హరిశ్చంద్ర నాటకములో నక్షత్రకుని పాత్రను అద్భుతము పోషిస్తూ పేరు తెచ్చుకున్నాడు. ఆయన ప్రతిభను గుర్తించిన చక్రపాణి మాధవపెద్దిని తనతోపాటు మద్రాసు తీసుకువెళ్లి, తను నాగిరెడ్డితో కలిసి అప్పడే కొత్తగా స్థాపించబడిన విజయా పిక్చర్స్ పతాకము కింద నిర్మిస్తున్న షావుకారు చిత్రములో నటించే అవకాశము కలుగ జేశాడు. ఆయన తొలిసారిగా వెండితెరపై హిందీ, తమిళ ద్విభాషాచిత్రం రామదాసులో కనిపించాడు. ఆ సినిమాకు రెండు భాషల్లోనూ తన పాత్రర పాటలు తనే స్వయంగా పాడాడు. మాధవపెద్ది సత్యం షావుకారు సినిమాతో తెలుగు సినిమా రంగములో అడుగు పెట్టా డు. ఈ సినిమాలో సత్యం ఒక గుడ్డివాని పాత్రపోషించి ఆ పాత్రకు ఉన్న మూడు పాటలు పాడాడు. కొన్ని తెలుగు చిత్రాలలో నటించినా మాధవపెద్ది సత్యం ప్రధానంగా గాయకుడే. ఆయన ఆనాటి ప్రసిద్ధ సంగీత దర్శకులైన సాలూరు రాజేశ్వర రావు, ఘంటసాల వెంకటేశ్వర రావు తదితరు లందరితో పనిచేశాడు. ఎస్వీ రంగారావు, రేలంగి వెంకట రాయ య్య పాటలన్నీ దాదాపు ఆయనే పాడాడు. పౌరాణిక చిత్రాలలో పద్యాలు పాడటములో పేరెన్నిక గన్నాడు. ముఖ్యంగా పిఠాపురం నాగేశ్వరరావు, మాధవపెద్ది సత్యం జోడి కలిసి పాడిన పాటలు తెలుగు వారి నోళ్ళలో ఇప్పటికి నానుతూనే ఉన్నాయి.75 ఏళ్ళ వయసులో కూడా కృష్ణవంశీ తీసిన సింధూరం సినిమాలో సంకురాతిరి పండ గొచ్చెరో పాటపాడి పలువురి ప్రశంసలందు కున్నాడు. ఇలా ఎందఱో నటులకు ఆయన కంఠం అమరి పోయింది. రంగస్థల అనుభవం ఆయన్ని తీర్చిదిద్దింది. పద్యం ఆయన గళంలో వయ్యారా లు ఒలికించు కుంది. పాట ఆయన గొంతులో ఒదిగి పోయింది. పాడు తున్నది పాత్రలేమో, పాత్రదారు లేమో అనిపించేలా పాత్రలలో ఆయన స్వరం పరకాయ ప్రవేశం చేస్తుంది. ఆయన పద్యంలో భావం తొణికిస లాడుతుంది. ఆయన పాటలో రాగం అలవోకగా అమరి పోతుంది. ఆయన కంఠంలో గాంభీర్యం నాట్య మాడుతుంది. ఆయన కంఠంలో హాస్యం గిలి గింతలు పెడుతుంది. తనకు వచ్చిన గౌరవ పురస్కారా లను ఎప్పుడూ ప్రదర్శించు కోలేదు. కారు కూడా ఎక్కేవారు కాదు. రైలు లో సెకండ్ క్లాసులోనే ప్రయాణించే వాడు. మాయాబజార్‌లో నాన్న పాడిన 'వివాహ భోజనంబు' పాట 'సాంగ్ ఆఫ్ ద మిలీనియమ్'గా ఎంపికయినా ఏ మాత్రం గర్వించ లేదు. ఆయన సినిమా పరిశ్రమలో యాభై ఏళ్లకు పైగా ఉన్నప్పటికీ విజిటింగ్ కార్డు కూడా ఉండేది కాదు. ఆయన 78 సంవత్సరాల వయసు లో 2000, డిసెంబర్ 18న చెన్నైలో అస్వస్థతతో మరణించాడు. ఆయన కుమారుడు, కూచిపూడి నృత్య కోవిదుడు మాధవపెద్ది మూర్తి తన తల్లితండ్రుల జ్ఞాపకార్థం ' మాధవపెద్ది సత్యం అవార్డు, మాధవపెద్ది ప్రభావతి అవార్డును ' నెలకొల్పారు. ఆ పురస్కారం అందుకొన్న వారిలో ఎం. ఎస్. విశ్వనాథన్, పి. బి. శ్రీనివాస్ లాంటి ప్రముఖులున్నారు.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

# పాండిత్యానికి ప్రతి రూపం విద్వన్మణి రాజన్న శాస్త్రి

నిరంతర పఠన మందే మనసును లగ్నం చేసి, సిద్ధి పొందిన సాహితీ తాపసి కొరిడె రాజన్న శాస్త్రి. కావ్య వ్యాఖ్యల్లో మల్లినా థసూరి వలె, శాస్త్ర వ్యాఖ్యలలో అభినవ గుప్తుని వలె, శ్లేష రచనలో శ్రీహర్షుని వలె, కమనీయ కవితలో కాళిదాసు వలె వచన రచనలో దండి వలె, ప్రసంగాలలో కవిసామ్రాట్ వలె భాసించిన బహుముఖ ప్రజ్ఞాశాలి రాజన్న శాస్త్రి. వేద వేదాంగ శాస్త్ర ఆగమ సకల కళలకు కాణాచి అయిన ధర్మపురి క్షేత్రంలో 1933 జూన్ 2న జన్మించిన శాస్త్రి, ఇంటి వద్ద వేద సంస్కృత అధ్యయనాలు చేసి, మహారాష్ట్ర, గుజరాత్, ఇతర ప్రాంతాలలో లబ్ద ప్రతిష్టులైన తాడూరి బాలకృష్ణ శాస్త్రి వద్ద కావ్య పాఠాలు, పాలెపు వేంకటరాయ శాస్త్రి చెంత, అద్వైత పూర్వ మీమాంసాదులను అభ్యసించారు. సంస్కృతాంధ్రాలలో ప్రైవేటుగా పరీక్షలు రాసి ఉపాధ్యాయ, అధ్యాపక స్థాయి నుండి, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆచార్య స్థాయికి, స్వయం కృషితో చేరుకున్నారు. మనోహర కవితాధారలను స్రవించడమే కాకుండా, అమర భాషలు శ్లేషలో రెండర్థాలతో "బలి పుష్ట విల సితం" అనే పేరుతో కాకి, రాజకీయ నేతక్షుద్రవ్యంలో సమానులే అనే భావం ప్రకటితమ య్యేలా, ఆయన ద్వర్థి లఘు రచన సమస్త భారతావనిలో అభిమాన పాత్రతకు కారణమైంది. అలాగే , "గణనాయక స్తవం" పేరుతో రచన... పైకి గణపతి ప్రార్థన, తరచి చూడ, లోన నాయకుల ప్రస్తావన ఇమిడించుకుంది. "మధుపవి గీతి"లో తేనెను త్రాగుతున్న తుమ్మెదను వర్ణిస్తూ త్రాగుబోతు దుశ్చర్యలను శ్లేషార్థంతో విరచించారు. హరిహర స్తుతి మరో శ్లేష కావ్యం. చలన చిత్రాలు కళ, విజ్ఞానం అందించాల్సిన సాధనాలుగా ఉండాలని, కానీ అది హింస, అశ్లీలతతో కూడి ఉంటున్నాయని ఆవేదన భరిత సామాజిక బాధ్యతలు వ్యక్తీకరించారు. అలంకార శాస్త్ర గ్రంథం పరిష్కారమే కాకుండా, అల్లసాని పెద్దనామాత్యుని "మను చరిత్ర" లోని ధ్వని సిద్ధాంత అనువర్తనాన్ని పరిశోధన గ్రంథ రూపంలో వెలువరించి, ప్రతిభను చాటి చెప్పి, డాక్టరేట్ పొందారు. చిన్నయసూరి బాల వ్యాకరణానికి వ్యాఖ్యానం రాశారు. మరో రచన తారావళి గ్రంథం పండితామోదం పొంది, దివంగత ప్రధాని పీ.వీ.నరసింహా రావు ద్వారా సన్మానితుల చేసింది. దివాకర్ల సాహితి ట్రస్టు నుండి పురస్కార గ్రహీతలు అయినారు. స్వర్ణ భారతి పురస్కారం లభించింది. హైదరాబాద్ సంస్కృత భాషా ప్రచార సమితికి "వైస్ ఛాన్సలర్" గా పనిచేసి సంస్కృత భాషామ తల్లికి నీరాజనాలు అందించే కృషి జరిపారు. దివాకర్ల పండిత మండలిలో "భువన విజయం' భారతా వరణం, శ్రీనాథ కనకాభిషేకాది రూపకాలలో విభిన్న పాత్రలు ధరించి జీవం పోశారు. తాము పుట్టువు నొంది, పెరిగిన ధర్మపురి క్షేత్రం శ్రీ లక్ష్మీ నరసింహుని సుప్రభాత శ్లోకాలు, నిత్య ఉషోదయ ప్రతిధ్వనులుగా, కొనసాగుతూ వస్తున్నాయి. భర్తృహరి శతక త్రయంకు సంబంధించి చతుర్థ శతకం పేరున, 1987 లో "ఓరియంటల్ కాన్ఫరెన్స్" లో నూతన ఆవిష్కరణలు గావించి, విశేషాలను వివరించారు. "వసుమతీ వసుధాకరం" పేరుతో రాసిన సంస్కృత నాటకం, నాలుగు దశాబ్దాల నాటి సంస్కరణలపై వెలుగొంది ఆకాశవాణి కేంద్రం ద్వారా ప్రసారమై, సంస్కృత భారతిలో ప్రచురితమైంది. "వింశతి శతాబ్దీయ సంస్కృత కావ్యామృతం" లో భారత.దేశ వాసులకు సుపరిచితులైన, 20 మంది మహాకవుల సరసన స్థానాన్ని పొందారు. షోడశ్రీ అనే 16 మంది భారతీయ సంస్కృత కవుల పరిచయంలో, రాజన్న శాస్త్రి కవిత్వం ముద్రితంగా నిలిచింది. "నిబంధ రత్న సముచ్చయము", సరస్వత సుషమం, సూర్యోదయం, సాగరికా, సంవిద్, అమృతలతా, సంస్కృత శోధనా, సంస్కృత భారతి, మధురవాణి లాంటి అనేక పత్రికలలో వచ్చిన తమ రచనలను సంకలనం గావించారు. 3,500 శ్లోకాలతో కూడిన "ధర్మపురి క్షేత్ర మహాత్మ్యం" క్రీస్తుశకం 930 నాటి, ప్రాచీన తాళపత్ర గ్రంథాల్ని, స్థానికులు పండితులు కశోజ్జల సదాశివ శాస్త్రికి సహకరించి, పరిష్కరించి, దేవస్థానానికి ప్రచురణార్థం అందజేశారు. లక్ష్మీ నరసింహ సుప్రభాతం, ప్రపత్తి, కాళేశ్వర స్తుతి, హరిహర స్తుతి లాంటి దేవత స్తుతులతో తమ కవిత మాధుర్యాన్ని రంగరించారు. తమ పాండిత్య ప్రతిభతో యావత్ దేశానికి బహుముఖీన సాహిత్య సేవలందించి, తెలంగాణ పూర్వ పండిత సంప్రదాయ వారసునిగా, ప్రతినిధిగా నిలిచిన కొరిడె రాజన్న శాస్త్రి, 2013 మార్చి 11న పాంచభౌతిక శరీరాన్ని త్యజించి, పర బ్రహ్మలీనులైనారు. రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

# సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

**మల్కాజిగిరి, మార్చి 10(నినాదం న్యూస్):** వసంతపురి వెల్ఫేర్ అసోసియేషన్(విపిడబ్ల్యుఎ)ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నూతన కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కలిసి అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ రమేష్, కృపా సాగర్, చైర్మన్ మురళి లు కాలనీకి సంబంధించిన 6 డిమాండ్ లతో కూడిన వినతిపత్రం ను అందజేశారు. అనంతరం అసోసియేషన్ సీనియర్ నాయకులు ముఖ్య సలహాదారులు ఎంఎస్ఆర్ ప్రసాద్,పి.నారాయణ రెడ్డి, బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మురళీధర రావు ఎమ్మెల్యేను శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినతిపత్రంలోని ప్రధాన మైన అంశాలు వర్షాకాలం రాకముందే ముందు జాగ్రత్తగా బండ చెరువు నుండి వసంత పురి కాలనీ వరకు ఉన్న ఓపెన్ నాలా, యుజిడి డ్రయినేజీలను వెంటనే క్లీన్ చేయాలని, కాలనీలో దొంగ లు పెరిగి టూ వీలర్ బండ్లు పోతున్నాయి. బండ్లు పోగొట్టుకున్న వాళ్లే దొంగ లను పట్టించినా, దొంగ ల పట్ల పోలీసులు మెతక వైఖరి ప్రదర్శిస్తున్నారు. దొంగ లు దొరల్లా దర్జాగా తిరుగుతున్నారు. చివరకు బండ్లు పోగొట్టుకున్న వాళ్లే కోర్టులో వేల రూపాయలు ఖర్చు పెట్టి బండ్లను విడిపించుకునే దౌర్భాగ్య పరిస్థితి ఉన్నదన్నారు. కాలనీ లో సీసీ కెమెరా లు ఏర్పాటు చేయాలని, దొంగలకు కఠిన శిక్షలు ఉండాలి. నిర్లక్ష్యం వహిస్తున్న పోలీసులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, నిరంతరం ప్రజా సమస్యల మీద పని చేయడానికి అసోసియేషన్ ఆఫీసు అవసరం, అందుకే ఉన్న ఆఫీసు ను పునర్ నిర్మాణం చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. కాలనీలో చెత్త కుండీలు ఏర్పాటు చేసి, కాలనీని శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. విపరీతంగా పెరుగుతున్న వీధి కుక్కల బెడద ను నివారించాలి. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు (గ్యారంటీ లు)అర్హులైన పేదల కు అందేలా గట్టి కృషి చేయాలని



కోరారమని, ఈ సమస్య లపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించడం జరిగిందని, తన దృష్టికి తీసుకొచ్చిన కాలనీ లోని సమస్య లను దశల వారీగా పరిస్కరించేందుకు కృషి చేస్తానని తెలపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి లక్ష్మన్ గుప్తా, వైస్ ప్రెసిడెంటు వలీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ లు బిక్షపతి గౌడ్, మునుస్వామి, బ్రహ్మచారి, ప్రచార కార్యదర్శులు ప్రసన్న కుమార్, ఎగ్జిక్యూటివ్ నెంబర్స్ లు విశ్వనాథం, రాజేశ్వర్ గౌడ్, దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలేకు ఘన నివాళులు



**మల్కాజిగిరి, మార్చి 10(నినాదం న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ చౌరస్తా లో ఆదివారం చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 127 వ వర్ధంతి సందర్భంగా బీసీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సావిత్రి బాయి పులే విగ్రహానికి బీసీల ఐక్యవేదిక ప్రతినిధులు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసీ ఐక్యవేదిక ప్రతినిధి కుమ్మరి రాజు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల మహిళల చదువు కోసం కృషి చేసిన ఆదివర్ధవంతురాలు సావిత్రిబాయి పూలే అని, సావిత్రిబాయి పూలే కృషివల్లే మహిళలు చదువుకోగలిగారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీల ఐక్యవేదిక ప్రతినిధులు ఉదారి సత్యనారాయణ యాదవ్, డాక్టర్ పంజాల సుధాకర్, వెంకటరమణ, సాయి అమర్ నాథ్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## యోగా మాస్టర్‌ను అభినందించిన ఎమ్మెల్సీ



**కుత్బుల్లాపూర్, మార్చి 10 (నినాదం న్యూస్):** ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు ను షాపూర్ నగర్ కు చెందిన శివ శక్తి ధ్యాన యోగా మాస్టర్ పూర్ణ సాయి శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జనవరిలో తమిళనాడులో జరిగిన ఖేలో ఇండియా ఉమెన్స్ యోగాసన లీగ్ సౌత్ జోన్ పోటీలకు తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయ నిర్ణేతగా తెలంగాణ నుండి వెళ్లారు. తక్కువ వయసులో వెళ్లిన పూర్ణ సాయిని ఎమ్మెల్సీ అభినందించారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**మల్కాజిగిరి, మార్చి 10(నినాదం న్యూస్):** మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సేవాదళ్ మేడ్చల్ జిల్లా చైనా రాణి, మహిళా ఉపాధ్యక్షురాలు చైతన్య, మల్కాజిగిరి బి బ్లాక్ మహిళ సేవాదళ్ అధ్యక్షురాలు గౌసియా ల ఆధ్వర్యంలో ఆదివారం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మహిళా సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్ భవాని త్రివేది, రాష్ట్ర మహిళా సేవా కార్యదర్శి మోమిన్ సఫియా లు పాల్గొని మాట్లాడుతూ మారుతున్న మహిళలు మరింత చైతన్య కావాలని కోరారు. ఈ కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు మోమిన్ భాష, ఆశ, నరసింహ గౌడ్, అశోక్, వెంకటేష్ గౌడ్, సేవాదళ్ మహిళా నాయకురాలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ పాఠశాల సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





**కుత్బుల్లాపూర్, మార్చ్ 10 (నినాదం న్యూస్):** ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు నును కుత్బుల్లాపూర్ మండల గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం(యు ఎం ఆర్.ఎం.ఎ) నూతన కార్యవర్గ సభ్యులు శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్సీ శుభాకాంక్షలు తెలియజేశారు. వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శివయ్య, వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మేడ్చల్ జిల్లా కో ఆప్షన్ సభ్యులు వరప్రసాద్, నూతన అధ్యక్షులు చింతల మహేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి రవి కుమార్, కోశాధికారి సీహెచ్ గోవర్ధన్ రెడ్డి, సభ్యులు నందారెడ్డి, రాజులు, ఆర్ఎన్ చారీ, శ్యామల్ రావు, రాజేష్, లోకనాధం పాల్గొన్నారు.

# మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి





- **అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలో డిప్యూటీ మేయర్, కార్పొరేటర్**

**కుత్బుల్లాపూర్, మార్చి 10 (నినాదం న్యూస్):** నేటి పోటీ ప్రపంచంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణించాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ తెలిపారు. నిజాంపేట్ సప్తపది ఫంక్షన్ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చలసాని భారతి, ఆదర్శ ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో 7వ డివిజన్ కార్పొరేటర్ ప్రణయ ధనరాజ్ యాదవ్ తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని భవిష్యత్తులో ఇంకా ఎన్నో రంగాల్లో విజయం సాధించాలని సూచించారు . ఈ కార్యక్రమంలో గురుడు శ్రీలత, సుజాత రెడ్డి, వాణి, రాజేశ్వరి, నాగలక్ష్మి,నళిని అడుసుమిల్లి, మాధవి, పద్మ, శిరీష, శోభ, సరళ, కుమారి,రేఖ రాజు , ఇతర ముఖ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## కాలనీ అభివృద్ధికి సహకరించాలి

- కాలనీ అభివృద్ధికి ఎమ్మెల్యే కేపీ.వివేకానందను కలిసిన భగత్ సింగ్‌నగర్ వాసులు



**కుత్బుల్లాపూర్, మార్చి 10 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ టీ. లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో 128- చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే కేపీ.వివేకానందను కలిసి కాలనీలోని మినీ వాటర్ ట్యాంక్ బాగు చేయుట, అంతర్గత సీసీ రోడ్ల సమస్యలను పరిష్కరించి కాలనీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పరచామని, అదేవిధంగా నగర్లో ని సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపామని ఇంకా ఏమైనా సమస్యలు మిగిలిపోయి ఉన్నట్లయితే త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బి. సత్యం, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జే. వెంకటేష్, మహిళా నాయకురాలు శ్యామల, యువ నాయకులు ప్రేమ్, శ్రీనివాస్ రెడ్డి, హరిహర రావ్, శ్రీనివాస్, కుమార్ గౌడ్, బీసీ వెంకటేష్ గౌడ్, నందు, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన పాపిరెడ్డి నగర్, దేవమ్మ బస్తీవాసులు**

కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 126 – జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్ ఆధ్వర్యంలో డివిజన్ కు చెందిన పాపిరెడ్డి నగర్, దేవమ్మ బస్తీ వాసులు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ను కలిసి కాలనీలలో ఎప్పటి నుంచో ఉన్న భూగర్భ డ్రైనేజీ సమస్యను తీర్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా మౌలిక వసతులలో భాగంగా కాలనీలలో సీసీ రోడ్డు పనులను చేపట్టాలని వినతిపత్రం అంద జేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోనీ అన్ని బస్తీలు, కాలనీలలో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని, రానున్న రోజుల్లో పాపిరెడ్డి నగర్, దేవమ్మ బస్తీలలో మరింత అభివృద్ధి చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో తేరాల శ్రీనివాస్, అంజయ్య, వీరాచారి, సతీష్, రాములు గౌడ్, కుమార్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# దశలవారీగా సమస్యల పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి, మార్చి 10(నినాదం న్యూస్):** మల్కాజిగిరిలోని పలు సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని పాత మల్కాజిగిరికి చెందిన ముస్లిం బస్తీ, కాలనీ సభ్యులతో ఆదివారం మాజీ కార్పొరేటర్ ఎన్ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, పలు సమస్యలను వినతిపత్రం ను అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ జగదీష్ గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన సమస్యలపై సానుకూలంగా స్పందించడం జరిగిందని, సీసీ రోడ్లు, బోర్ వెల్ రిపేర్, తదితర సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను వీలైనా త్వరగా పరిష్కరించే



విధంగా కృషి చేస్తానని తెలపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు జలీల్, ఖదీర్, మక్బూల్, ఇబ్రహీం, ఖలీల్, వహీద్, శ్రీకాంత్, సతీష్, నవీన్, స్థానిక కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, మార్చి 10 (నినాదం న్యూస్):** అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద తన జీవిత లక్ష్యంగా ఎంచుకున్నాడు. కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కేపీ.వివేకానందను మర్యాద పూర్వకంగా కలిశారు. గత పదేళ్ల కాలంలో ఎంతో అభివృద్ధి జరిగిందని కాలనీని మరింత వేగవంతంగా అభివృద్ధి చేయాలని కోరగా, మరికొందరు కాలనీలలో నెలకొని ఉన్న సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే మట్లాడుతూ కాలనీ అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. అదేవిదంగా పలు కాలనీలలో పెండింగ్ లో ఉన్న సమస్యలను త్వరిత గతిన పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని ఫోన్ ద్వారా అధికారులను అదేశించారు.

# హెూటల్ ప్రారంభోత్సవానికి కొలను గోపాల్ రెడ్డికి ఆహ్వానం

**కుత్బుల్లాపూర్, మార్చి 10 (నినాదం న్యూస్) :** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి ని సీనియర్ నాయకులు సుబ్బారావుతో మర్యాద పూర్వకంగా కలిసి బాబాయ్ హెూటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరు కాగలరని నిర్వాహకుడు రాఘవేంద్ర ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, వెంగయ్య చౌదరీ,ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్



**మల్కాజిగిరి, మార్చి 10(నినాదం న్యూస్):** మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని కృప ఆనంద్ అపార్ట్ మెంట్స్ లో ఆదివారం 50 లక్షల రూపాయల వ్యయంతో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ ప్రారంభించారు. ఈ కార్పొరేటర్ మాట్లాడుతూ మల్కాజిగిరి డివిజన్ లోని అన్ని కాలనీలు, బస్తీలలో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు అరుణ, శేఖర్, అశ్విన్ కుమార్, మబ్బు, దీప, రవి, రమణ, జగదీష్, గోపాల్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- జహీరాబాద్ ఎంపీ బిబి పాటిల్

**జహీరాబాద్, మార్చి 10 (నినాదం న్యూస్) :** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్అన్నారు. అంతర్జాతీయమహిళా దినోత్సవం పురస్కరించుకొనిజిల్లా కేంద్రమైన సంగారెడ్డీ పి.ఎస్.ఆర్. గార్డెన్ లొ ఆదివారం జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం సార్వజనిక అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీ బీబీ పాటిల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బిబి పాటిల్ మాట్లాడుతూ మహిళలు రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. సంగారెడ్డి జిల్లాలో మొట్టమొదటిసారిగా భవ్యమైన రీతిలో మహిళా సదస్సును నిర్వహించుటకు మహిళా విభాగం ద్వారా విజయవంతం చేయడం జరిగిందన్నారు. అనంతరం సమాజం కర్యనిర్వాహక అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు మాట్లాడుతూ కార్యక్రమంలో వివిధ రంగాలలో నిష్ణాతులైన మహిళామూర్తులచే సందేశాలు వారి వారి అనుభవాలను సమాజం కోసం ఎలా ఉపయోగించుకోవాలని అనే అంశంపై సదస్సులో మాట్లాడడం జరిగిందన్నారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కరించుకొని నిర్వహించిన బంపర్ డ్రా లో విజేత గా నిలిచిన జహీరాబాద్ కు చెందిన మహిళకు ఇప్పపల్లి నరసింహులు చేతుల



మీదుగా బహుమతి అందజేశారు. కార్యక్రమంలో సమాజం గౌరవ అధ్యక్షులు మంజుల కౌలాస్, అధ్యక్షురాలు శ్రీమతి ముద్ద శశికళ మహిళా దినోత్సవ కన్వీనర్లు శ్రీమతి గొర్రెగట్టు శారద, ప్రధాన కార్యదర్శి శ్రీమతి పట్లోళ్ళ అరుణ, శ్రీమతి కులాల్ కరుణ, కొంక రాజేశ్వర్, పట్లోళ్ళ శివరాజ్ పటేల్, నవీన్, రామోజి, శివచంద్రకుమార్ పాటిల్, ప్రసాది మధుశేఖర్ గౌరవ అధ్యక్షులు అనిమిశెట్టి జయప్రకాష్, అధ్యక్షులు పి. చంద్రకాంత్, కార్యనిర్వాహక అధ్యక్షులు ఇప్పపల్లి నరసింహులు, బుగ్గన్నగారి మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి నిజాంపురం రవికుమార్,మహిళలు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యాలు కాపాడేది గ్రామీణ వైద్యులే

● స్పర్శసామాజిక అధ్యయన వేదిక బాధ్యులు భాస్కర్

**ఖమ్మం మార్చి 10, ( నినాదం న్యూస్):** నాడు రవాణా సౌకర్యం లేని రోజుల్లో నేడు అన్ని రకాల సౌకర్యాలు గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అందు బాటులో ఉన్నప్పటికీ ప్రజలు ప్రాణాలు కాపాడే విషయంలో ఎక్కువ శాతం గ్రామీణ వైద్యులు ఉంటారని స్పర్శ సామాజిక అధ్యయన వేదిక కీలక బాధ్యులు కాకి భాస్కర్ అన్నారు. ఖమ్మం పట్టణంలో ని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో ఆర్ఎంపిడబ్ల్యూఏ జిల్లా 8వ మహసభ ఆదివారం జిల్లా అధ్యక్షుడు బోమ్మినేని కొండలరావు జిల్లా కార్యదర్శి బోయినపల్లి శ్రీనివాస్ రావు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ వైద్యులను గుర్తించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడకుండా పరిమితమకు మించి వైద్యం చేయకుండా ప్రాథమిక వైద్యం మాత్రమే చేయలన్నారు.అనంతరం గ్రామీణ వైద్యుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పంగా మల్లేశం స్టీరింగ్ కమిటీ సభ్యులు యం రాజమౌళి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం ఎన్ రాజు రాష్ట్ర కోశాధికారి యం నాగేంద్రం ఉపాధ్యక్షులు కొండారెడ్డి ఉమ్మడి క్రిష్ణా జిల్లా అధ్యక్షులు కె క్రిష్ణమూర్తి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు గౌరవ అధ్యక్షులు బండి కొమరయ్య రాంమూర్తి లు మాట్లాడుతూ ప్రజలు మనవైపు ఉన్నారని ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి వైద్యం అందించలన్నారు. ఐక్యత తోనే తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న గ్రామీణ వైద్యుల సమస్యలు పరిష్కరమౌతాయన్నారు.రెండు రాష్ట్రాలలో ఉన్న ఆర్ఎంపి ల సంఘాలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.రాబోయే రోజుల్లో ఐక్య ఉద్యమాలకు శ్రీకారం చూడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపిడబ్ల్యూఏ రాష్ట్ర కమిటీ సభ్యులు కొంగర గోపి కె బిక్షమయ్య నారాయణ రావు ఎస్ కోటేశ్వరరావు జిల్లా గౌరవ అధ్యక్షులు ఆవుకు వెంకటేశ్వర్లు సహయ కార్యదర్శి ఎస్వీ రామారావు జిల్లా ఉపాధ్యక్షుడు జెడి మూర్తి ప్రచార కార్యదర్శి జి రామారావు జిల్లా కమిటీ సభ్యులు షేక్ నాగుల్ మీరా ముజీ టి పి బి చారి మురహరి కాంతారావు అక్కినల్లి నాగేశ్వరరావు పుల్లారెడ్డి మాధవరెడ్డి రహీం కిషోర్ వెంకటరమణ భాస్కర్ శ్రీనివాస్ రావు ఖాసీం జలందర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## విద్యాభివృద్ధికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి పూలే

● మహిళ సమైక్య జిల్లా అధ్యక్షురాలు పోటు కళావతి



**ఖమ్మం మార్చి10, ( నినాదం న్యూస్):** భారతదేశంలో విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన మహోన్నత వ్యక్తి సావిత్రిబాయి పూలే అని తెలంగాణ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పోటు కళావతి తెలిపారు. విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యపడుతుందని నమ్మిన పూలే తుదిశ్వాస వరకు -విద్యాభివృద్ధికి సమాజంలోని ఆర్థిక, కుల అంతరాలకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. ఆదివారం సావిత్రిబాయిపూలే 127వ వర్ధంతిని పురస్కరించుకుని సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కళావతి మాట్లాడుతూ ముఖ్యంగా బాలికల విద్యాభివృద్ధికి ఆమె చేసిన కృషి వెలకట్టలేనిదని పితృ సామ్యానికి వ్యతిరేకంగా మహిళల హక్కుల కోసం ఆమె పోరాడారన్నారు. నూతన వ్యవస్థ నిర్మాణం కోసం ఆమె బహుముఖ పోరాటాలు నిర్వహించారన్నారు. ఆమె తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా కీర్తి గడించా రన్నారు. స్త్రీ అభ్యుదయం, విద్యాభివృద్ధికి కృషి చేయడమే పూలేకి ఇచ్చే సరైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య గౌరవ అధ్యక్షురాలు తాటి నిర్మల, బిసి హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మేకల శ్రీనివాసరావు, కాటి వెంకటేశ్వరరావు, నాయకులు తోట -రామాంజనేయులు, గాదె లక్ష్మి నారాయణ, నూనె శశిధర్, రావుల హన్మంతరావు, మందా వెంకటేశ్వర్లు, విజయ్కుమార్, ఎం యన్ రెడ్డి , చావా శంకర్రావు, గరిడేపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం





**కుత్బుల్లాపూర్, మార్చి 10 (నినాదం న్యూస్)**
తెలంగాణ ఆర్టీసీ కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి 21% ఫిట్మెంట్ ప్రకటించిన సందర్భముగా కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ కొలను హనుమంత్ రెడ్డి, ఐ ఎన్ టి యు సి కార్మిక సంఘం ఆధ్వర్యంలో జీడిమెట్ల ఆర్టిసి బస్ డిపో వద్ద సీఎం రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోటోలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి, దేగల సతీష్ బాబు (నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి ఇంచార్జ్ ఓబీసీ సోషల్ మీడియా అండ్ ఐ ఎన్ టి యు సి కేబుల్ అండ్ ఇంటర్నెట్ తెలంగాణప్రెసిడెంట్) ఐ ఎన్ టి యు సి నేషనల్ ప్రెసిడెంట్ అంబాటి కృష్ణమూర్తి, గుంజ శ్రీనివాస్, చెరుకూరి గురు ప్రసాద్ రావు, వికాస్, నాయకులు నడిమింటి నాగరాజు, ( జాతీయ ప్రధాన కార్యదర్శి) గంగం నారాయణ రెడ్డి, కూనపురెడ్డి రమేష్, సంపత్ రెడ్డి యాదిరెడ్డి, చిన్న మేస్త్రి , ఎస్.కె ఇబ్రహీం, రవాణా శాఖ ఉద్యోగులు, డ్రైవర్లు కండక్టర్లు పాల్గొన్నారు.

# చిన్నచూపు చూస్తే సహించేది లేదు

● ఊటవాగు ఆదివాసీ గూడెంకు మౌలిక సౌకర్యాలు కల్పించాలి

● ఏండ్ల తరబడి సాగు పోడుకు హక్కులివ్వాలి - వ్యకాస



**కారేపల్లి, మార్చి 10 (నినాదం న్యూస్):** కారేపల్లి మండల పరిధిలోని ఎర్రబోడు సమీపంలోని ఊటవాగు ప్రాంత ఆదివాసి గూడెంకు మౌలిక సౌకర్యాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండెబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం ఊటవాగు ప్రాంత ఆదివాసి గూడెంను వ్యకాస బృందం సందర్శించింది. వలస అదివాసిల సమస్యలను వారు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వ్యకాస నేత కొండెబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ.. అడవే ఆధారంగా జీవిస్తున్న ఆదివాసీల గూడెంలో కనీస సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నారన్నారు. ఊటవాగు ప్రాంత వలస అదివాసీలకు ఓటు హక్కు, ఓటర్ కార్డులున్నాయన్నారు. ఎన్నో ఎండ్లుగా పోడు సాగుచేసుకుంటున్నారని వారికి అటవీ హక్కుల చట్టం ప్రకారం హక్కులు కల్పించటంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. గ్రామసభలో హక్కుల కోసం దరఖాస్తు చేసుకున్నారని వారి భూములను సర్వే చేసినా హక్కులు మాత్రం కల్పించక పోవటం విచారకరమన్నారు. వలస వచ్చినవారికి జీవించే హక్కు ఉండదా అని ప్రశ్నించారు. వలసదారుల పేరుతో అధివాసీలను చిన్నచూపు చేస్తే సహించేది లేదన్నారు. ఆదివాసిగూడెంలో ఇంటి నెంబర్లు ఇవ్వాలని విద్య, వైద్య సదుపాయాల కల్పనకు ప్రభుత్వం వెంటనే నడుంబిగించాలని కోరారు. గ్రామంలో అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు, వైద్య సేవలు అందుబాటులోకి తేవాలన్నారు. ఎర్రబోడు నుండి అదివాసీగూడెం రహదారి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పధకాలు వలస అదివాసీలకు అందేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. గిరిజనుల సమస్యలపై పోరాడుతామని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యకాస నాయకులు పండగ కొండయ్య, చల్లా మల్లమ్మ, కపటి అరుణ, జాటోత్ హరికిషన్, కల్తి అరుణకుమారి, మడకం సోమయ్య, ముఖేష్, శివరాం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా దీవెన సభకు స్థలాన్ని సిద్ధం చేస్తున్న అధికారులు







**మణుగూరు, మార్చి 11 నినాదం న్యూస్:** రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత సీఎంగా బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డి మొదటిసారిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పర్యటన సందర్భంగా నేడు మణుగూరులో ప్రజా దీవెన సభకు సీఎం రాక ఖరారు కావడంతో దాదాపు అన్ని శాఖల అధికారులు అప్రమత్తమయ్యారు సీఎం సభను పురస్కరించుకొని జిల్లా అధికార యంత్రాంగం సభా స్థలం వద్ద ఏర్పాటు చేస్తున్నారు జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ కలెక్టర్ ప్రియాంక అలా నేతృత్వంలో మణుగూరు డిఎస్పి రవీంద్రారెడ్డి సిఐ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో భద్రత చర్యలు చేపట్టారు సభా స్థలము వద్ద డాగ్ స్క్వాడ్ బాంబు స్కాడ్ సిబ్బంది అన్ని రకాలుగా భద్రత ఆ చర్యలు చేపడుతున్నారు సభా ప్రాంగణంలో సుమారు 50000 మంది కూర్చునే విధంగా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు మణుగూరు సబ్ డివిజన్ పూర్తి ఏజెన్సీ ప్రాంతం కావడంతో చెంతనే ఉన్న సతీష్ గాడు రాష్ట్రం ఉండటంతో స్పెషల్ పార్టీ పోలీసులు గ్రహన్స్ పార్టీ పోలీసులు భారీగా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు సంఘవిద్రోహసిక్తులు నుంచి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందుగానే పోలీసులు ఏరియల్ సర్వేలు నిర్వహిస్తున్నారు గోదావరి పరివాహక ప్రాంతాల్లో జల్లెడ పడుతున్నారు అనుమానిత వ్యక్తులను వాహనాలను నిలువరించి అన్ని తనిఖీలు నిర్వహిస్తున్నారు సభా స్థలం వద్ద వీఐపీ గ్యాలరీలు ప్రెస్ గ్యాలరీలు ఏర్పాటు చేస్తూ మహిళలకు సపరేటు గ్యాలరీలతో పాటు పురుషులకు కూడా సపరేట్ గాలరీలో ఏర్పాటు చేశారు అన్ని ప్రాంతాల్లో తాగునీటిని కూడా సిద్ధం చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డికి స్థానిక సమస్యలపై నివేదికలు సిద్ధం చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు, మార్చి 11 నినాదం న్యూస్:** తినపాక నియోజకవర్గం కి తొలిసారిగా తొలిసారిగా మణుగూరు ప్రాంతంలో పర్యటించబోతున్న సీఎం రేవంత్ రెడ్డికి ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి కాంసిస్తూ స్థానిక ఎమ్మెల్యే పై వెంకటేశ్వర్లు అన్ని శాఖల అధికారు లతో నిర్వహించారు అనంతరం అన్ని శాఖల నుంచి నివేదికలు సిద్ధం చేసి నా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సమస్యల తో సీఎం కి స్వాగతం పలకనున్నారు వేసవి సీజను ప్రారంభం కావడంతో అన్ని ప్రాంతాల్లో త్రాగునీరు సాగునీరు ఎద్దడి లేకుండా ముందుస్తూ ప్రణాళికలు సిద్ధం చేశారు అలాగే ఎంతో కాలంగా పెండింగ్లో ఉన్న సమస్య లు పులుసు బొంత ప్రాజెక్టు నిర్మాణం సాగినీటి కోసం చెక్ డాములు డ్యాములు నిర్మాణం అలాగే మణుగూరు ప్రాంతంలో రాయి గూడెం వద్ద గోదావరి నదిపై బ్రిడ్జి నిర్మాణం అలాగే భద్రాద్రి పవర్ ప్లాంట్ నిర్వాసితులు వారికి అందించే ప్యాకేజీలు మరికొన్ని సమస్యలు అలాగే తలమానికంగా ఉన్న సింగరేణి కాలరీస్ సమస్యలపై ఆ సంస్థ అధికారులతో రివ్యూ నిర్వహించి నివేదికలు ద్వారా సింగరేణి సంబంధించిన ఉపరితల గనులు స్థల సేకరణ భూములు కోల్పోయిన నిర్వాసితుల ప్యాకేజీ ఆ సమస్యలను అలాగే గిరిజనులకి సమస్యలైనా పోడు భూములు నివేదికలు సిద్ధం చేసి సీఎం రేవంత్ రెడ్డికి సమర్పించనున్నారు

## జీళ్ళచెరువులో మిషన్ భగీరథ సీఈ పర్యటన

● గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చేస్తాం

● జీళ్ళచెరువులో తాగునీటి సమస్య పరిష్కార ఏర్పాట్లను పరిశీలించిన మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ కె.శ్రీనివాస్..



**పాలేరు మార్చి 10(నినాదం న్యూస్):** కూసుమంచి మండలం ఈ ఏడాది పాలేరు జలాశయంలో నీటి కొరత వచ్చింది. తద్వారా తాగునీటి సరఫరాకు ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందని, అందుకు గాను ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని కచ్చితంగా ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా చూస్తున్నామని మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ కె. శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో జరుగుతున్న ముందస్తు ఏర్పాట్ల పనులను పరిశీలించారు. మూడు నూతన మోటార్లను ఏర్పాటు పనులు జరుగుతుండగా ఆ పనులను మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ కె. శ్రీనివాస్, ఏఈ రంజిత్ రెడ్డి, కాంగ్రెస్ లీడర్ సీనియర్ జర్నలిస్ట్ పెంద్ర అంజయ్య, పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ కోటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి శశికళ పరిశీలించారు. గ్రామంలో కుటుంబాలు, నీటి లభ్యత వివరాలను ఏఈ రంజిత్ రెడ్డి వివరించారు. పనులు వేగవంతంగా జరుగుతున్నాయని అధికారులను అభినంధించారు. గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చూసుకోవాలని అధికారులకు సీఈ శ్రీనివాస్ సూచించారు. ఈ సందర్భంగా సీఈ మీడియాతో మాట్లాడుతూ అన్నారు. పాలేరు జలాశయంలో నీటికొరత ఏర్పడిందని, కొద్ది రోజుల్లోనే తాగునీటి సమస్య ఏర్పడే అవకాశం ఉన్నందున సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల ఆదేశాల మేరకు గ్రామాల్లో తాగునీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుం టున్నామని అన్నారు.వేసవిలో నీటి ఎద్దటి లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, గ్రామాల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నామని, ఇప్పటికే ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా మిషన్ భగీరథ, తాగునీటి సరఫరా అధికారులకు, మండల పరిషత్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామాల్లో తాగునీటి సోర్స్ చూడాలని, చేతి పంపులను సిద్ధం చేయాలని, అవసరమైన చోట రైతుల వద్ద నుంచి పంచాయతీలకు నీరు అద్దెకు తీసుకోవాలని సూచించారు. అధికారులు, ఉద్యోగులు ఎక్కడ కూడా నిర్లక్ష్యం వహించోద్దని సూచించినట్లు ఆయన తెలిపారు. ప్రజలు కూడా మంచినీటిని పొదుపుగా వాడుకోవాలని కోరారు.

## సీఎం సభకు రూట్ మ్యాప్ సిద్ధం

**మణుగూరు, మార్చి 11 నినాదం న్యూస్:** పినపాక నియోజకవర్గం మణుగూరులో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఖరారు కావడంతో పోలీసులు రెవెన్యూ అధికారులు అప్రమత్తత అయ్యారు సీఎం సభ స్థలం నుండి 200 మీటర్ల వరకు ప్రజలు కూర్చునే విధంగా స్పెషల్ గ్యాలరీలు ఏర్పాటు చేశారు సభా స్థలానికి తరలివచ్చే జనానికి వాహనాలకు రూట్ మ్యాప్ సిద్ధం చేశారు సమావేశానికి వచ్చే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం గురికాకుండా విధంగా వాహనాలకు పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేసినట్లు స్థానిక డిఎస్పి రవీంద్రారెడ్డి పేర్కొన్నారు ఆయన ఆదేశాల ప్రకారం సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగుతాయని తెలిపారు ఈ బయ్యారం కరకగూడెం నుంచి వచ్చే ప్రజలందరూ మణుగూరు గవర్నమెంట్ హాస్పిటల్ పక్కన ఉన్న రోడ్డు ద్వారా పార్కింగ్ లోపలికి వచ్చి సభా స్థలానికి రావాల్సిందిగా ఆయన తెలిపారు అలాగే అశ్వాపురం ఆ పై ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు వారి వాహనాలు ఫారెస్ట్ ఆఫీస్ దగ్గర పార్కింగ్ చేసుకోవాలి. అదే మార్గం ఉండవచ్చే చిన్న వాహనాలు సమ్మయ్య హాస్పిటల్ దగ్గర ఉన్న డైవర్షన్ ద్వారా సభా స్థలానికి రావాలని తెలిపారు ఆ తర్వాత చిన్న వాహనాలు ఆటోలు బైకులు పై వచ్చేవాళ్లు హనుమాన్ గుడి దగ్గర నుండి ఎడమవైపు తీసుకుని సమ్మక్క సారక్క నగర్ నుండి పార్కింగ్ వైపు రావాలి సభకు వచ్చే వాహనాలు కాకుండా ఇతర వాహనాలు తోగ్గూడం క్రాస్ రోడ్ నుండి రైల్వే స్టేషన్ జిఎం ఆఫీస్ లారీ ఆఫీస్ మీదుగా ఏదుల పోయారు వెళ్లాల్సి ఉంటుందని డిఎస్పి రవీంద్రారెడ్డి తెలిపారు.

## విద్యార్థిని భవిష్యత్తుకు బండి సంజయ్ భరోసా

● 50 వేల అర్థిక సహాయం చేసిన కరీంనగర్ ఎంపీ





**భీమదేవరపల్లి, మార్చి 10 (నినాదం న్యూస్):** హుస్నాబాద్ నియోజకవర్గం లోని భీమదేవరపల్లి మండలం ముత్తారం గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థిని లంక దాసరి శృతి తల్లి భాగ్యలక్ష్మి తండ్రి ఆదరణ కరువైన కూలి పని చేసుకుంటూ తన కూతురిని డిగ్రీ వరకు చదివించింది అమ్మాయిపై చదువులు చదువుకోవాలని ఉన్న కారణంగా తల్లి భాగ్యలక్ష్మి కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ ని ఆశ్రయించి తన అమ్మాయిని పై చదువుల కోసం ఆదుకోవాలని కోరనైనది అట్టి విషయానికి స్పందించిన బండి సంజయ్ తన కూతురు విషయం విని చలించి తక్షణమే 50 వేలు రూపాయలు విద్యార్థిని అకౌంటుకు ట్రాన్స్ఫర్ చేశాడు అంతేకాకుండా ఆ అమ్మాయి ఉద్యోగం వచ్చేవరకు తన చదువు నిమిత్తం అయినా ప్రతి విషయంలో ఆర్థిక సహాయం చేస్తా అని మాట ఇవ్వనైనది ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు అందరూ బండి సంజయ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హౌస్ఫెడ్ చైర్మన్ శ్రీ బొమ్మ శ్రీ రామ్ చక్రవర్తి బిజెపి భీమదేవరపల్లి మండల సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, నోముల బిక్షపతి,బొల్లంపల్లి శ్యామ్,అంబిర్ కవిత,లంక దాసరి శృతి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ సార్.. విచారణ ఏదీ.?

● నెల రోజులు గడుస్తున్న విచారణ చేపట్టని కలెక్టర్

● బిసి స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వావిళ్ళ రమేష్


BC STUDENTS FEDERATION
State Committee


Rs.50
FIFTY RUPEES
Rs.50
INDIA NON JUDICIAL

**పాలేరు మార్చి 10(నినాదం న్యూస్):** ప్రభుత్వ అమలు చేసే సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులను ఎంపిక పర్యవేక్షణ చేయడానికి కార్యకలాపాల నిర్వహణకు అయా శాఖల అధికారులకు ప్రభుత్వం ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ప్రభుత్వ వాహనాలు సరిపడా లేకపోవడంతో ఆయా ట్రావెల్ సంస్థల నుండి అద్దే వాహనాలను అధికారులు తీసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. దీన్ని ఆసరాగా తీసుకుని కొంతమంది అధికారులు తమ సొంత వాహనాలను ఉపయోగిస్తూ ట్రావెల్ సంస్థల నుండి లీజు అగ్రిమెంట్ చేసుకుని ప్రభుత్వ సొమ్ము నీ కాజేస్తున్నారు. ఇది ఇలా ఉండగా కూసుమంచి, నేలకొండపల్లి, తిర్మలయపాలెం, ఖమ్మం రూరల్, ముదిగొండ తాహసిల్దార్ టూర్ కొరకు వినియోగించే వాహనం, టాక్సీ నెంబర్ ప్లేట్ వాహనం కాకుండా సొంత వాహనం వినియోగిస్తున్నారని సమాచారం హక్కు చట్టం ద్వారా సమాచారం సేకరించిన వావిళ్ళ రమేష్ 6/6/2023న ఆధారాలతో ఆర్ డి ఓ కి ఫిర్యాదు చేసిన ఇంతవరకు విచారణ చేయలేదని ఖమ్మం జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ ని ఆశ్రయించిన బీసీ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు వావిళ్ళ రమేష్ గౌడ్ ఫిర్యాదు చేశాడు,నెల రోజులు గడుస్తున్న అయిన ఇంతవరకు విచారణ జరపలేదని, అధికారులు ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారని ఫిర్యాదు లో పేర్కొన్నారు.తప్పుడు అగ్రిమెంట్లు ఇచ్చారని అగ్రిమెంటు తీసుకున్న తారీకు 21/10/2020 అగ్రిమెంట్ చేసుకున్న, తారీకు 1/4/2020 బాండ్ పేపరు కొనుగోలు ముందే అగ్రిమెంట్ చేసుకున్నట్లు ఉందని తెలిపారు. మధ్యలో నెలలు తేడాలుగా బాండ్ పేపర్లు రాసుకున్నారని,అయన ఫిర్యాదు లో తెలిపారు. తప్పుడు అగ్రిమెంట్లు నమోదు చేసుకొని కిరాయిలను సొంతంగా వినియోగించుకుంటున్నట్లు భావించవలసి వస్తుందని దీనిపై విచారణ జరిపి ఆర్ ఆర్ యాక్ట్ ప్రకారం రికవరీ చేసి చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్ కి 6/2/2024 ఫిర్యాదు చేసినారు.

# నియోజకవర్గంలోని ప్రతి తండాకు రోడ్డు వేయడమే ప్రభుత్వ లక్ష్యం

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**చింతపల్లి, మార్చి 10 (నినాదం న్యూస్)**
దేవరకొండ నియోజకవర్గం లోని ప్రతి తండా , ప్రతి గ్రామానికి బీటీ రోడ్డు వేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్ తో కలిసి ఆదివారం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకొండ ప్రాంతము చాలా వెనుకబడిన ప్రాంతమని, అలాంటి ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రతి తండాకు, ప్రతి గ్రామానికి రహదారి సౌకర్యాన్ని కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పంచాయతీరాజ్ కి సంబంధించిన రోడ్లను కూడా ఆర్ అండ్ బి శాఖ పరిధిలోకి తీసుకొని వచ్చి రోడ్లను కచ్చితంగా వేయడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. చాలా వెనుకబడిన ప్రాంతమైన దేవరకొండ నియోజకవర్గానికి 7 వేల ఇందిరమ్మ ఇండ్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడి మంజూరు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఎస్ఎల్బీసీ సొరంగ మార్గం ద్వారా సాధ్యమైన మేరకు కేవలం మూడు సంవత్సరాలలోగా తాగు, సాగునీరు అందించడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. అదేవిధంగా డిండి ప్రాజెక్టు ఎత్తిపోతల పథకం కింద తాగు, సాగునీరు అందించడానికి నిధులు మంజూరు చేయించనున్నట్లు ఆయన తెలిపారు. హైదరాబాదు నుంచి నాగార్జునసాగర్ వరకు నాలుగు లైన్ల రోడ్డు వేయించడానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధితో పని చేస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికే తాము నాలుగు గ్యారెంటీలను అమలు చేసినట్లు ఆయన తెలిపారు. దేవాలయాల అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనంజయ్య ఆధ్వర్యంలో మంత్రి, ఎమ్మెల్యేలను శాలువాలతో ఘనంగా సత్కరించి, బాబా చిత్రపటాన్ని అందజేశారు.అనంతరం ఆయన స్థానిక హెచ్పి పెట్రోల్ బంక్ నుండి గడియ గౌరారం గేటు వరకు నాలుగు కోట్ల రూపాయలతో నిర్మించనున్న రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనులకు గాను స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్‌తో కలిసి శంకుస్థాపన చేశారు.



చింతపల్లి ఎక్స్ రోడ్ నుంచి గ్రామంలోకి రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ కోసం నిధులు మంజూరు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ మాట్లాడుతూ తన నియోజకవర్గంలో మంత్రి పర్యటించడం నియోజక వర్గ ప్రజలకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. మంత్రి ఆశీస్సులతో నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. రానున్న పార్లమెంటు ఎన్నికలలో కుందూరు రఘువీర్ రెడ్డిని సుమారు 5 లక్షల మెజార్టీతో గెలిపించడానికి నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులు, సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. స్థానిక సాయిబాబా ఆలయ అభివృద్ధి కోసం తన వంతు సహకారం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, అడిషనల్ కలెక్టర్ జె శ్రీనివాస్, ఆర్డిఓ శ్రీరాములు, ఆర్ అండ్ బి. ఎస్ ఇ. రాజేశ్వర్ రెడ్డి, డి ఇ ఇ. రాజన్ గౌడ్ , ఏఇ ఇ. సతీష్, తాసిల్దార్ విజయకుమార్ ఎంపీడీవో సుజాత సిడిపిఓ లావణ్య కుమారి, ఎంపీటీసీ సభ్యురాలు చెట్టిపల్లి కిష్టమ్మ రాములు, పిఎసిఎస్ చైర్మన్లు లింగంపల్లి వెంకటయ్య, జాల నరసింహారెడ్డి, వైస్ ఎంపీపీ యాచారం యాదవ్ గౌడ్, చందంపేట ఎంపీపీ పార్వతమ్మ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి,కొండూరు పవన్ కుమార్ , వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లపల్లి నరసింహారెడ్డి, ఎరుకల వెంకటయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జునస్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



**కేసముద్రం, మార్చి 10 (నినాదం న్యూస్)**
కేసముద్రం మండలం దన్నసరి గ్రామంలో జరిగిన మల్లికార్జున స్వామి దేవాలయ మహోత్సవలలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు..అనంతరం గ్రామంలోని రేకుల తండా లో భారాస నాయకులు బానొత్ శ్రీన కుమార్తె బానొత్ నిఖిత మృతి చెందగా విషయం తెలుసుకొని ఇంటికి వెళ్ళి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన...మహబూబాబాద్ మాజీ శాసన సభ్యులు బానొత్ శంకర్ నాయక్ జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, కముటం శ్రీనివాస్,రవీందర్ రెడ్డి, హరీష్ నాయక్, రమేష్, మహేష్, రాజు, ప్రకాష్, నరేష్, ప్రభాకర్,భీమా, తరుణ్, భారాస నాయకులు మరియు తదితరులు ఉన్నారు.

## పరకాలలో సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

**పరకాల, మార్చి 10 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఎన్నికల సమయంలో ఆర్టీసీ ఉద్యోగులకు ఇచ్చిన హామీ పిఆర్సి 21 శాతం పెంచుతూ సీఎం రేవంత్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి మరియు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి చిత్రపటాలకు పరకాల ఆర్టీసీ డిపో ముందు పరకాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి నడి కూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ ఉద్యోగులతో కలసి పాలాభిషేకం చేయడం జరిగింది. అనంతరం పరకాల పట్టణ కేంద్రంలో బాణాసంచా కాల్చితూ స్వీట్లు పంపిణీ చేసుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు మూడు నెలల లోనే నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని ఆర్టీసీ కార్మికుల కుటుంబాలలో వెలుగు నింపిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి ఎంపిటిసి శ్రీలత మల్లారెడ్డి. జిల్లా డిసిసి చేనేత సెల్ అధ్యక్షులు దాసరి బిక్షపతి. మాజీ సర్పంచ్ ఈనగాల రమేష్. పరకాల ఎస్సీ సెల్ అధ్యక్షులు



బొమ్మ కంటి చంద్రమౌళి. పరకాల పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు. పరకాల పట్టణ యూత్ అధ్యక్షులు మచ్చ సుమన్ .కాంగ్రెస్ సీనియర్ నాయకులు గూడెల్లి సదన్ కుమార్ .లక్కం వసంత శంకర్. చందుపట్ల రాజిరెడ్డి. మాచవేన రాజు. బొచ్చు అనంత్. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఆర్టీసీ అధికారులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శంకుస్థాపనలకు మంత్రులతో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు




**వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 10 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు శంకుస్థాపనలకు, ప్రారంభోత్సవాలకు విచ్చేసిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మంత్రులు కొండా సురేఖ, ధనసరి సీతక్క, సహచర శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, మురళి నాయక్, తో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట శాసనసభ్యులు,మాజి ఐపిఎస్ అధికారి కె ఆర్ నాగరాజు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నతమైన జీవిత విలువలను అలవర్చుకోవాలి

- పూర్వ ప్రధానోపాధ్యాయుడు స్వరాజ్ బాబు
- ఘనంగా అ'పూర్వ' విద్యార్థుల సమ్మేళనం

**కేసముద్రం మార్చి 10 (నినాదం న్యూస్)**
ప్రతి ఒక్కరూ పాజిటివ్ దృక్పథంతో మెలగాలని, అది జీవితంలో ఉన్నత స్థానానికి తీసుకువెళుతుందని నాటి ప్రధానోపాధ్యాయుడు స్వరాజ్ బాబు అన్నారు. స్థానిక రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆదివారం జెడ్పీ హైస్కూల్ 2002-03 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి పాఠశాల పూర్వ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు స్వరాజ్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పాజిటివ్ దృక్పథంతో మెలగాలని, అది జీవితంలో ఉన్నత స్థానానికి తీసుకువెళుతుందని, ఉన్నతమైన జీవిత విలువలను అలవర్చుకోవాలని అన్నారు. అనంతరం పూర్వ హెచ్ఎంతో పాటు ఆ బ్యాచ్‌కు బోధించిన ఉపాధ్యాయులు ఉపేందర్ రెడ్డి, రమేష్ రెడ్డి, నమ్మాళ్ వార్, రాజవీరు, లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, దుర్గాప్రసాద్, అజిజ్ ఖాన్, మురళీకృష్ణ, సాయిలు,



కళ్యాణి, బండారు మధు, రిటైర్డ్ అటెండర్ మదార్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో 2002-03 పదవ తరగతి పూర్వ విద్యార్థులు నద్దునూరి అశోక్ స్టాలిన్, మిట్టగడుపుల మహేందర్, చిట్ల సంపత్, లింగాల నేతాజి, ముదిగిరి సాంబయ్య, భూక్య బాలు, గొట్టం లవన్, బోడ బాలరాజు, భూక్య వాల్య, జయ, ముల్క జ్యోతి, పాల్గొన్నారు.


## బీజేపీ జిల్లా కార్యదర్శిగా చిలివేరు దుర్గయ్య



**చౌటుప్పల్, మార్చి 10 (నినాదం న్యూస్)**
నల్గొండ జిల్లా నూతన కార్యవర్గంలో జిల్లా బీజేపీ కార్యదర్శిగా గట్టుప్పల్ మండలంకు చెందిన చిలివేరు దుర్గయ్య ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దుర్గయ్య మాట్లాడుతూ పార్టీ అభివృద్ధి కోసం తన వంతు భాద్యత నిర్వహిస్తాను అని తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డికి,రాష్ట్ర, జిల్లా,మండల నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

## మహోన్నత వ్యక్తి సావిత్రిబాయి పూలే

**తొర్రూరు, మార్చి 10 (నినాదం న్యూస్)**
తన జీవితమంతా బహుజనుల కష్టాలు తీర్చేందుకే తన భర్త జ్యోతిరావు పూలే సహకారంతో తన జీవితమంతా పోరాడిన మహనీయురాలు సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డొనుక దర్గయ్య అన్నారు. ఆదివారం స్థానిక డివిజన్ కేంద్రంలోని సావిత్రిబాయి పూలే విగ్రహానికి కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దర్గయ్య మాట్లాడుతూ ఆధునిక విద్య ద్వారానే స్త్రీ సాధికారత లభిస్తుందని, 1948 సంవత్సరంలో భర్త జ్యోతిరావు పూలే తో కలిసి క్రింది స్థాయి కులాల బాలికల కోసం పూణేలో బాలికల పాఠశాలను ప్రారంభించి తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా విద్యను నేర్పి మహిళా అభ్యున్నతికి తొలి అడుగు వేశారని కొనియాడారు. కుల వ్యవస్థకు పితృస్వామ్యానికి వ్యతిరేకంగా పోరాడుతూ సకల హక్కుల కోసం సామాజిక బాధ్యతగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటం చేసిన ధీరశాలి అని గుర్తు చేశారు. ప్రతి మహిళ సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని వారి



ఆశయాలను కొనసాగించడమే కాకుండా తమ హక్కుల సాధనకై ఉద్యమించడానికి వెనుకాడ వద్దని అన్నారు. సావిత్రిబాయి పూలే ఒక మహిళల కోసమే కాకుండా అణగారిన వర్గాల బహుజన ప్రజల హక్కుల కోసం తన జీవితాన్ని ధారపసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కులవృక్ష వ్యతిరేక పోరాట సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తక్షణమే జీపీ కార్యదర్శుల బదిలీలు చేపట్టాలి

- హ్యూమన్ రైట్స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్

**కేసముద్రం, మార్చి 10 (నినాదం న్యూస్)**
గత 10 సంవత్సరాలుగా గత బారాస ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పారదర్శకత జవాబుదారీతనం కలిగిన ప్రజాపాలన ను తెలంగాణరాష్ట్రంలోని నిరుపేదలకు అందించాలనే ఉద్దేశ్యం తో ప్రజల చేత ప్రజాస్వామ్యం లో భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ద్వారా అధికారంలోకి వచ్చిన కాంగ్రేస్ ప్రభుత్వం తక్షణమే తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్యాలయాలల్లో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శుల బదిలీల ప్రక్రియను చేపట్టాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టీస్. సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఆదివారం



కేసముద్రం మండల కేంద్రం లో పత్రిక ప్రకటన విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ 04 సంవత్సరాల ప్రోహేబెషనరీ పీరియడ్ ముగిసి రెగ్యులరైజ్ కాబడిన పంచాయతీ కార్యదర్శులను పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం బదిలీలు చేయాలని.అదేవిధంగా ప్రోహేబెషనరీ కాలాన్ని వారి సర్వీస్ బుక్ లల్లో పరిగణలోకి తీసుకోవాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా అమలు చేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకువెళ్ళాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారులదే అని అన్నారు. కానీ ఈ భాధ్యతను కొందరు అధికారులు విస్మరించడం పట్ల ప్రభుత్వం కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కోరారు.అంతేకాకుండా "పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం పంచాయతీ కార్యదర్శులు స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండాలి" అనే నిబంధన వున్నా కూడా జిల్లాలో 90శాతం మంది వారి విధులు నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్యాలయాలకు షటిల్ సర్వీస్ లు చేస్తూ సమయపాలన పాటించకపోవడం ఇదంతా బహిరంగానే జరుగుతున్నా కూడా డీపీఓ.డీఎల్పీఓ. ఎంపీఓ.ఎంపీడీవో. ప్రత్యేకాధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో? ఒక్కసారి జిల్లా కలెక్టర్ ఆలోచించాలని ఆయన డిమాండ్ చేశారు.

## తండాలో తాగునీటి గోస

- ఇంటికి చేరని మిషన్ భగీరథ నీళ్ళు
- పట్టించుకోని ప్రభుత్వ అధికారులు
- నీటి సమస్యను పరిష్కరించాలని ప్రజాప్రతినిధులను వేడుకుంటున్న గ్రామస్తులు
- మాజీ సర్పంచ్ గుగులోత్ రాంలాల్ నాయక్



**డోర్నకల్, మార్చి 10 (నినాదం న్యూస్)**
గత నెల రోజుల నుండి మహబూబాద్ జిల్లా కురవి మండలం లింగ్యా తండా గ్రామ పంచాయతీలో మిషన్ భగీరథ నీళ్ల రాక తండా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ సర్పంచ్ గుగులోత్ రాంలాల్ నాయక్ అన్నారు.గత ప్రభుత్వ పాలనలో ఆరు సంవత్సరాల నుండి ఏ రోజు కూడా తండా ప్రజలు నీటి కోసం ఇబ్బంది పడలేదని అధికారులు కూడా సమన్వయంతో పని చేసి నీళ్లను అందజేశారు.కానీ ప్రభుత్వం మారిన తర్వాత పాలకులు మారారే తప్ప ప్రభుత్వ అధికారులు మారలేదు.కానీ తండాలో నీటి కష్టాలు ఏర్పడ్డాయన్నారు.లింగ్యా తండ గ్రామపంచాయతీలో రాష్ట్రస్థాయి ప్రజా ప్రతినిధులు ఉన్నా కూడా తండలో నీళ్లు రాక ప్రజలు పడుతున్న కష్టాల గురించి మాట్లాడే నాయకుడు లేరన్నారు.డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే నీటి సమస్యను త్వరగా పరిష్కరించాలని,అలాగే ప్రభుత్వ అధికారులు స్పందించకుంటే 24 గంటల్లో గ్రామపంచాయతీలో ఉన్న 1100 మంది ప్రజలతో కురవి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా చేస్తామని తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్‌లో చేరిక



**వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 10 (నినాదం న్యూస్)**
హైదరాబాద్ నాంపల్లి గాంధీభవన్ డిసిసిబి బ్యాంక్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు ఆధ్వర్యంలో వర్ధన్నపేట టౌన్ ప్రాంతానికి చెందిన సుమారు 100 మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులను వర్ధన్నపేట శాసనసభ్యులు,మాజి ఐపిఎస్ అధికారి కె ఆర్ నాగరాజు సమక్షంలో వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దీపా దాస్ మున్షీశా.

**కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు**

ఇల్లంద వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కమ్మగోని స్వామి రాయుడు, ఆత్మ చైర్మన్ యాకుబ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ సముద్రాల మధు, మార్కెట్ డైరెక్టర్ రాజు, జోగుల జోసెఫ్, సురేష్ రెడ్డి పార్టీలో చేరినవారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ ఆంగోతు అరుణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ కమ్మగొని ప్రభాకర్ గౌడ్, కృష్ణారెడ్డి గడ్డం శివరాం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


## పరకాలలో సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు..



**పరకాల, మార్చి 10 (నినాదం న్యూస్)**
పరకాల పట్టణ కేంద్రంలో బిఆర్ఎస్ పరకాల పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి ఆధ్వర్యంలో భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 127 వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం చేయడం జరిగింది. పలువురు మహిళా నాయకులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్త్రీల విద్యాభివృద్ధి మరియు స్త్రీల హక్కుల కోసం నిత్యం కృషి చేసిన తొలి తరం మహిళా ఉద్యమకారిణిగానూ భారతదేశం మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి అని అభివర్ణించారు. మహిళలు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని సమాజంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ బిఆర్ఎస్ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి సాంబరాజు జ్యోతి. టిఆర్ఎస్ మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు

**డోర్నకల్, మార్చి 10 (నినాదం న్యూస్)**



మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహం ముందు మరిపెడ మండల బీజేవైఎం టౌన్ అధ్యక్షులు బానోత్ సురేష్ ఆధ్వరంలో సావిత్రిబాయి పూలే వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు.బిజెపి మానుకోట జిల్లా ఉపాధ్యక్షులు బుల్లెట్ కృష్ణ నాయక్ పాల్గొని మాట్లాడుతూ మహిళా సాధికారిక,విద్య కోసం వారు వినలేని కృషి చేశారని వారి అడుగుజాడలో మనం నడవాలని వారి లక్ష్యం కోసం పాటుపడాలన్నారు.సావిత్రిబాయి పూలే చేసిన త్యాగం వల్లనే ఈరోజు కాలంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుండి రాణిస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా నాయకురాలు భూక్యా కాంతమ్మ,బిజెపి టౌన్ అధ్యక్షులు భూక్యా లింగం నాయక్,ప్రధాన కార్యదర్శి హుస్సేన్,ఓబీసీ మోర్చా అధ్యక్షులు పులి శ్రీను,బూత్ అధ్యక్షులు వెంకటేష్,సాగర్,పండు,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటికి..తప్పని కష్టాలు..



**కోదాడ, మార్చి 10 (నినాదం న్యూస్)**
గ్రామాలలో త్రాగునీటి కష్టాలతో ప్రజలు అల్లాడుతున్నారు. భూగర్భ జలాలు అడుగంటడంతో, గ్రామపంచాయతీ బోర్లు పూర్తిస్థాయిలో నీరు ఇంకిపోయి ఎండిపోతున్నాయి. దీంతో ప్రజలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ఏ గ్రామంలో చూసినా ఖాళీ బిందెలతో మహిళలు రోడ్ల ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడింది. అనంతగిరి మండలం వాయిల సింగారం గ్రామంలో కూడా నీటి సమస్య తారస్థాయికి చెందింది. ముదిరాజ్ కాలనీలో నీరు రాకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఏటువంటి గత్యంతరం లేని పరిస్థితులలో వారే ప్రత్యేకంగా నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కనీసం గ్రామపంచాయతీ పరిధిలోని వాటర్ ట్యాంకర్ ద్వారా నీటిని అందించాలని, దాహార్తిని తీర్చాలని ముదిరాజ్ కాలనీవాసులు కోరుతున్నారు.

## సంఘ సంస్కర్త సామాజిక కార్యకర్త సావిత్రిబాయి పూలే దేశానికే ఆదర్శం



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 10 (నినాదం న్యూస్)**
భారతదేశంలోని మొట్టమొదటి ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త, సామాజిక కార్యకర్తగా సావిత్రిబాయి పూలే దేశానికి ఆదర్శమని అన్నారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం సావిత్రిబాయి పూలే 127 వ వర్ధంతి నగరంలోని సిపిఐ పార్టీ జిల్లా కార్యాలయంలో సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ ఆ కాలంలో అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేసి బడుగు, బలహీన వర్గాల కోసం ఆమె.చేసిన కృషి ఎంతో ఉందన్నారు. ఆనాటి కాలంలో మహిళలకు చదువుకు దూరం చేసే ఆలోచనలకు వ్యతిరేకంగా ఆమె పోరాటం చేసి దాంతోపాటు మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్య పరుస్తూ అంటరానితనానికి వ్యతిరేకంగా, సతి సహగమనం వ్యతిరేకంగా పనిచేసే ప్రజలను చైతన్య పరుస్తూ ఆదర్శప్రాయంగా నిలిచిందన్నారు. ఇప్పుడు ఉన్న సమాజంలో విద్యార్థులు, యువకులు, మేధావులు ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సావిత్రిబాయి పూలే ఆశయాల కోసం పనిచేస్తేనే ఆమెకు మనం నివాళులర్పించినట్టుగా అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నిజామాబాద్ జిల్లా కార్యదర్శి ఓమయ్య, ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంజలి రఘురాం ఏఐఎస్ఎఫ్ నగర్ నాయకులు పవన్ కళ్యాణ్, సాయి, నవీన్, నితిన్, రమేష్ ,తేజు పాల్గొన్నారు.

## గ్రామాలలో నీటి సమస్యను పరిష్కరిస్తాం

- మండలవ్యాప్తంగా పలు గ్రామాలలో బోర్లు మంజూరు
- ఎమ్మెల్యే మంత్రి ఆదేశాలతో ప్రతి గ్రామంలో నీటి సమస్యను పరిష్కారం...



**కోదాడ, మార్చి 10 (నినాదం న్యూస్)**
అనంతగిరి మండల వ్యాప్తంగా గ్రామాలలో ఎటువంటి నీటి సమస్యలు లేకుండా తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాలతో ప్రతి గ్రామంలో మినరల్ డెవలప్మెంట్ ఫండ్ నుండి బోర్లు వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అనంతగిరి ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాలమేరకుపాలవరం, చనుపల్లి,అనంతగిరి, లకారం,శాంతినగర్, ఖానాపురం. (అజ్మీరా తండా), మొగలాయికోట, గ్రామాలలో బోరు పాయింట్లు జియాలజిస్ట్ యాదగిరిరెడ్డి, మిషన్ భగీరథ ఏఈ నాగరాజు,తో కలిసి కేవలం వారం రోజుల లోపే పూర్తిస్థాయిలో బోర్లు వేస్తామని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో...ఎంపీటీసీలు,కోదాడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునుకుల గోపాల్ రెడ్డి,బుర్రా పుల్లారెడ్డి,బుర్రా నరసింహారెడ్డి,నాగుల్ మీరా,పలువురు నాయకులు,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ పరివర్తన కోసం వ్యక్తి పరివర్తన కోసం ఆర్ఎస్ఎస్

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 10 (నినాదం న్యూస్)**
సమాజ పరివర్తన కోసం, వ్యక్తి పరివర్తన కోసం ఆర్ఎస్ఎస్ పని చేస్తుందని దీనిలో అందరినీ భాగస్వాములను చేద్దామని మన మాతృభూమి వైభవానికి కృషి చేద్దామని ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత సహ భౌతిక ప్రముఖ శివకుమార్ జి పిలుపునిచ్చారు. నిజామాబాద్ గిరిరాజ కళాశాల మైదానంలో ఆదివారం ఉదయం ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన శాఖ సంగమం కన్నుల పండుగగా జరిగింది.ఈ కార్యక్రమంలో నగరంలోని 36 బస్తీలకు చెందిన స్వయం సేవకులు పాల్గొన్నారు. సుమారు 1000 మంది పాల్గొన్న ఈ శాఖ సంగమం అద్భుతంగా సాగింది. ఒకేసారి 65 కాషాయ ధ్వజాలను ఎగురవేయడం చూపరులకు కనులవిందుగా తోచింది. అనంతరం గోష్వాదకులు బ్యాండ్ వాదనతో స్వరజరి వినిపించారు. స్వయంసేవకుల దండ విన్యాసాలు పతసంచలనం యోగాసనాలు ఆటలు తదితరాలు చూపరులను ఆకట్టుకున్నాయి.. అనంతరం ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత సహ బౌద్ధిక్ ప్రముఖ నర్రా వెంకట శివ కుమార్ గారు మాట్లాడుతూ%ా%.నేడు నగరంలో 50 బస్తీలకు గాను 32 బస్తీల్లో 36 శాఖలు నడుస్తున్నాయి. రాబోయే సంవత్సరం 50బస్తీల్లో విస్తరించబోతున్నాం. సంఘం ఈదేశంలో ఒకతపస్సు కొన సాగిస్తున్నది... ఈ రోజు సమాజంలో మార్పుకు సంఘటిత మార్గంతప్ప మరోమార్గంలేదు. ఇది ఈ యుగ ఆవశ్యకత. త్రేతాయాం మంత్రిశక్తిశ్చ-జ్ఞానసక్తి కృ తయగే ,ద్వాపర యుగే యుద్ధ శక్తిమ్-సంఘే శక్తి కలోయుగే... -కలియుగాన సంఘటిత శక్తే ప్రభావ వంతమైన శక్తి. కావున ఆశక్తి సాధన శాఖలో చేస్తాం ... ఇది ఈశ్వరీయకార్యం. అంటే భగవంతుని కార్యం భగవంతుడు ఆరెస్సెస్ సంఘ రూపంలో కనిపిస్తున్నాడు అని కంచి శంకరాచార్య చెప్పారు. వ్యక్తి పరివర్తన కోసం నిత్య శాఖ, వ్యవస్థా పరివర్తన కోసం వివిధక్షేత్రాలు, విద్యార్థి దశలో ఎబివిపి, కార్మిక రంగంలో బియంఎస్, కర్షక రంగంలో బికేఎస్ ఇలా 40కి పైగా వివిధ రంగాల్లో ఆరెస్సెస్ పని చేస్తున్నది అన్నారు. కుటుంబంలో ఏకత కోసం కుటుంబ ప్రబోధన్, పర్యావరణ పరిరక్షణ కోసం ఒక ఆయామం, స్వదేశీ జీవన విధాన నిర్ణయం, గోవులను పరిరక్షించడం, కులాలకతీతంగా సామాజిక సమరసత సాధించడం, వ్యక్తియొక్క గుణగణాలలో మార్పే లక్ష్యంగా ఆరెస్సెస్ పని చేస్తున్నది అన్నారు.శ్రేష్ఠ సమాజ నిర్మాణానికి 99సంవత్సరాల తపస్సు ఈ శాఖ, ఇది సమాజ పరివర్తన కోసం. వ్యక్తి పరివర్తన కోసం. దీన్లో అందరినీ



భాగస్వాములను చేద్దాం. మన మాతృభూమి వైభవానికి కృషి చేద్దాం అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నగర సంఘచాలక్ తిరుక్కోవల్లూరు శ్రీనివాస్ అధ్యక్షత వహించగా, నగర కార్యవాహ అర్గుల సత్యం, విభాగ కార్యవాహ దిగంబర్ జి, స్థానిక ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## ఈ ఏడాది డిగ్రీ కళాశాలల పరిస్థితి ఏమిటో..?

- ఏటేటా తగ్గుతున్న డిగ్రీ అడ్మిషన్లు..
- కళాశాలల అభివృద్ధిపై సమీక్ష చేయని ప్రభుత్వం
- సీఎం రేవంత్ రెడ్డి చొరవ చూపుతేనే కాలేజీలు బతికే పరిస్థితి

**కోదాడ టౌన్, మార్చి 10 (నినాదం న్యూస్)**
ఈ ఏడాది డిగ్రీ కళాశాలల పరిస్థితి ఏమిటో తెలియక యాజమాన్యాలు ఆందోళన చెందుతున్నాయి.ఇక ప్రభుత్వ డిగ్రీ కాలేజీల పరిస్థితి అంతంత మాత్రమే! గత ప్రభుత్వంలో డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు నిండక చాలా కాలేజీలు మూతబడినాయి. మూతబడిన కాలేజీల గురించి లెక్కలు చెప్పినాయికానీ సమస్యను పరిష్కరించినట్లు దాఖలాలు లేవు. అప్పట్లో యాజమాన్యాలు గగ్గోలు పెట్టిన పట్టించుకున్న నాథుడే లేడు! ప్రతి ఏడాది అడ్మిషన్లు తగ్గుదలపై గణాంకాలతో ప్రభుత్వానికి అందించిన చర్యలు చేపట్టలేదు! డిగ్రీ కాలేజీల అభివృద్ధి కన్నా వేరొక కోర్సుల కాలేజీల పైనే దృష్టి సారించినట్లు ఒక ఆరోపణ ఉంది. దాని పర్యవశనమే నేడు సాంప్రదాయ డిగ్రీ కోర్సులు కనుమరుగయ్యే పరిస్థితి కనబడుతుంది.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడంతో మళ్లీ ఆశలు చిగురిస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ చూపి కాలేజీల సమస్యలను పరిష్కరిస్తారని ఆశతో ఎదురు చూస్తున్నాయి. అయినప్పటికీ డిగ్రీ అడ్మిషన్లు పెరగడానికి చేపట్టవలసిన అంశాలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కార దిశగా ప్రయత్నాలు చేస్తున్నట్లు కనబడటం లేదు. క్షేత్రస్థాయిలో డిగ్రీ కాలేజీలు బలహీన పడటానికి కారణాలు తెలిసినప్పటికీ అధికారులు సరైన నివేదిక ప్రభుత్వానికి అందించడం లేదని ఒక విమర్శ ఉంది. దోస్త్ ఆన్లైన్ రద్దు, సెమిస్టర్ విధానం, ఫీజు రియంబర్స్మెంట్ వీటిపై తక్షణమే సమీక్ష చేయాలి,రాష్ట్ర ప్రభుత్వం వివిధ యూనివర్సిటీల పెద్దలను,, డిగ్రీ మేనేజ్మెంట్ అసోసియేషన్, విద్యార్థి సంఘ నాయకులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ ఏడాదైనా అడ్మిషన్లు పెరిగే విధంగా నిర్ణయాలు చేయాలి. లేదంటే రానున్న రోజులలో డిగ్రీ కాలేజీల గురించి మర్చిపోవాల్సి వస్తుంది.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు

- ఎస్సై శ్రావణ్ కుమార్



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి 10 (నినాదం న్యూస్)**
మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ శ్రావణ్ కుమార్ హెచ్చరించారు. చిట్యాల మండల కేంద్రంలో ఎస్ఐ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో వాహనాలను ముమ్మరంగా తనిఖీ చేపట్టారు. వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలు పరిశీలించారు. ఇన్సురెన్సులతోపాటు ప్రతి వాహనదారుడు లైసెన్సులు కలిగి ఉండాలని అన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను తీసుకువెళ్లకూడదని సూచించారు. తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బంజారాలపై ఎంపి అరవింద్‌కు కపట ప్రేమ

- కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు కేతావత్ యాదగిరి



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 10 (నినాదం న్యూస్)**
పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలోనే ఎంపీ అరవింద్ బంజారాలపై కపట ప్రేమ ప్రదర్శిస్తున్నారని నిజామాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ సెల్ అధ్యక్షులు యాదగిరి విమర్శించారు. ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మ్లాడుతూ బిజెపి పార్టీ ఏనాడు బంజారాల అభివృద్ధి పట్ల గౌరవం చూపలేదని విమర్శించారు. ఎంపీ అరవింద్ ఐదేళ్ల తన అధికార హయాంలో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఉన్న తండాలలో ఏమి అభివృద్ధి చేశారని, అరవిందుకు చిత్తశుద్ధి ఉంటే తండాలలో పూర్తి అభివృద్ధి చేయాలని ఆయన అన్నారు. శనివారం బిజెపి పార్టీ అరవింద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సంతు సేవాలాల్ రామ్ రాజ్ సమావేశంలో కేవలం తన రాజకీయ లబ్ధి కోసమే ఈ సమావేశం ఏర్పాటు చేశారు తప్ప బంజారాల పట్ల ఎంపీకి ఎలాంటి గౌరవం లేదని విమర్శించారు. సంతు రాంలాల్ మహారాజ్ ధర్మం భక్తి పట్ల బంజారాలకు ఆదేశించారు తప్ప ఆ మార్గాన్ని ప్రతి ఒక్కరు నడవాలని ఈ సందర్భంగా యాదగిరి తెలిపారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా బంజారాలపట్ల నిర్లక్ష్యం వహించారని ఆయనకు పట్టిన గతే బిజెపికి ఎంపీ అరవింద్ కు పడుతుందని అన్నారు. అనంతరం ముప్పగంగారెడ్డి మాట్లాడుతూ ఎంపీ అరవింద్ చిల్లర రాజకీయాలకు తెరలేపుతున్నారని విమర్శించారు.

## బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**వరంగల్ జిల్లా ప్రతినిధి, మార్చి 10 (నినాదం న్యూస్)**
వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆదివారం హన్మకొండ 31 వ డివిజన్ శాయంపేటలో పలు అభివృద్ధి పనులకు శంకు స్థాపనలు చేసారు. డివిజన్‌లో పలు కాలనీలు తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. సుభాష్ బొమ్మ నుండి గొల్ల వాడ సిసి రోడ్డు నిర్మాణానికి 20 లక్షల నిధులతో అభిరుద్ధి పనులకు శంకు స్థాపన చేయడం జరిగినది. అనంతరం డివిజన్ కు చెందినా పలువురు బిఆర్ఎస్ నాయకులు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో 100 మంది కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వారికీ కాంగ్రెస్ పార్టీ ఖండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## పెండింగ్ స్కాలర్‌షిప్ విడుదల చేయాలి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, మార్చి 10 (నినాదం న్యూస్)**
పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం 100 రోజులు దాటిన విద్యార్థుల రియంబర్స్మెంట్ విడుదల చేయలేదని విమర్శించారు. నేడు కలెక్టరేట్ కార్యాలయం ముందు నిర్వహించేది ధర్నాను విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విష్ణు ,శేఖర్, మహేష్, లక్ష్మణ్, నవీన్ ,గోపి, స్నేహిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం సొరంగమార్గం, డిండి ప్రాజెక్టులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తాం

- రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి..



**నల్గొండ బ్యూరో, మార్చి 10 (నినాదం న్యూస్)**
శ్రీశైలం సొరంగమార్గం డిండి ప్రాజెక్టులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన దేవరకొండ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం దేవరకొండ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలు, కళాశాలలను నిర్మిస్తామని తెలిపారు.డిండి క్రాస్ రోడ్ నుండి మైనంపల్లి వరకు 14 కోట్ల రూపాయలతో రోడ్డు వెడల్పు తో పాటు ,మరో 40 కోట్ల రూపాయలతో రోడ్లు బాగు చేసేందుకు నిధులు మంజూరు చేస్తున్నామన్నారు.నల్గొండ నుండి కొల్లాపూర్ వరకు వయా మల్లేపల్లి, దేవరకొండ ,కల్వకుర్తి, మీదుగా జాతీయ రహదారిగా మార్చాలని కేంద్ర రవాణా శాఖ మంత్రిని, ప్రధానమంత్రిని కోరామని, త్వరలోనే ఈ రోడ్డు ను ప్రారంభిస్తామని తెలిపారు.ఎస్ఎల్బీసీ సొరంగ మార్గానికి డిండి ప్రాజెక్టుకు గత ప్రభుత్వం 3000 కోట్ల రూపాయలు కేటాయించి ఉంటే పాలమూరు, నల్గొండ జిల్లాలకు కరువు ఉండేది కాదన్నారు.ఎన్ని వేల కోట్లైనా సరే శ్రీశైలం సొరంగ మార్గం డిండి ప్రాజెక్టు లను త్వరితగత్తిన పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు.దేవరకొండ నియోజకవర్గం లో ఎమ్మెల్యే కోటా కంటే ఎక్కువగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని చెప్పారు. దేవరకొండతో పాటు, రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల కళాశాలలను నిర్మిస్తామన్నారు. ఈ మీడియా ప్రతినిధుల సమావేశంలో దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి పార్లమెంట్ బీజేపీ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

**భువనగిరి, మార్చి 10 (నినాదం న్యూస్)**
భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశనికి ముఖ్యఅతిథిగా బీజేపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్ విశిష్టా అతిథిగా డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ , గంగిడి మనోహర్ రెడ్డి , రాష్ట్ర జనరల్ సెక్రెటరీ కాసం వెంకటేశ్వర్లు , భువనగిరి పార్లమెంట్ ప్రభారి పానుగంటి పాపారావు పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పార్లమెంట్ కో కన్వీనర్లు, జిల్లా అధ్యక్షులు పాశం బాష్కర్ , నంగాం వర్షిత్ రెడ్డి ,బొక్క నరసింహ రెడ్డి , ఈ సమావేశానికి హాజరైనారు. సత్యకుమార్ ప్రసంగిస్తూ నరేంద్ర మోడీ చేస్తున్నా సంక్షేమ పథకాలు మరియు అయోధ్య భవ్య రామ మందిరం నిర్మాణము, ఆర్టికల్ 370 రద్దు , త్రిపుల్ తలక్ రద్దు, ఇలా చెప్పుకుంటే పోతే చాలా పెద్దా లిస్ట్ ఉంది, ప్రపంచ దేశాలు భారతదేశం వైపూ చూస్తున్నాయి కాబట్టి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపి ఎన్డీఏ కి 400 సీట్లు వస్తాయి కాబట్టి అందులో మన భువనగిరి ఎంపీ సీటు ఉండాలి తెలియజేశారు..భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ప్రసంగిస్తూ. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన దేశాల సరసన భరతదేశాన్ని ప్రపంచ ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దిన యోధుడు భారతదేశాన్ని విశ్వగురు చేయడానికి కంకణం కట్టుకున్న నరేంద్ర మోడీ భువనగిరి సీటును గెలిచి కానుకగా అందించాలని మరియు ప్రపంచ అత్యంత ఆదరణీయన పొందిన దార్శణీకుడు నరేంద్ర మోడీ మరొకమారు నరేంద్ర మోడీ ప్రధాని అయితే భారతదేశాన్ని ప్రపంచ అగ్ర దేశంగా తీర్చిదిద్దుతాడని అన్ని సర్వేలు మరొకరు నరేంద్ర మోడీ ఫిర్ ఏక్ బార్ చార్సో 400 ఫార్ అని చెపుతూ ఈ విస్తృత స్థాయి సమావేశానికి వచ్చిన నాయకులకు కార్యకర్తలకు మార్గనిర్దేశం చేస్తూ మండల కమిటీలు బూత్ కమిటీలు శక్తి కేంద్రాలు ఇంఛార్జిలకు ప్రచార



విధివిధానాలు ఏ విధంగా ముందుకు వెళ్లాలని సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు.

# వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

- మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి
- విహెచ్‌పి జిల్లా మాతృ శక్తి సంయోజకురాలు కొత్తూరు జయశ్రీ
- భవిష్యత్తులో వాసవి వనిత క్లబ్ సేవలు మరింతగా విస్తరిస్తాం
- వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మురికి పూర్ణిమ



**జమ్మికుంట, మార్చి 10 (నినాదం న్యూస్)**
వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని గీతా మందిర్లో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మురికి పూర్ణిమ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి వందలాది మంది మహిళలు హాజరై ఆనందోత్సవాల మధ్య మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ జంధ్యం మాధవి ప్రముఖ డాక్టర్ హేమలత విశ్వహిందూ పరిషత్ సంయోజక్ , ప్రవచన రత్న అవార్డు గ్రహీత కొత్తూరు జయశ్రీ, ఆదర్శ రైతు అవార్డు గ్రహీత చల్ల స్వరూప పాల్గొని మాట్లాడుతూ, స్త్రీ లేనిదే జననం లేదని మనల్ని సృష్టించిన సృష్టికర్త బ్రహ్మ అయితే అతనిని సృష్టించింది కూడా ఒక అమ్మే అని అన్నారు. నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని భవిష్యత్తులో మహిళలు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని వారు అన్నారు. స్త్రీ తను పోషించే ఏ బాధ్యతను అయినా సక్రమంగా నిర్వహిస్తుందని తల్లిగా భార్యగా చెల్లిగా పాత్ర ఏదైనా సంపూర్ణంగా తన బాధ్యతను నిర్వర్తిస్తుందని ఒక కుటుంబాన్ని చక్కదిద్దాలంటే అది ఒక స్త్రీ తోనే సాధ్యమవుతుందని ఈ రోజుల్లో పురుషులతో సమానంగా మహిళలు కూడా తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని దీనిని మనం స్వాగతించాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు గతంలో నిర్వహించారని ఇప్పుడు కూడా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సమాజసేవ సంబంధించిన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉన్నామని భవిష్యత్తులో కూడా క్లబ్ ద్వారా మరిన్ని సేవలు చేస్తూ వాసవి వనిత క్లబ్ సేవలను ముందుకు తీసుకువెళ్లేలా కార్యాచరణ రూపొందిస్తామని క్లబ్ అధ్యక్షురాలు మురికి పూర్ణిమ తెలిపారు. సమాజంలో ఏ సందర్భంలోనైనా తన పాత్ర నిర్వహించడంలో మహిళను మించిన శక్తి మరొకటి లేదని వారు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఈ కార్యక్రమానికి వచ్చిన అతిథులను వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. వాసవి వనిత క్లబ్ ను జమ్మికుంటకు తీసుకువచ్చిన మొట్టమొదటి అధ్యక్షురాలు గర్రెపల్లి అరుణా దేవి వాసవి వనితా క్లబ్ ద్వారా అందించిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాసవి వనితా క్లబ్ అధ్యక్షురాలు మురికి పూర్ణిమ,సభ్యులు,మహిళలు పాల్గొన్నారు.

## గౌతమి హైస్కూల్‌లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



**జమ్మికుంట, మార్చి 10 (నినాదం న్యూస్)**
జమ్మికుంట పట్టణంలోని గౌతమి హైస్కూల్లో ఆదివారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతమి హై స్కూల్ కరస్పాండెంట్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష సాధన కోసం కృషి చేయాలని కోరారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని వారు కోరారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో గౌతమి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కోమల్ రెడ్డి డైరెక్టర్లు ఆకుల శిరీష ఆకుల శ్రీనివాస్ పల్లె రాజు ఇంద్రసేనారెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**వెల్గటూర్, మార్చి 10 (నినాదం న్యూస్)**
మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2007 -08 విద్యా సంవత్సరంలో "పదవ తరగతి" చదువుకున్న విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. చాలా ఏళ్ళ తరువాత కలిసిన విద్యార్థులు గత జ్ఞాపకాలను,పాఠశాల లో చేసిన అల్లర్లను గుర్తు చేసుకున్నారు.భవిష్యత్తులో ఏ సమస్య వచ్చినా ఒకరికొకరం సహాయం గా,తోడుగా ఉందామని తీర్మానించుకున్నారు.రోజంతా ఒకరికొకరు ఆనందంగా ఆడుతూ పాడుతూ గడిపారు.కార్యక్రమంలో పీఈటీ రాజయ్య, ఉపాధ్యాయులు శంకర్ శర్మ,శ్రీనివాస్,నల్లగొండయ్య ,రామ్ చందర్,చంద్రమౌళి,గణేష్,జోగం శ్రీనివాస్,నాగుల రమేష్,షఫీ, ఆండాలు తదితరులు పాల్గొన్నారు.

# కళల పట్ల అవగాహన కలిగి ఉండాలి

- కళకు వన్నె తెచ్చిన అల్ఫోర్స్ మౌక్తికం
- పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం



**కరీంనగర్, మార్చి 10 (నినాదం న్యూస్)**
నేటి పోటి ప్రపంచంలో ప్రతి విద్యార్థికి కళల పట్ల అవహగహన ఉండడమే కాకుండా అందులో పాల్గొనేందుకు ఆసక్తితో ఉండాలని పద్మశ్రీ అవార్డు గ్రహీత చింతకింది మల్లేశం , అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా వి. నరేందర్ రెడ్డి తో కలిసి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్స్ మైదానంలో మౌక్తికం పేరుతో నిర్వహింపబడిన అల్ఫోర్స్ టైనీ టాట్స్ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు చదువుల తల్లి, సరస్వతికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రామాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు కళల పట్ల అవగహానకలిగి ఉండమే కాక కాకుండా వాటిలో పాల్గొనాలని తద్వారా సమాజంలో సముచిత గుర్తింపు లభిస్తుందని చెప్పారు. నేటి ప్రపంచంలో మార్పులు చాలా త్వరగతిన చోటు చేసుకుంటునాయని విటన్నింటిని కూడా దైర్యంగా ఎదురుకొని అగ్రగామి గా ఉండాలని చెప్పారు. నేడు మన భారతదేశంలో ప్రతి అసాధారణ వ్యక్తి నుండి స్పూర్తి తీసుకొని ముందుకు పయనించాలని కోరారు. సాదరణ వృత్తి అయిన చేనేత రంగంలో అనేక లాభాలున్నాయని దేశానికి గొప్ప దిక్సూచి అని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని వారు చెప్పారు. చేనేత రంగం ద్వారా ప్రభుత్వనికి అధిక ఆదాయం సమకుర్చడమే కాకుండా నిరుద్యోగులకు ఎన్నో ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా కొనసాగించడం జరుగుతుందని చెప్పారు. దేశానికి వెన్నుముక అయిన చేనేత కార్మికుల కృషి చాలా అభినందనీయమని చెప్పారు.ప్రపంచంలో జరుగుతున్న పోటీ దృష్టిలో పెట్టుకొని ప్రత్యేకంగా వారికి ఎటువంటి అవకాశం లేకుండా ఉండడం చాలా శోచనీయమని చెప్పారు. మీ పాఠశాలలో నరేందర్ రెడ్డి సారథ్యంలో అందరు కూడా ముందంజలో ఉంటున్నారని విద్యార్థులందరికి కావసిన వనరులను సమకుస్తున్నారని చెప్పారు. వారి కృషి, పట్టుదల విజయపరంపర చాలా అభినందనీయమని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లితండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గౌడ సంఘాల ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఘన సన్మానం



**కరీంనగర్, మార్చి 10 (నినాదం న్యూస్)**
ఆదివారం రోజున కరీంనగర్‌లోని, వి కన్వెన్షన్‌లో గౌడ సంఘాల ఆధ్వర్యంలో పొన్నం ప్రభాకర్ గౌడ్ ని ఘనంగా సన్మానించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాన్ని అడ్డుపెట్టి తెలంగాణ బిల్లు ఆమోదం కోసం కృషి చేసిన వ్యక్తి పొన్నం ప్రభాకర్ అని ఇలాంటి వ్యక్తికి మంత్రిగా అవకాశం రావడం పట్ల ఒక సాధారణ గీత కుటుంబంలో పుట్టి అత్యున్నత స్థాయికి ఎదగడం పట్ల వారు కొనియాడారు. పొన్నం ప్రభాకర్ విద్యార్థి దశ నుండి అనేక పోరాటాలు ఉద్యమాలు చేసి ఎదిగిన వ్యక్తి అని ఉమ్మడి రాష్ట్రంలో మార్ఖెడ్ చైర్మన్ గా పార్లమెంట్ సభ్యునిగా 42 మంది పార్లమెంట్ సభ్యులకు కన్వీనర్ గా వ్యవహరించి అనేక పదవులను అలంకరించి కరీంనగర్లో పాస్ పోర్ట్ కేంద్రకార్యాలయం, ఎఫ్ ఎం రేడియో స్టేషన్, కేంద్రీయ విద్యాలయం రైల్వే లైన్ పునరుద్ధరణ పనులు తిరుపతికి ప్రత్యేక రైలు, కరీంనగర్లో సిటీ బస్సులు తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి ప్రభాకర్ అన్నారు.నేడు తెలంగాణ రాష్ట్రమంత్రిగా ఆర్టీసీని ముందుకు తీసుకెళ్ళుటకు కృషి చేయాలని ఆర్టీసీ కార్మికుల పక్షాన నిలబడతాడని, బీసీల సంక్షేమ పథకాలు ప్రతి పేద బీసీకి అందేందుకు ప్రభాకర్ కుజ్జేస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గోపగోని సారయ్య గౌడ్,సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్ , గౌడ సంఘం నాయకులు బైరు రవి గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, గోపగోని శ్రీకాంత్ గౌడ్ గోపగొని కార్తిక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ కదనభేరికి కదలిరండి

**కరీంనగర్, మార్చి 10 (నినాదం న్యూస్)**
కరీంనగర్ లో ఈనెల 12న నిర్వహించే కరీంనగర్ కదనభేరి కార్యక్రమంలో ప్రజలంతా భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కరీంనగర్ ఎంపీగా బోయినిపల్లి వినోద్ కుమార్ ని గెలిపించాలని బీఆర్ఎస్వీ, బీఆర్ఎస్వై నాయకులు కరీంనగర్ తెలంగాణ చౌక్ లో డప్పు చాటింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ కరీంనగర్ పట్టణ అధ్యక్షుడు చల్ల హరిశంకర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం కోసం 14 ఏళ్ళు సుదీర్ఘ పోరాటం చేసి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ తొలిముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో అభివృద్ధి లో అగ్రగామిగా నిలిపారని పేర్కొన్నారు. రైతుబంధు, రైతుభీమా పథకాలతో పాటు కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి కోటి ఎకరాలకు సాగు నీళ్లు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.కరీంనగర్ అభివృద్ధి కోసం ఐదేళ్లలో బండి సంజయ్ ఎంపీగా గెలిచి నయాపైసా అభివృద్ధి చేయలేదని అన్నారు.ఈ సారి పార్లమెంట్ ఎన్నికల్లో బోయినిపల్లి వినోద్ కుమార్ ఎంపీగా గెలవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏనుగు రవిందర్ రెడ్డి, పొన్నం అనీల్ గౌడ్, జక్కుల నాగరాజు యాదవ్, తిరుపతి నాయక్, శ్రీనాథ్ గౌడ్, ద్వావ మధుసూదన్ రెడ్డి, కేంసారం తిరుపతి, దూలం సంపత్ గౌడ్ ,వెంకట్, హరీష్, పర్శరాం, రవినాయక్, రాజునాయక్, సత్తినేని శ్రీనివాస్, అజయ్ గౌడ్,సాకేత్,మహేందర్,రాజశేఖర్, వేణు, మోహన్, ఓంకార్, సాయికృష్ణ, శ్రీను, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక విశ్వబ్రాహ్మణ సహకార సంఘ నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షులుగా మునిగంటి వెంకటేశ్వర్లు



**జమ్మికుంట, మార్చి 10 (నినాదం న్యూస్)**
ప్రాథమిక విశ్వబ్రాహ్మణ సహకార సంఘ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. జమ్మికుంట పట్టణంలో గాయత్రి బ్యాంకు ఎదురుగా ఉన్న కార్యాలయంలో ఎన్నిక జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సహకార సంఘాల కార్పొరేషన్ లిమిటెడ్ హైదరాబాద్‌కు అనుబంధంగా ప్రాథమిక విశ్వబ్రాహ్మణ సహకార సంఘంలో 15 మంది సభ్యులు కలిసి 1964 చట్ట ప్రకారం సంఘం రిజిస్టర్ చేసుకొని సబ్సిడీ రుణాల కోసం ప్రభుత్వం నుండి ఎదురు చూస్తున్నారు. ఈ విశ్వబ్రాహ్మణ సహకార సంఘానికి ఎన్నికలు జరిగాయి. కరీంనగర్ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థలో రిజిస్ట్రేషన్ చేసుకున్న విరాట్ విశ్వకర్మ ప్రాథమిక విశ్వబ్రాహ్మణ కోపరేటివ్ సొసైటీ లిమిటెడ్ జమ్మికుంట కార్యవర్గం సభ్యుల ఎన్నికలు నిర్వహించడం కోసం రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ..కరీంనగర్ జిల్లా సహకార కార్యాలయం నుండి జూనియర్ ఇన్ స్పెక్టర్ ఎన్నికల అధికారి ఎస్. తిరుమల్ ను నియమించగా, ఆయన ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల కోసం ఏడుగురు నామినేషన్ దాఖలు చేయగా, ఏడుగురు డైరెక్టర్స్ ఎన్నికయ్యారు. అధ్యక్షులుగా మునిగంటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులుగా చెనుమల్ల సంజీవ్ కుమార్, కార్యదర్శిగా కాసుల కిరణ్ కుమార్, డైరెక్టర్స్ గా కటుకోజ్వల సదానందం, కందుకూరి వెంకటేశ్వర్లు, విజయగిరి సురేష్, శ్రీరామోజు రాజేంద్రప్రసాద్ ఎన్నికయ్యారు. వీరికి ఎన్నికల అధికారి ధ్రువీకరణ పత్రాలను ఈ సందర్భంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మ ప్రాథమిక సహకార సంఘాల అభివృద్ధి సంక్షేమ సమైక్య రాష్ట్ర అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు తొవిటి సదానంద చారి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాటూరి విద్యాసాగర్, జిల్లా ఉపాధ్యక్షులు వెలిశాల రమేష్, జిల్లా కోశాధికారి కట్ట వెంకటాచారి, సహయ కార్యదర్శిలు కందుకూరి శ్రీనివాసు, చంద్రగిరి, వేణు పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. అధ్యక్షులు మునిగంటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తన మీద నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన 14 మంది సభ్యులకు తాను అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు శ్రీరామోజు సత్యనారాయణ, దేవరకొండ శ్రీనివాస్, కాసుల భాస్కర్, శ్రీరామోజు సురేష్, కటుకోజ్వల నాగరాజు, గాడి పెల్లి సతీష్ కుమార్, కొదురుపాక హరిప్రసాద్, కందుకూరి శ్రీనివాస్, సహకార సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌కు ఘన స్వాగతం



**కరీంనగర్, మార్చి 10 (నినాదం న్యూస్)**
ఎమ్మెల్సీగా ప్రమాణాస్వీకారం చేసి మొట్ట మొదటిసారిగా కరీంనగర్ కి విచ్చేసిన ఎమ్మెల్సీ ఎన్ఎస్ యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ నర్సింగ రావుకి స్వాగతం పలికిన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ పూలగుచ్చం అందించి, శాలువాతో సత్కరించిన కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్ ఈ సందర్భంగా వెంకట్ ను ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,అంజన్ కుమార్, పద్మాకర్ రెడ్డి,ముఖ్య కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది.

## మంత్రి పొన్నం ఆత్మీయ సమ్మేళనానికి తరలిన గౌడ నాయకులు




**జమ్మికుంట, మార్చి 10 (నినాదం న్యూస్)**
రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కరీంనగర్ లోని వి కన్వెన్షన్ హాల్ లో ఆదివారం జరిగిన గౌడ కులస్థుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ను జమ్మికుంట బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు గౌడ కుల బాంధవుడు దేశిని కోటి శాలువా కప్పి గజామాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దేశిని కోటిని మంత్రి ఆత్మీయంగా దగ్గరికి తీసుకోని గుండెలకు హత్తుకున్నారు.నాటి నుండి ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో గౌడ కుల బాంధవులు తడక శ్రీకాంత్, నేరెళ్ళ మహేందర్ గౌడ్, దేశిని సదానందం, శ్రీపతి నరేష్, పైడిపల్లి ఆనందం, రామ్మూర్తి, బుర్ర సంపత్, పూదరి శివకుమార్ గౌడ్, సదానందం, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో జరిగే కేసీఆర్ సభను విజయవంతం చేయండి

- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మొలుగూరి మొగిలయ్య

**జమ్మికుంట, మార్చి 10 (నినాదం న్యూస్)**



మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఈ నెల 12 మంగళవారం రోజున కరీంనగర్ లో నిర్వహించే కదనబేరి సభను విజయవంతం చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మొలుగూరి మొగిలయ్య ఒక ప్రకటనలో తెలిపారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కరీంనగర్ నియోజకవర్గం నుండి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో ఉంటున్న మాజీ ఎంపీ రాష్ట్ర ప్రణాళిక సంఘం మాజీ ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపాలని నిర్వహించనున్న ఈ సభకు భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. పార్లమెంటులో ప్రశ్నించే గొంతుక కావాలంటే బోయినపల్లి వినోద్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాలు అభివృద్ధి జరగాలంటే బోయినపల్లి వినోద్ కుమార్ ను గెలిపించాలని కోరారు.

## ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌కు ఆత్మీయ సన్మానం



**జమ్మికుంట, మార్చి 10 (నినాదం న్యూస్)**
యువనేత ఎమ్మెల్సీ ఎన్ఎస్యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు. బల్బురు వెంకట్ ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత మొట్టమొదటిసారి కరీంనగర్ పట్టణంలో అతని అభిమానులు కుల సంఘ నాయకులు అందరు కలిసి కరీంనగర్ పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మండపంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి జమ్మికుంట నుండి అతని అభిమానులు భారీగా తరలి వెళ్లి వెంకట్ కు శుభాకాంక్షలు తెలిపి చిరు సన్మానం చేశారు. హుజరాబాద్ నియోజకవర్గానికి చెందిన మైనార్టీ నాయకులు సలీం పాషా ఆధ్వర్యంలో సుమారు 50 మంది జమ్మికుంట నుండి వెళ్లి బల్మూరి వెంకట్ ను సన్మానించినట్లు సలీం తెలిపారు.

# మీ పిల్లలకు స్మార్ట్ ఫోన్ ఇస్తున్నారా

అయితే ఈ తప్పు అస్సలు చేయకండి, ఎందుకంటే!



ఈ జనరేషన్ పిల్లలు అమ్మనాన్న లేకుండా రెండు మూడు గంటలైనా ఉంటున్నారు. కానీ చేతిలో స్మార్ ఫోన్ లేకుండా కనీసం అరగంట ఉండలేకపోతున్నారు. ఉరుకుల పరుగుల జీవితమో, లేక పిల్లలను మానిటరింగ్ చేసే టైమ్ లేకనో..కానీ స్మార్ట్ ఫోన్ కు ఈజీగా అడిక్ట్ అవుతున్నారు. 10 ఏళ్లలోపు పిల్లల్లో స్మార్ట్ ఫోన్ వ్యసనం కళ్లకు హానికరమని డాక్టర్లు తేల్చి మరి చెబుతున్నారు. అయితే డివైజ్ పై ఎక్కువ సమయం గడపడం వల్ల శారీరక ఆరోగ్యం దెబ్బతింటుందని, అనేక ప్రవర్తనా సమస్యలు తలెత్తుతాయని వైద్యులు హెచ్చరించారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) మార్గదర్శకాల ప్రకారం.. ఐదేళ్లలోపు పిల్లలు స్క్రీన్లను చూడటానికి తక్కువ సమయం గడపాలి. పిల్లలు 1 సంవత్సరాల వయస్సు ఉన్నవారికి స్క్రీన్ సమయాన్ని ఐక్యరాజ్యసమితి ఆరోగ్య సంస్థ సిఫారసు చేయనప్పటికీ, 2 సంవత్సరాల వయస్సు ఉన్నవారు గంటకు మించి గడపవద్దు.అయితే ఏడాదిన్నర వయసున్న చిన్నారులకు కూడా వారి తల్లిదండ్రులు స్మార్ట్ ఫోన్లు ఇస్తున్నారని గురుగ్రామ్ లోని మేదాంత మెడిసిటీ పీడియాట్రిక్ కేర్ పీడియాట్రిక్ పల్మనాలజీ, క్రిటికల్ కేర్ పీడియాట్రిక్స్ (పీఐసీయూ) డైరెక్టర్ డాక్టర్ రాజీవ్ ఉత్తమ్ తెలిపారు. డివైస్ లపై ఎక్కువ సమయం గడిపే పిల్లల్లో డయేరియా, జ్వరం, ఇతర ఆరోగ్య సమస్యలు కనిపిస్తాయని వైద్యులు పేర్కొన్నారు. స్మార్ట్ ఫోన్ వాడకం కంటిపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. పిల్లలలో దీర్ఘకాలిక స్మార్ట్ఫోన్ల వాడకం దృష్టి లోపం సమస్య బారిన పడే ప్రమాదాలున్నాయి. ఇదే విషయమై.. ద్వారకాలోని మణిపాల్ హాస్పిటల్ కన్సల్టెంట్ పీడియాట్రిక్స్ డాక్టర్ వికాస్ తనేజా మాట్లాడుతూ, పిల్లలు తమ మొబైల్ ఫోన్లను చాలా దగ్గరగా ఉపయోగించడం వల్ల రేడియేషన్ గురవుతారని వివరించారు."పిల్లలు అధిక కంటి ఒత్తిడిని కలిగి ఉంటారు, ఇది కళ్ళు ఎర్రబడటానికి, అధిక దురదకు దారితీస్తుంది. ఇది తరచుగా రుద్దడం, కళ్ల నుంచి నీరు రావడం దారితీస్తుంది. ఇక కళ్ళలో ఒత్తిడి తలనొప్పికి దారితీస్తుంది. నిద్రకు భంగం కలిగించవచ్చు. మితిమీరిన మొబైల్ ఫోన్ వాడకం కంటి కండరాలపై కూడా ప్రభావం చూపుతుందని తెలిపారు. ఈ నిద్ర కోల్పోవడం చాలా ఆందోళన, నిరాశకు దారితీస్తుంది. సాధారణంగా, అటువంటి పిల్లలు ఒంటరిగా ఉంటారు. అధికంగా చిరాకు పడతారు. మితిమీరిన వినియోగం తరచుగా వాస్తవ ప్రపంచం దూరంగా ఉంటారు.



# అవని

## ఉదయాన్నే ఇలా చేస్తే ఈజీగా బరువు తగ్గొచ్చు ?



నేటి కాలంలో ఊబకాయం సమస్య సర్వసాధారణ సమస్యగా మారింది. దీని ప్రమాదం అన్ని వయసుల వారిలోనూ కనిపిస్తుంది. దీనికి కారణం అనారోగ్యకరమైన జీవనశైలి, ఆహారం..అంతేకాకుండా రోజురోజుకు తగ్గుతున్న శారీరక శ్రమ కూడా స్థూలకాయులుగా మారుస్తుందని వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా పొత్తికడుపు (బెల్లీ ఫ్యాట్) ప్రాంతంలో పేరుకుపోయిన కొవ్వు చాలా మొండిగా పరిగణిస్తారు. దీనర్థం ఏంటంటే.. దాన్ని కరిగించడానికి చాలా కష్టపడాలి. నిజానికి వ్యాయామం లేకుండా శరీరంలో ఏ భాగంలో అయినా.. పేరుకుపోయిన కొవ్వును తొలగించడం కష్టం. అయితే, కొన్ని నివారణ చర్యల సహాయంతో, బరువు తగ్గించే ప్రయాణాన్ని ఖచ్చితంగా సులభతరం చేయవచ్చు. అటువంటి పరిస్థితిలో, కొవ్వును కరిగించడంలో సహాయపడే కొన్ని మార్నింగ్ డ్రింక్స్ గురించి గురించి ఇప్పుడు తెలుసుకోండి..

మెంతి నీరు: నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ ప్రకారం, మెంతి గింజలు పోషకాల శక్తిగా పరిగణిస్తారు. మెంతి గింజలను రాత్రంతా నానబెట్టి, దాని నీటిని రోజూ ఉదయాన్నే తాగడం వల్ల కూడా బరువు తగ్గుతారు. మెంతికూరలో కరిగే ఫైబర్ ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది కాకుండా, మెంతి జీవక్రియను పెంచుతుంది. ఇది వ్యర్థాల నష్టానికి చాలా ముఖ్యమైనదిగా పేర్కొంటున్నారు.

జీలకర్ర నీరు: జీలకర్ర అనేది ఒక మసాలా దినుసు.. ఇది జీర్ణక్రియ ప్రక్రియను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఉదయం పరగడుపున జీలకర్ర కలిపిన గోరువెచ్చని నీటిని తాగడం వల్ల పొట్ట శుభ్రపడి జీర్ణక్రియ వేగవంతం అవుతుంది. ఇది బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది.

మూలికల టీ: హెర్బల్ టీ రుచికరమైనది మాత్రమే కాదు, ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తుంది. ఉదయాన్నే గ్రీన్ టీ, పుదీనా, దాల్చిన చెక్క వంటి హెర్బల్ టీలు తాగడం వల్ల మీ జీవక్రియ పెరుగుతుంది. ఇంకా శరీరంలో పేరుకుపోయిన కొవ్వు వేగంగా తగ్గుతుంది.

పసుపు అల్లం నీరు: అల్లం, పసుపు శోథ నిరోధక లక్షణాలు, జీవక్రియ-పెంచే ప్రభావాలకు ప్రసిద్ధి చెందిన రెండు శక్తివంతమైన సుగంధ ద్రవ్యాలు. అటువంటి పరిస్థితిలో, మీ ఉదయాన్నే ఒక కప్పు అల్లం, పసుపు నీటితో ప్రారంభించడం ద్వారా, మీరు మీ జీవక్రియను పెంచవచ్చు.. ఇంకా బరువు తగ్గడాన్ని సులభతరం చేయవచ్చు.

బ్లాక్ కాఫీ: ప్రచురించబడిన ఒక అధ్యయనం ప్రకారం, బ్లాక్ కాఫీలో కేలరీలు ఉండవు. అలాగే, కెఫీన్ జీవక్రియను కొంచెం వేగవంతం చేయడానికి పనిచేస్తుంది. అటువంటి పరిస్థితిలో, మీరు బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నట్లయితే, బ్లాక్ కాఫీ తీసుకోవడం మీకు సహాయకరంగా ఉంటుంది.

## మధ్యాహ్నం వేళ ఓ గ్లాస్ మజ్జిగ తాగితే ఆ సమస్యలకు చెక్

మజ్జిగ లేదా లస్సీ.. ఇది చాలా రుచికరమైన లేదా ఆరోగ్యకరమైన పానీయం. ఇది సాధారణంగా వేసవిలో చాలా మంది తాగుతారు. అయితే ఇది ఏ సీజన్‌లో అయినా ప్రయోజనకరంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.ముఖ్యంగా మధ్యాహ్న భోజనం తర్వాత కొందరు మజ్జిగ తాగడానికి ఇష్టపడతారు. రోజూ మధ్యాహ్న భోజన సమయంలో మజ్జిగ తాగితే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకోండి..



**మధ్యాహ్నం మజ్జిగ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు...**

పోషకాహార శక్తి పెరుగుదల: మజ్జిగ అనేది పాల పానీయం.. ఇది పుష్కలంగా ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలను కలిగి ఉంటుంది. ఇది మన శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తుంది. మధ్యాహ్నం పూట మజ్జిగ తాగడం వల్ల మీ పోషకాహార శక్తిని పెరిగి.. మీరు తాజాగా, ఉత్సాహంగా ఉంటారు.

**జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది:** మజ్జిగలో జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడే లాక్టోబాసిల్లస్, బిఫిడోబాక్టీరియా వంటి ప్రోబయోటిక్స్ ఉంటాయి. ఈ మంచి బ్యాక్టీరియా మన పేగులోని చెడు బ్యాక్టీరియాను నాశనం చేసి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అటువంటి పరిస్థితిలో, మీరు గ్యాస్, మలబద్ధకం, మంట లాంటి సమస్యల నుంచి మఉపశమనం పొందవచ్చు.


**హైడ్రేట్‌గా ఉంటారు:** మజ్జిగలో అధిక మొత్తంలో నీరు ఉంటుంది. ఇది మన శరీరానికి సరైన హైడ్రేషన్‌ను అందిస్తుంది. మధ్యాహ్నం మజ్జిగ తాగడం వల్ల మీ శరీరంలోని నీటి స్థాయిని నిర్వహించడంతోపాటు వేసవిలో డీహైడ్రేషన్ బారిన పడకుండా కాపాడుతుంది.

**తాజాదనం విశ్రాంతి:** మజ్జిగ తాగిన తర్వాత ప్రశాంతత, తాజాదనం కలుగుతాయి. దాని చల్లని, విశ్రాంతి గుణాలు మీ మనస్సును ఉత్సాహంగా ఉంచుతాయి. మనస్సు ఆరోగ్యంగా ఉన్నప్పుడు మీరు రోజువారీ జీవితంలో సాధారణ కార్యకలాపాలను సంతోషంగా చేయగలుగుతారు.

**విటమిన్లు ఖనిజాలు:** మజ్జిగలో మన శరీరానికి అవసరమైన కాల్షియం, పొటాషియం, విటమిన్ బి వంటి విటమిన్లు, మినరల్స్ సమతుల్యంగా ఉంటాయి. ఈ మూలకాలు మనల్ని ఆరోగ్యంగా బలంగా చేస్తాయి. అంతేకాకుండా వివిధ శారీరక ప్రక్రియలలో సహాయపడతాయి.

# మార్కెట్

## షేర్ మార్కెట్‌లో అధిక రాబడంటూ సరికొత్త మోసం



### కోటి రూపాయలు మోసపోయిన బాధితుడు

పెట్టుబడికి మంచి రాబడి కావాలంలో వివిధ పథకాల్లో పెట్టుబడి పెట్టడం పరిపాటి. ఇందుకు కోసం చాలా మంది చిన్న మొత్తాల పొదుపు మార్గాలను ఆశ్రయిస్తూ ఉంటే కొంత మంది స్టాక్ మార్కెట్‌ను ఆశ్రయిస్తూ ఉంటారు.అయితే మోసగాళ్లు ఇలాంటి వారిని టార్గెట్ చేస్తూ సరికొత్త మోసాలకు తెరలేపుతున్నారు. మహారాష్ట్రలోని నవీ ముంబైకి చెందిన 45 ఏళ్ల వ్యక్తి మంచి రాబడి కోసం షేర్ ట్రేడింగ్‌లోకి ఎర చూపి రూ.1.06 కోట్లు పోగొట్టుకున్నాడు. నవీ ముంబయిలోని తలోజా ప్రాంతంలో ఇంజినీరింగ్ యూనిట్ ఉన్న వ్యక్తిని నిందితులు సంప్రదించి మంచి రాబడికి హామీ ఇస్తూ షేర్ ట్రేడింగ్‌లోకి రప్పించారు. గత రెండు నెలలుగా, ఆ వ్యక్తి ఆన్‌లైన్ మోడ్ ద్వారా రూ.1,06,28,000 వివిధ బ్యాంకు ఖాతాలకు బదిలీ చేశాడు. కానీ అతనికి రిటర్న్‌లు, పెట్టుబడి మొత్తం రాకపోవడంతో అతను పోలీసులను ఆశ్రయించాడని అధికారులు తెలిపారు. అతని ఫిర్యాదు ఆధారంగా ఐపీసీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టంలోని సంబంధిత నిబంధనల ప్రకారం నలుగురిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఇలాంటి మోసాలకు గురికాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలోఓ సారి తెలుసుకుందాం.

స్టాక్ మార్కెట్, ట్రేడింగ్ పద్ధతులు, వివిధ పెట్టుబడి సాధనాల గురించి తెలుసుకోవడానికి సమయాన్ని వెచ్చించాలి. ప్రబలంగా ఉన్న వివిధ రకాల ట్రేడింగ్ స్కామ్‌లు, అవి ఎలా పనిచేస్తాయో అర్థం చేసుకోవాలి.సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఎస్ఈబీఐ)చే గుర్తింపు పొందిన నమోదిత మరియు ప్రసిద్ధ బ్రోకర్‌ను ఎంచుకోవాలి.సెబీ వెబ్‌సైట్‌లో లేదా ఇతర విశ్వసనీయ వనరుల ద్వారా రిజిస్ట్రేషన్ వివరాలను ధృవీకరించుకోవాలి.నమోదుకాని లేదా అనధికారిక ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్‌లకు దూరంగా ఉండాలి. ప్రత్యేకించి తక్కువ రిస్క్‌తో అధిక రాబడిని వాగ్దానం చేసే వాటిపై జాగ్రత్తగా ఉండాలి. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో ఇన్‌పుట్‌లు తీసుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండడం అవసరం.తెలియని మూలాల నుంచి పెట్టుబడి అవకాశాలను ప్రోత్సహించే అయాచిత కాల్స్, ఈ-మెయిల్‌లు లేదా సందేశాల పట్ల జాగ్రత్తగా ఉండాలి.

# పన్ను ఆదా చేసుకోవడానికి ముంచుకొస్తున్న గడువు

ప్రస్తుత రోజుల్లో పన్ను ప్రణాళిక అనేది ప్రత్యేకించి వివిధ మినహాయింపు ఎంపికలు, పెట్టుబడి ఎంపికలతో సంక్లిష్టమైన ప్రక్రియగా మారింది. పన్ను ఆదా చేయడం చాలా కీలకమైనప్పటికీ సరైన నిర్ణయాలు తీసుకోవడం కూడా అంతే ముఖ్యం.ప్రభావవంతమైన ఆదాయపు పన్ను ప్రణాళిక ఆర్థిక నిర్వహణలో కీలకమైన మూలస్తంభంగా నిలుస్తుంది. ప్రధానంగా పన్ను భారాలను తగ్గించడం, పొదుపును పెంచడం లక్ష్యంగా ఉంది. మార్చి 31, 2024 గడువుతో ఆర్థిక సంవత్సరం ఎఫ్‌వై 23-24 ముగింపును సూచిస్తుంది. ప్రస్తుత సమయం పన్ను ఆదా చేసే పెట్టుబడి మార్గాలను పరిశోధించడానికి ఒక ప్రధాన అవకాశాన్ని అందిస్తుంది. తద్వారా పునర్వినియోగపరచదగిన ఆదాయాన్ని పెంచుతుంది.




**మార్చి 31నే గడువు**

భారతదేశ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1వ తేదీ నుంచి వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ వరకూ కొనసాగుతుంది. ఇది అనేక ఇతర దేశాలలో అనుసరించే క్యాలెండర్ సంవత్సరం (జనవరి 1 నుండి డిసెంబర్ 31 వరకు) నుండి భిన్నంగా ఉంటుంది. 2023-2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మీ పన్ను పొదుపు వ్యూహాలను ఖరారు చేయడానికి గడువు మార్చి 31, 2024 అని గుర్తుంచుకోండి. ఏప్రిల్ 1, 2023న కొత్త పన్ను విధానాన్ని ప్రవేశపెట్టడంతో ఆదాయపు పన్ను నిబంధనలు మారాయని గమనించడం చాలా ముఖ్యం. 2023-2024 ఆర్థిక సంవత్సరం నుండి కొత్త పన్ను విధానం ఇప్పుడు డిఫాల్ట్ ఎంపికగా ఉంటుంది. భారతదేశంలో పాత పాలనలో పన్ను ఆదా చేయడానికి వివిధ ఎంపికలు ఉన్నాయి. వీటిని విస్తృతంగా పెట్టుబడులు మరియు తగ్గింపులుగా వర్గీకరించారు.

**పాత పన్ను విధానంలో తగ్గింపులు**

స్టాండర్డ్ డిడక్షన్ అనేది జీతం పొందే వ్యక్తులకు రూ.50,000 (కొత్త పన్ను విధానంలో కూడా అందుబాటులో ఉంటుంది).

సెక్షన్ 80 సీసీడీ (1బీ) ప్రకారం ఎన్‌పీఎస్ ఖాతాలో డిపాజిట్ చేసిన మొత్తానికి రూ.50,000 వరకు అదనపు మినహాయింపు ఉంటుంది.

సెక్షన్ 80 టీటీఏ ప్రకారం ఈ విభాగం ఒక వ్యక్తికి లేదా బ్యాంక్, కో-ఆపరేటివ్ సొసైటీ లేదా పోస్టాఫీసులో పొదుపు ఖాతా నుంచి వచ్చే వడ్డీ ఆదాయంపై గరిష్టంగా రూ.10,000 హెచ్‌యూఎఫ్ కోసం మినహాయింపును అందిస్తుంది.

సెక్షన్ 80 డీ ప్రకారం ఇది ఆరోగ్య బీమా ప్రీమియంపై మినహాయింపును అనుమతిస్తుంది.

సెక్షన్ 80 జీ ప్రకారం అర్హత కలిగిన ట్రస్టులు, స్వచ్ఛంద సంస్థలకు విరాళాలు తగ్గింపులకు అర్హత పొందుతాయి.

సెక్షన్ 80 సీ ప్రకారం మీరు ఈపీఎఫ్, పీపీఎఫ్, ఈఎల్ఎస్ఎస్, జీవిత బీమా ప్రీమియంలు, గృహ రుణ చెల్లింపు, ఎస్ఎస్‌వై, ఎన్ఎస్‌సీ, ఎస్‌సీ ఎస్-ఎస్లలో చేసే పెట్టుబడులపై తగ్గింపులను పొందవచ్చు.


**పన్ను చెల్లింపు విషయంలో జాగ్రత్తలు**

చివరి నిమిషం (మార్చి 31) వరకు పన్ను ప్రణాళికను ఆలస్యం చేయడం చాలా తప్పని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు.

## ఎన్నికల ముందు పెట్రోల్, డీజిల్ ధరలపై ప్రభుత్వం కీలక ప్రకటన చేయనుందా?

ప్రభుత్వం ఇటీవల 6 నెలల్లో రెండోసారి డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల ధరను తగ్గించింది. ఆ తర్వాత డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర 36 నెలల కనిష్టంగా ఉంది.ఇక 30 నెలల తర్వాత రూ.900కి తగ్గింది. ఇలాంటి పరిస్థితుల్లో ఇప్పుడు దేశంలోని సామాన్యులు తక్కువ ధరకే పెట్రోల్, డీజిల్ కోసం ఎదురుచూస్తున్నారు. దేశంలో దాదాపు రెండేళ్లుగా పెట్రోల్, డీజిల్ ధరలు స్తంభించిపోయాయి. ఏప్రిల్ 2022 నుండి చమురు మార్కెటింగ్ కంపెనీల నుండి ఎటువంటి మార్పు లేదు. మే 2022లో పన్నులను తగ్గించడం ద్వారా ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించింది. ఇప్పుడు ఈ విషయంలో పరిస్థితిని స్పష్టం చేసిన ప్రభుత్వం.. ఇప్పుడు ఈ విషయంలో దేశ పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ కీలక ప్రకటన ఒకటి వెలుగులోకి వచ్చింది. చౌకగా లభించే పెట్రోల్, డీజిల్‌పై పెట్రోలియం మంత్రి ఎలాంటి సమాధానం చెప్పారో తెలుసుకుందాం.చమురు మార్కెటింగ్ కంపెనీలకు డీజిల్ విక్రయంపై అండర్ రికవరీ కొనసాగుతోందని మంత్రి హర్‌దీప్ సింగ్ తెలిపారు. పెట్రోలు, డీజిల్ ధరలను తగ్గించే అవకాశంపై అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరల స్థిరత్వం, భౌగోళిక రాజకీయ పరిస్థితులపై ఆధారపడి పెట్రోల్, డీజిల్ ధరల తగ్గింపుపై నిర్ణయం ఉంటుందని చెప్పారు. పశ్చిమాసియా.. ప్రస్తుతం అక్కడ దాడులు కొనసాగుతున్నాయని ఉటంకించారు. దీంతో బీమా, సరుకు రవాణా ధరలు పెరిగాయి. దీని కారణంగా ఇంధన మార్కెట్‌లో అస్థిరత కనిపిస్తోంది. అయితే ఎన్నికలకు ముందు పెట్రోల్, డీజిల్ ధరలను భారీగా తగ్గించే అవకాశాలు ఉన్నాయని సమాచారం.నవంబర్ 2021, మే 2022 లో ఎక్సైజ్ సుంకం తగ్గింపులతో 2021 నుండి కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను రెండుసార్లు తగ్గించిందని ఆయన అన్నారు.

## ఎన్నికల తర్వాత బంగారం ధర రూ.70,000 దాటుతుందా?



ఒకవైపు షేర్ మార్కెట్ లో జోరు కొనసాగుతోంది. మరోవైపు బంగారం కొత్త గరిష్టాలను తాకుతోంది. సాధారణంగా ఇది చాలా అరుదుగా కనిపిస్తుంది. ప్రస్తుతం బిజినెస్ సెషన్‌లోనూ బంగారం ధర రూ.65000 పైన ట్రేడవుతోంది.ఇలాంటి పరిస్థితుల్లో రానున్న రోజుల్లో బంగారం మరింత పెరగవచ్చని భావిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత బంగారం ధర పది గ్రాములకు రూ.70 వేల వరకు పెరగవచ్చని మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం బంగారం ధర పెరగడానికి రెండు ముఖ్యమైన కారణాలు ఉండవచ్చు. ఒక దేశంలో సుస్థిర ప్రభుత్వం, మరో దేశంలో %ఖూ% ఫెడరల్ రిజర్వ్. ఈ రెండు అంశాలు కలిసి బంగారాన్ని కొత్త శిఖరాలకు ఎలా తీసుకెళ్లగలవో చూద్దాం. నిపుణుల అభిప్రాయం ప్రకారం, మే 1న అమెరికన్ బ్యాంక్ వడ్డీ రేట్లలో పెద్ద కోత పెట్టవచ్చు. ఫెడ్ చీఫ్ ప్రసంగంలో దీని సూచన స్పష్టంగా కనిపిస్తుంది.రానున్న రోజుల్లో దేశ జీడీపీ, ద్రవ్యోల్బణం గణాంకాలు మరింత మెరుగ్గా ఉంటాయని దరీబా జ్యువెలర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ తరుణ్ గుప్తా తెలిపారు. దీని ప్రభావం బంగారం ధరపై కనిపిస్తుంది. మరోవైపు అక్షయ తృతీయ కూడా మే నెలలోనే జరగనుంది. ఈ కాలంలో డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. అలాంటప్పుడు బంగారం ధర కూడా పెరుగుతుంది. బంగారం ధర 70 వేల రూపాయల స్థాయికి ఎలా చేరుకుంటుందో తెలుసుకుందాం.

**ఈ సారి 70 వేలు దాటిన బంగారం!**

మే నెలలో బంగారం ధర 70 వేల రూపాయల స్థాయికి చేరుకుంటుంది. అంటే బంగారం ధర ప్రస్తుత స్థాయి నుంచి భారీగానే పెరగవచ్చు. రానున్న మూడు నెలల్లో బంగారం ధర 8 శాతానికి పైగా పెరగడాన్ని మనం చూడవచ్చు. ప్రస్తుతం పది గ్రాముల బంగారం ధర 66270 రూపాయలుగా ఉంది. ప్రస్తుత సంవత్సరంలో బంగారం ధరలో 1.6 శాతం పెరుగుదల కనిపించింది. గత రెండు నెలలుగా ఉండాల్సిన బంగారం ఇంత వరకు కనిపించలేదు.

**కారణం ఏమిటి?**

బంగారం ధర పెరగడానికి ఫెడ్ చేసిన తగ్గింపు అతిపెద్ద కారణం. దీని తేదీని ఫెడ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ ప్రకటించవచ్చు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, జెరోమ్ పావెల్ తన ప్రసంగంలో మే 1న వడ్డీ రేట్ల తగ్గింపు తేదీని ఖరారు చేయవచ్చు. ఈ ట్రిగ్గర్ కారణంగా బంగారం ధర పెరిగింది. ఈ ట్రిగ్గర్ రాబోయే రోజుల్లో కొనసాగవచ్చు. 70,000 రూపాయల స్థాయికి చేరుకోవచ్చు. మే నెలలో బంగారం ధర 70 వేల రూపాయలకు చేరుకునే అవకాశం ఉంది. దేశంలో కొత్త ప్రభుత్వం కూడా ఏర్పడింది. స్థిరంగా ఉంటుందని భావిస్తున్నారు.

# అభివృద్దే నా లక్ష్యం, ప్రజా సంక్షేమమే నా ఎజెండా

- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్







**గోదావరిఖని మార్చి 10 (నినాదం న్యూస్):** గోదావరిఖని ప్రధాన కూడలి చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా ప్రజా సంక్షేమమే ప్రధాన ఎజెండాగా ప్రజాక్షేత్రంలో సుపరిపాలనే లక్ష్యంగా ముందుకు సాగుతున్న రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే కొరతతో సతమతమవుతున్న రామగుండం నియోజకవర్గానికి పెండింగ్లో ఉన్న బకాయిలను రామగుండం కార్పొరేషన్ కు అలాగే నియోజకవర్గానికి ఆయా సంభంధిత %ఎవ% అధికారులతో మాట్లాడి నిధులను రాబట్టిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్లి గారు ఈ,రోజు పలు డివిజన్ల వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు పట్టణ ప్రగతి, డి.ఎం.ఫ్.టి , 15వ ఆర్థిక సంఘం నిధులతో పాటుగా, సిడిపి నిధులతో 6.5 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినారు. అనంతరం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ గారు మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్ తో పాటు నియోజకవర్గానికి పారిశ్రామిక ప్రాంతానికి కర్షక ప్రాంత అభివృద్ధికి కార్యసాధకునిలాగా నిరంతరం శ్రమిస్తూనే ఉంటానని ప్రజా సంక్షేమమే నా ధ్యేయమని ప్రజా అభివృద్ధి నా లక్ష్యమని అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలను అమలు చేస్తున్నామని పేదలకు ఆరోగ్య బీమా 10 లక్షలతో పాటు 500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నా మని అలాగే రేపటినుండి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇంటి పథకం ప్రారంభించబోతున్నామని ఈ సందర్భంగా ప్రజల ఉద్దేశించి మాట్లాడడం జరిగినది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కార్పొరేషన్ మేయర్ తో పాటు రామగుండం కార్పొరేషన్ కమిషనర్ గారు అలాగే ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు కార్యకర్తలు ఆయా విభాగాల అధ్యక్షులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంథని మెగా జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు ఎంపిక పత్రాలను అందజేసిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ



**మంథని, మార్చి 10 (నినాదం న్యూస్):**
ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కల్పన కోసం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలని తెలుపుతూ, జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు ఎంపిక పత్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అందజేశారు.ఆదివారం మంథని నృసింహ శివ కిరణ్ గార్డెన్స్ లో తెలంగాణ స్టేట్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్ (టి.ఎస్.- ఎస్.టి.ఇ.పి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను సందర్శించారు. యువతీ యువకులకు ప్రైవేటు రంగంలో గల ఉన్న ఉపాధి అవకాశాలు తెలియజేస్తూ అర్హులైన వారికి వెంటనే ఉద్యోగం కల్పించే దిశగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మెగా జాబ్ మేళాను జిల్లా యువజన క్రీడ శాఖ అధికారి,జిల్లా ఉపాధి అధికారి ఆధ్వర్యంలో నిర్వహించామని అన్నారు.ఐటి, ఫార్మా, నిర్మాణరంగం, మార్కెటింగ్ మొదలగు వివిధ రంగాలకు చెందిన 65 కంపెనీలు మెగా జాబ్ మేళాలో పాల్గొన్నాయని, కంపెనీలలో గల ఉద్యోగ అవకాశాల ప్రకారం 7వ తరగతి నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ వరకు అర్హత ఉన్న విద్యార్థులకు ఉద్యోగాలు కల్పిస్తున్నామని అన్నారు. మెగా జాబ్ మేళా వినియోగించుకుంటూ యువత ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలను సాధించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మెగా జాబ్ మేళాలో ఏర్పాటు చేసిన కంపెనీల స్టాళ్లను పరిశీలించి ఎంపికైన అభ్యర్థులకు ఎంపిక పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు కాంగ్రెస్ నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభించిన రామగుండం పోలీస్ కమిషనర్



**మంథని మార్చి 10 (నినాదం న్యూస్):**
యువత తమకు అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకుంటూ నైపుణ్యాలను పెంపొందించడంపై దృష్టి సారించాలని, ప్రైవేట్ రంగంలో అనేక ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, వాటిపై దృష్టి సారించాలని పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాసులు అన్నారు.మనం ముందుగా ఇతరులతో కమ్యూనికేట్ చేసేందుకు వీలుగా ఆంగ్ల భాష నేర్చుకోవాలని, దాని తర్వాత నిరంతరం మాట్లాడితే మన కమ్యూనికేషన్ స్కిల్స్ సైతం పెరుగుతాయని, జీవితంలో ముందుగా ఒక ఉద్యోగంలో చేరిన తర్వాత కూడా ఉన్నతస్థాయికి చేరుకునే అవకాశం ఉంటుందని, సమాజంలో మనకు తెలిసిన అనేకమంది గొప్పవారు చిన్న చిన్న ఉద్యోగాలతోనే తమ కెరీర్ ప్రారంభించారని పోలీస్ కమీషనర్ అన్నారు. మొత్తంగా 65 పైగా ప్రైవేటు కంపెనీలచే నిర్వహించిన ఈ జాబ్ మేళాలో మొత్తం 1377 మంది అభ్యర్థులు టి.ఎస్.- ఎస్.టి.ఇ.పి పోర్టల్ నందు తమ పేరును రిజిస్ట్రేషన్ చేసుకోగా, 330 మంది అభ్యర్థులు ఎంపిక అయినట్లు,629 మంది అభ్యర్థులు షార్ట్ లిస్టులో ఉన్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.వై.ఎస్.ఓ- ఎ.సురేష్ ,జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతి రావు, మంథని ఎంపీపీ కొండ శంకర్, రామగిరి ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య,ధ్రువ్ కన్సల్టింగ్ సర్వీసెస్ చైర్మన్ మన్మోహన్,సిబ్బంది, సంబంధిత అధికారులు,నాయకులు, పలు కంపెనీల హెచ్ఆర్ లు, డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిష్ శిరోమణి అవార్డ్ అందుకున్న నాగరాజు



**గోదావరిఖని మార్చి 10 (నినాదం న్యూస్):**
ప్రముఖ జ్యోతిష్ శిరోమణి అవార్డ్ ను గోదావరిఖనికి చెందిన జ్యోతిష్యులు, వాస్తు పండితులు తూడి నాగరాజు అందుకున్నారు. ఎన్ఎస్ లైవ్ అస్ట్రో ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆదివారం హైదరాబాద్ లోని పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో జరిగిన జ్యోతిష్య పురస్కార వేడుక, సెమినార్ లో నాగరాజుకు జ్యోతిష్య ఆచార్యులు జ్యోతిష్య బ్రహ్మశ్రీ డా. నరసింహస్వామి అందజేశారు. భృగు నంది నాడి జ్యోతిష్యం, భృగు నంది నాడి జ్యోతిష్య పద్దతిలో ఖచ్చితమైన ప్రిడిక్షన్ ఇవ్వడంలో ప్రత్యేకమైన ప్రతిభ కనబరిచిన నాగరాజును ఈ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ పురస్కారాల్లో నాగరాజును అవార్డుతో సత్కరించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ సి సాంబశివరావు, ఎస్వీ రమణారావు, మంగళంపల్లి శేషారావు, డాక్టర్ ఎన్ గోపీనాథ్, అరుణ్ మహేష్, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగరాజు అవార్డ్ వరించడం పట్ల స్నేహితులు, అభిమానులు బొల్లం మధుబాబు,గడ్డం సది కె ,ప్రవీణ్ కుమార్, కె, సురేష్, చీమల తిరుపతి, బండారి తిరుపతి,తదితరులు అభినందనలు తెలిపారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆత్మీయ వేడుకలు




**మంథని మార్చి 10 (నినాదం న్యూస్):**
హైదరాబాద్ మేడ్చల్లో జరిగిన మున్నూరు కాపు ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగుల సంఘము ఆధ్వర్యంలో ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ ఆత్మీయ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా మహిళా పురస్కార్ అవార్డులను ప్రధానం చేయడం జరిగింది. దానిలో భాగంగా పెద్ద పల్లి జిల్లా నుండి ఈర్ల శోభా రాణి పీజీహెచ్ఎం, అనాసి. జ్యోతి ఎస్ ఏ తెలుగు, బండ రజిత డి ఎల్, పురుమల్ల అరుణ ఎస్ జి టి సత్కరించడం జరిగింది. వీరికి టిఎంకెఈడబ్ల్యుఏ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు తూము రవీందర్ కార్యదర్శి రేగళ్ల రమాకాంత్ అభినందనలు తెలిపి హర్షం వ్యక్తం చేసారు.

## ప్రతి కుటుంబానికి ఇన్సూరెన్స్ ఆర్థిక భద్రతను కల్పిస్తుంది

- ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, శ్రీరామ్ ఏజీఎం సురేష్
- బాధిత కుటుంబాలకు శ్రీరామ్ భీమా చెక్కులు అందజేసిన ఎంపీపీ, శ్రీరామ్ ఏజీఎం




**సుల్తానాబాద్, మార్చి 10 (నినాదం న్యూస్):**
ప్రతి కుటుంబానికి లైఫ్ ఇన్సూరెన్స్ ఆర్థిక భద్రత కల్పిస్తుందని అని ఎం పీపీ పొన్నమనేని బాలాజీ రావు,శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఏజీఎంఅట్ల సు రేష్ ప్రజలకు సూచించారు.ఈ మేరకు సుల్తానా బాద్ మండలం కనుకుల,నారాయణపూర్ గ్రా మాలకు చెందిన గుండేటి రవీందర్,ఎర్రబెల్లి తి రుపతి ఇరువురు అకాలంగా మృతి చెందారు. మరణించిన వారు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కం పెనీలో పాలసీ తీసుకున్నారు. కాగా రవీందర్ భార్య నామిని అయినా గుండేటి భాగ్యలక్ష్మికి రూ 6 లక్షల 48 వేల శ్రీరామ్ చెక్కును,ఎంపీపీ బాలా జీ రావు,ఏజీఎం అట్ల సురేష్ చెక్ ను అం దజేశారు. అలాగే నారాయణపూర్ గ్రామానికి చెందిన ఎరవెల్లి తిరుపతి అయిన భార్య ఎరవె ల్లి సుభద్రదేవి నామిని కి 9 లక్షల79 వేల రూ పాయలు నెలకు 4,వేల 5 వందల పెన్షన్ 2036 సంవత్సరం వరకు నామినికి వస్తున్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపి ఆ భీమా మొత్తంచెక్కును అందజేశారు.అనంతరంవారు మాట్లాడుతూ సంపాదించే వ్యక్తి ఆకస్మికంగా చనిపోతే ఆ కు టుంబం వీదినపడకుండా ఆర్థికంగా కాపాడు తుందన్నారు.ప్రతి కుటుంబం ఆర్థిక భద్రతలో భాగంగా ఇన్సూరెన్స్ చేయించుకోవాలని కోరా రు.ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉంటే కట్టిన పాలసీకి వడ్డీ, బోనస్ కలిపి డబ్బులు వస్తాయని వెల్లడించారు.ఇన్సూరెన్స్ అనేది మంచి పథకం అని అందరూ సంపాదించే దాంట్లో ఎంతో కొంత దాచుకోవాలన్నారు. జీవితంలో ఎప్పుడు ఏం జ రుగుతుందో అర్థం కాదని ఆరోగ్యం ఉన్నవారికి కూడా ప్రమాదాలు పొంచి ఉంటాయని,ప్రతి ఒ క్కరు ఇన్సూరెన్సీ పై అవగా హన పెంచుకొని ఇ న్సూరెన్స్ చేయించుకోవాలన్నారు.అది భవిష్య త్ తరాలకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎం సతీష్ చందా,మేనేజర్ గుర్రం శివ,గుండెల్లి అనిల్, పిట్టల శివకుమార్, నూనె ప్రశాంత్,హరీష్,కర్రె కు మారస్వామి,గుజ్జు బుచ్చారావు,ఓజ్జ శ్రీనివాస్, ప్రవీణ్ రావు,సాగర్ రావు,లాట్టి రమేష్,బానోత్ భిక్కునాయక్, సూ ర్యనారాయణ, ఐరెడ్డి కిషన్ రెడ్డి,రవికుమార్, గ రిగంటి కుమార్ బాబు,మొగిలి,శీలంశంకర్, బొం గోని శంకరయ్య,వెంకటస్వామి,ఎరవెల్లి వేణు గో పాలరావు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## జ్యోతిష్య వాస్తు పురోహిత రంగంలో విశిష్ట సేవలకు గుర్తింపుగా చేతికి స్వర్ణ సింహ కంకణం కట్టి సన్మానం



**సుల్తానాబాద్, మార్చి 10 (నినాదం న్యూస్):**
జ్యోతీష్య వాస్తు పురోహితరంగంలో విశిష్ట సేవ లకు గుర్తింపుగా చేతికి స్వర్ణ సింహకంకణంతో ఘనంగా సన్మానించారని బ్రహ్మశ్రీ చిలుమోజు వీ రనారాయణచార్యులకు తెలిపారు. ఈ మేరకు కరీంనగర్ ఫిలిం భవనంలో శ్రీ గౌతమేశ్వర సాహి తీ కళా సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆర్యాణి సకల కళావేదిక జాతీయ స్థాయి జై భారత్ 2024 అ వార్డుల ప్రధానోత్సవం పురస్కరించుకొని జ్యో తీష్య వాస్తు పురోహిత రంగంలో విశిష్ట సేవలు అందించినందుకు గాను సుల్తానాబాద్ పట్టణా నికి చెందిన దైవజ్ఞ, బ్రహ్మశ్రీ చిలుమోజు వీరనా రాయణచార్యులకు జాతీయ పురస్కారం స్వర్ణ సింహ కంకణం చేతికి అలంకరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభా ధ్యక్షులు ప్రముఖ కవి రచయిత ఫౌండర్ ఆర్యా ణి ఫౌండేషన్ శ్రీ దూడపాక శ్రీధర్,ముఖ్య అతిథి డా ,వైరాగ్యం ప్రభాకర్, ప్రముఖ కవి భవాని సా హితీ వేదిక కరీం నగర్ ,గౌరవ అతిథులు డాక్టర్ శ్రీమతి రజిని రుద్రమ చైర్మన్, ఫౌండర్ క్రాంతి జ్యోతి గ్రూప్స్, శ్రీ పిట్టల రవిబాబు,శ్రీ పోర్ల వేణు గోపాలరావు,శ్రీ వి,వి,వే రెడ్డి,రాయల్,గౌతమేశ్వ ర సాహితీ కళా సేవాసంస్థ ఆర్యాన్ని సకల గళా వేదిక వారు కలిసి బ్రహ్మశ్రీ చిలుమోజు వీరనారా యణచారికి జాతీయ పురస్కారంతో పాటు ఘ నంగా సత్కరించి అవార్డు ప్రశంస పత్రాన్ని,స్వర్ణ సింహకంకణము అలంకరించిన అందజేసినారు. ఈ సందర్భంగా జాతీయ పురస్కారంతో పాటు తనకు స్వర్ణఖంకనం అందించిన శ్రీ గౌతమేశ్వర సాహితీ కళాసేవసంస్థబాధ్యులకు వీరనారాయ ణచార్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## చేసిన సేవలకు గుర్తింపుగా జై భారత్ జాతీయ అవార్డు

- తుమ్మ రాజ్‌కుమార్




**సుల్తానాబాద్, మార్చి 10 (నినాదం న్యూస్):**
చేసిన సేవలకు గుర్తింపుగా జై భారత్ జాతీయ అవార్డు దక్కిందని యువ సంకల్ప ఫౌండేషన్ అ ధ్యక్షుడు తుమ్మ రాజ్ కుమార్ స్పష్టం చేశారు. ఈమేరకు మండల కేంద్రానికి చెందిన యువ సం కల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ కు అరుదైన గౌరవం దక్కింది అని అన్నారు. ఆ దివారం కరీంనగర్ ఫిలిం భవనంలో ఆర్యని సక ల కళావేదిక శ్రీ గౌత పరమేశ్వర సాహితి కల స్వ చ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీ య అవార్డు కార్యక్రమంలో జై భారత్ అవార్డు తో పాటు స్వర్ణ కంకణాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ వైరగం ప్ర భాకర్ హాజరై మాట్లాడుతూ సేవ చేయడం అనే ది గొప్పతనమని,అదృష్టం అందరికీ ఉండదని కొంత మందికే ఇలాంటి మంచి అదృష్టం ఉంటుం దని ఇలాంటి వారిని సత్కరించడం చాలా ఆనం దంగా ఉందని అన్నారు.అనంతరం తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ నేను గత 26 సంవత్స రాలుగా చేస్తున్న సేవలకు గాను చాలా సంస్థలు నన్ను గుర్తించి నాకు ఈ అవార్డు ఇవ్వడం దాని కి తోడు నా చేయికి సరైన కంకణాన్ని ధరించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

## నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



**మంచిర్యాల ప్రతినిధి మార్చి10 (నినాదం న్యూస్):**
మంచిర్యాల నియోజకవర్గంలోని మంచిర్యాల,నస్పూర్,లక్షేటిపేట మున్సిపాలిటీలలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్ రావు ఆదివారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.మంచిర్యాల మున్సిపాలిటీలోని 4వ వార్డు సాయికుంటలో 48కోట్ల50లక్షల రూపాయల వ్యయంతో అమృత్ నీటి సరఫరా పైపు లైన్,ట్యాంక్ నిర్మాణం పనులను ఆయన ప్రారంభించారు.అనంతరం13.50కోట్లతో రంగంపేట బ్రిడ్జి నిర్మాణం పనులను ప్రారంభించి,5కోట్ల 67లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణం పనులకు భూమి పూజ చేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతు గదా అసలు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.రంగంపేట వంతెన నిర్మాణంతో రంగంపేట వాసులకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని తెలిపారు.గత ఎన్నో సంవత్సరాలుగా వర్షాకాలంలో వంతెన మునిగి రాకపోకలు నిలిచిపోయేవని,ఈ వంతెన నిర్మాణంతో స్థానిక ప్రజల కష్టాలు తొలగిపోతాయని అన్నారు.అమృత్ నీటి సరఫరా ద్వారా స్వచ్ఛమైన మంచినీటి సరఫరా జరుగుతుందని అన్నారు.నియోజకవర్గంలోని పట్టణాలతో పాటు గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు.అదేవిధంగా నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు సీతారాంపల్లిలో అమృత్ నీటి సరఫరా పైపు లైన్ లు,ట్యాంక్ నిర్మాణానికి 73కోట్ల డి ఎం ఎఫ్ టి నిధులు,4.03కోట్లతో సిసి రోడ్ లు,డ్రైన్స్ నిర్మాణం పనుల భూమి పూజ,లక్షెట్టిపేట మున్సిపాలిటీ లో డి ఎం ఎఫ్ టి నిధులు 20కోట్ల రూపాయల నిధులతో అమృత్ నీటి సరఫరా పైపు లైన్ లు,ట్యాంక్ నిర్మాణం,55లక్షలతో సిసి రోడ్ లు,డ్రైన్స్ నిర్మాణాలకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రావుల ఉప్పలయ్య,వైస్ చైర్మన్ సల్లమహేష్,మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్,పబ్లిక్ హెల్త్ డిఈ శ్రీనివాస్,పలువురు కౌన్సిలర్ లు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ అధ్యక్షుడిగా మడిపెల్లి మల్లేష్..!!!



**గోదావరిఖని మార్చి 10 (నినాదం న్యూస్):**
రామగుండం కార్పొరేషన్ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపెల్లి మల్లేష్ ను 39 అడ్డాల కు చెందిన అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలా సమక్షంలో ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా మడిపెల్లి మల్లేష్ ను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ సమక్షంలో నూతన కమిటీని,గోదావరిఖని గాంధీనగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో ఆదివారం రోజున ప్రకటించడం జరిగింది ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులుగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ అధ్యక్షులుగా మడిపెల్లి మల్లేష్ ప్రధాన కార్యదర్శిగా కండె కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎమ్ డీ చోటు, అధికార ప్రతినిధిగా మాదాసు మనోహర్ ను, కోశాధికారిగా మాటేటి రాజేశం, గౌరవ సలహాదారులుగా కల్వ లింగస్వామి, ఉప్పులేటి పర్వతాలు, బొంతల రాజేష్, మహాకాళి స్వామి, దీటి బాలరాజు, సలహా దారులు గా గట్ల రమేష్, ఆసిఫ్ పాషా ,తిప్పారపు శ్రీనివాస్ , ఉపాధ్యక్షులుగా. ఎండి రహీం,కనుకుంట్ల నారాయణ, అల్లం రవీందర్,గురజాల మధు,కటకం కుమార్ స్వామి, పార్వతి గట్టయ్య, ఎస్ కె షరీఫ్, సముక్త కార్యదర్శిగా కొండపర్తి శ్రీనివాస్, ఆరేపల్లి సంపత్, మామిడి కుమార్, గుండబోయిన గట్టయ్య, జనగామ కృష్ణ, అదప వెంకటేష్, నీరుటి స్వామి, యాదవేని పర్వతాలు, ప్రచార కార్యదర్శిగా ఓల్లాల విశ్వనాథం, బైరి సమ్మయ్య, సంఘ కుమార్ స్వామి, చిలక సతీష్, సిద్ధ నాగరాజు, కస్తూరి వెంకటేష్, సకినాల శ్రీనివాస్, కొండ సంపత్, కార్యవర్గ సభ్యులుగా భీమ సత్యం, కాటం రాజు, కామకూరి సమ్మయ్య,ఎండి గౌస్ ఎస్ కే సల్మాన్ ఎండి బషీర్ ఎండి యూసుఫ్ కటకం రాజయ్య ఎండి భాష లను నియమించడం జరిగిందని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వర్గాలు తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ అఖండ విజయాన్ని అందించిన రామగుండం ప్రజలందరికీ మరియు నా విజయంలో భాగస్వాములైన రామగుండం కార్పొరేషన్ ఆటో డ్రైవర్స్ సోదరులందరికి పేరుపేరునా ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను రాష్ట్ర ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను ప్రతి పేద ఆటో డ్రైవర్ కు అందేల చూస్తానని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. కొంతమంది నాయకులు వారి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం అమాయక ఆటో డ్రైవర్లను వాడుకుంటున్నారని దయచేసి వారి దూరంగా ఉండలని నా గెలుపు కోసం మీరందరూ కూడా పరోక్షంగా సహకరించారని అందరం ఒకే ఊర్లో ఉంటున్నం కోపతాపాలకు తావు లేకుండా అందరూ కూడా నాతో కలిసి వచ్చి మన ఊరు ను అభివృద్ధి చేయాలని నేను పడుతున్న కృషికి మీ వంతు సహకారం అందించాలని ఆటో డ్రైవర్ల అందరిని కోరారు కొంతమంది ఆటో డ్రైవర్స్ మరియు ఓనర్స్ ఈ యూనియన్ కు దూరంగా ఉన్న వారందరికీ ఈ సందర్భంగా నేను ఆహ్వానిస్తున్నాను మీరు కూడా వచ్చి ఈ యొక్క యూనియన్ తో కలసి నాతో ఉండాలని ఈ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు సోషల్ మీడియా నాయకులు. ఆటో డ్రైవర్లు ఓనర్స్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సావిత్రిభాయి పూలే వర్ధంతి

**మంచిర్యాల ప్రతినిధి మార్చి 10 (నినాదం న్యూస్):**
చదువుల తల్లి సావిత్రిబాయి పూలే చిరస్మరణీయురాలని కాసిపేట మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ అన్నారు.కాసిపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గల సావిత్రి భాయి పూలే వర్ధంతి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతు మహిళలను అనగదొక్కుతున్న నాటి కాలంలో మహిళల అభ్యున్నతికి కృషి చేసిన మొట్టమొదటి బహుజన మహిళ సావిత్రిభాయి పూలే అని ఆయన అన్నారు.ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన ఆమే బాల్య వివాహలు,మూఢనమ్మకాలు,సతీసహగమనానికి వ్యతిరేకంగా బలమైన ఉద్యమాన్ని నడిపారని,నేటి మహిళలు ఆమెను ఆదర్శంగా తీసుకొని అన్ని రంగాల్లో ముందుకు సాగాలని కోరారు.చదువు,సంస్కృతి విషయంలో ఓనమాలు నేర్పిన ఆమె చిరస్థాయిగా ప్రతి ఒక్కరి మనసులో నిలిచిపోతారని అన్నారు. మైదాం రమేష్,గోలేటి స్వామి,బన్న లక్ష్మణ్ దాస్ పాల్గొన్నారు.

### ఈజీఎస్ సిబ్బంది సమస్యల
# పరిష్కారానికి కృషి చేస్తా

**- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**ఖమ్మం మార్చి 10, ( నినాదం న్యూస్ ):** ఉపాధి హామీ సిబ్బంది( ఈజీఎస్ ) ఎదుర్కొంటున్న అనేక సమస్యల ను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం ఖమ్మం నియోజవర్గ పరిధిలోని రఘునాథపాలెం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన అనంతరం రఘునాథపాలెం మండల ఫీల్డ్ అసిస్టెంట్లు అందరూ కలిసి బొకే, శాలువాతో సత్కరించి, ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు అయిన పే స్కెల్, ఉద్యోగ భద్రత గురించి తెలియజేయగా గౌరవనీయులైన మంత్రి సందిస్తూ ఇది రాష్ట పాలసీ మ్యాటర్ కావున ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసికెళ్ళి పరిష్కరిస్తానని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ చల్లా వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి తూరుగంటి సూర్యం, మండల అధ్యక్షుడు బరిగెల కోటేశ్వరరావు, కార్యదర్శి భూక్యా బాలాజీ, మంగ్యా,వెంకన్న, రవి, నాగుల్ మీరా,భద్రు, వెంకటేశ్వర్లు, శ్రీదేవి మరియు మండల ఫీల్డ్ అసిస్టెంట్లు అందరూ పాల్గొనడం జరిగింది.

## షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



**మహేశ్వరం, మార్చి 10 ( నినాదం న్యూస్):** లబ్ధిదారులకు షాదీము బారక్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే బలాల తదితరులు నియోజకవర్గ పరిధి లోని పేదలకు రెండున్నర కోట్ల రూపాయ లకు చెందిన 251 చెక్కులను పేద మహిళలకు అందజేశామని మలక్ పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. పాతబస్తీ పంజేషాలోని తన కార్యాయంలో లబ్ధిదారులకు షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైదాబాద్, అంబర్పేట, చార్మినార్ మండలాల పరిధిలోని కమల్నగర్, ఫర్హాత్నగర్, అంజపురా, చంచల్ గూడ, శంకర్ నగర్, వాహేద్ నగర్, పాత మలక్ పేట, అక్బర్బాగ్, అమీన్కాలనీ, సైదాబాద్, ప్రెస్ కాలనీ, సపోటా బాగ్, ముంజాజ్కాలనీలకు చెందిన ప్రజలకు షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులను అందిస్తు న్నామని తెలిపారు. షాదీము బారక్, కల్యాణలక్ష్మి పథకాలను పేద ప్రజలకు ఎంతో ఉపయో గకరంగా ఉందని, అర్హులైన వారందరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వి నియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సైదాబాద్, అంబర్పేట, చార్మినార్ మండలాలకు చెందిన రెవెన్యూ అధికారులు, ఎంఐఎం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుండె నిండా బ(గు)డి గంటలే..

- జడ్పీ హైస్కూల్లో ఆత్మీయ సమ్మేళనం
- ఆర్కేపీలో ఆనాటి విద్యార్థుల సంబరం





**రామకృష్ణాపూర్, మార్చి 10(నినాదం న్యూస్)** ఇరవై ఐదేళ్ల క్రితం వారంతా చిన్న పిల్లలుగా కలిసి చదువుకున్నారు. ఆ జ్ఞాపకాలను నెమరుసుకోవడానికి ఆత్మీయ సమ్మేళనం పేరిట ఆదివారం కలు సుకున్నారు. తాము చదువుకున్న ఆస్కూల్లోనే గుండె నిండా బ(గు)డిగంటలే...అంటూ ఆడి పాడారు. ఆనాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. స్కూలంతా అంతా కలియతిరిగారు. తాము ఆడుకున్న గ్రౌండ్లో, స్టేజ్ మీద ఫోటోలు తీసుకున్నారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీలోని రామకృష్ణాపూర్ లోని జడ్పీ హైస్కూల్లో ఈ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. 1992 - 1993 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఈవేడుకలు నిర్వహించు కున్నారు. ఈ సందర్భంగా వారు వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. స్కూల్లో జరిగిన సన్నివేశాలు తలచుకుంటూ ఆనందంగా గడిపారు. అందరం ఒక వేదిక వద్దకు చేరుకోవడం ఆనందంగా ఉందని, ఇలా అందరూ కలవడానికి కష్ట పడిన స్థానిక స్నేహితులకు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు సైతం పాల్గొన్నారు. ఆడెపు కృష్ణకుమార్, ఉప్పరి చంద్రమౌళి,గాదె శ్రీనివాస్,కుదిరె రామస్వామి,చంద్రగిరి వెంకటస్వామి,జక్కుబోయిన కుమారస్వామి,కంది మహేంధర్,కత్తి రాజబాబు,వినయవతి, సువార్త,రామిడి ఉమ,అనూరాధ,గుడ్ల భాగ్యలక్ష్మి తదితరులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఆర్గనైజ్ చేశారు. ఇక ఆనాటి విద్యార్థులంతా చీకటి పడేదాకా చిన్ననాటి జ్ఞాపకాలతో ఆనందంగా గడిపి భారంగా తిరుగు ప్రయాణమయ్యారు.

# రికార్డు స్థాయిలో పసుపు ధరలు

**సాంగ్లీ మార్కెట్లో అంక్సాపూర్ రైతుకు క్వింటాల్ కు రూ. 18,900 పలికిన ధర**

**. . . కేంద్రం ఎగుమతుల పెంపు , దిగుమతుల తగ్గింపులే కారణం**

**ధర ఇరవై వేలు దాటించి, తమ రికార్డులు తామే తిరగరాస్తామంటున్న ఎంపీ అర్వింద్**



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 10 (నినాదం న్యూస్) :** పసుపు ధరలు రికార్డు స్థాయిలో పలుకడం పట్ల జిల్లాలోని పసుపు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత వారం రోజుల క్రితం నిజామాబాద్ మార్కెట్ యార్డులో పసుపు ధర క్వింటాలు కు రికార్డు స్థాయిలో రూ. 17011 పలకడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అప్పుడెప్పుడో 2011లో పదహారు వేలు దాటిన పసుపు ధర ఇప్పుడు ఆల్ టైం రికార్డులను బద్దలు కొట్టింది. ఇటీవల వేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామానికి చెందిన పోడోళ్ళ రాజు రైతుకు సాంగ్లీ మార్కెట్లో 17,503 ధర పలకగా, శనివారం అదే గ్రామానికి చెందిన పాశపు మహేష్ అనే రైతుకు అదే మార్కెట్లో 18,900 ధర పలకడం విశేషం. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు మహబూబ్ నగర్ సమావేశంలో ప్రధాని మోడీ తెలంగాణ రాష్ట్రానికి పసుపు బోర్డు ప్రకటన మంజూరు చేయించడం, వెంటనే క్యాబినెట్ లో ఆమోదం తెలపడం, పసుపు బోర్డు కు సంబంధించి గెజిట్ కూడా విడుదలవడం తెలిసిందే. ఈ ప్రకటన తో పసుపు ధరలు గత ఏడాదితో పోల్చుకుంటే ఒక్కసారిగా పెరిగాయి. పసుపు సాగు విస్తీర్ణం గత ఐదేళ్లలో దేశవ్యాప్తంగా పెరిగింది. 2018-19 లో 6,46,947 ఎకరాలు సాగు కాగా, 2022-23 లో 8,04,259 ఎకరాలకు సాగు విస్తీర్ణం పెరిగింది. గత ఐదేళ్లలో 1,57,312 ఎకరాల పెరిగినప్పటికీ పసుపు ధరలు మాత్రం అమాంతంగా పెరుగుతున్నాయి.గత పది సంవత్సరాల నుండి పసుపు ధరలు హెచ్చుతగ్గులు ఉన్నప్పటికీ, గతంలో ఎన్నడూ కనీసం 6-7 వేలు ధర మించలేదు. కానీ గత నాలుగేళ్లలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పుల కారణంగా పసుపు ధరలు పెరుగుతున్నాయని అధికారులు వ్యాపారస్తులు పేర్కొంటున్నారు. దీనికి మరింత బలాన్ని చేకూర్చే విధంగా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2018-19 లో పసుపు ఎగుమతులు 1,33,600 టన్నులు కాగా, 2022-23 నాటికి ఇది 1,70,085 టన్నులకు చేరింది. ఒకవైపు కేంద్రం ఎగుమతులను ప్రోత్సహిస్తూనే, పసుపు దిగుమతులను క్రమ క్రమంగా తగ్గించింది. 2018-19 లో 30,578 టన్నుల పసుపు దిగుమతి చేసుకోగా , 2022-23 నాటికి దిగుమతులను 16,769 టన్నులకు తగ్గించింది. ప్రస్తుత ధరలపై నిజామాబాద్ ఎంపీ అర్వింద్ స్పందిస్తూ, మునుపెన్నడూ లేనటువంటి విధంగా పసుపు ధరలు మార్కెట్లో ఉండటం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, క్వింటాలు పసుపు ధరను 20,000 కల్పించే విధంగా చర్యలు చేపట్టినట్లు వివరించారు. వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ కింద కేంద్రం నిజామాబాద్ జిల్లాకు పసుపును ఎంపిక చేయడం, రాష్ట్రానికి పసుపు బోర్డు మంజూరు చేయడం, ఎగుమతులను పెంచి,దిగుమతులను సగానికి తగ్గించడం, స్పైసెస్ బోర్డు తో పని చేయించడం తదితర కారణాల వల్ల పసుపుకు మంచి ధర లభిస్తుందన్నారు. ప్రస్తుత ధరలను కూడా 20,000 పలికే విధంగా చేసి తమ రికార్డును తామే తిరగరాస్తామన్నారు. గతంలో పని చేసిన బిఆర్ఎస్,కాంగ్రెస్ ప్రభుత్వాలు పసుపు రైతులను నట్టేట ముంచాయని, సేంద్రీయ ఎరువుల ధరలు, కూలీ ఖర్చులు మహారాష్ట్రతో పోల్చుకుంటే మూడింతలు ఉండడం , యువతకు ఉపాధి అవకాశాలు కల్పించలేక, వేలాదిమంది యువ రైతులు గల్ఫ్ దేశాలకు వలస వెళ్లడం తదితర కారణాల వల్ల జిల్లాలో సాగు విస్తీర్ణం తగ్గిందని కానీ దేశీయంగా మాత్రం సాగు విస్తీర్ణం పెరిగిందని తెలిపారు

## రాష్ట్ర చేతన ఆధ్వర్యంలో యూనిఫాం సివిల్ కోడ్‌పై అవగాహన సదస్సు




**అల్వాల్, మార్చి 10 (నినాదం న్యూస్) :** అల్వాల్ పట్టణ పరిధి ఓల్డ్ అల్వాల్ లోని బ్లెస్ ఫీల్డ్స్ భవనంలో ఆదివారం దేశ ప్రజలను మేల్కొల్పుగా ఉంచేందుకు రాష్ట్ర చేతన ఆధ్వర్యంలో యూనిఫాం సివిల్ కోడ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖ జర్నలిస్ట్ న్యూస్ అనాలసిస్ట్ రాక సుధాకర్ యూనిఫామ్ సివిల్ కోడ్ గురించి వివరించారు. దేశ అసమానతల గురించి, దేశమంతా ఒకే మతం ఒకే చట్టం అనే విధంగా మార్పును కోరుతూ, వివిధ అంశాల గురించి స్పష్టం చేశారు. దేశం యొక్క భవిష్యత్తు, మతానికి అతీతంగా సమానత్వం మరియు న్యాయాన్ని యూనిఫాం సివిల్ కోడ్ ప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లోక్సత్తా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# పాతబస్తీలో 'పతంగ్' వదిలారు..




ఇప్పటి వరకు భారతీయ సినిమాలో ఎన్నో స్పోర్ట్స్ డ్రామాలు ప్రేక్షకులు చూసి వుంటారు. కాని తొలిసారిగా పతంగుల పోటీతో రాబోతున్న కామెడీ స్పోర్ట్స్ డ్రామా చిత్రం 'పతంగ్' సినిమాటిక్ ఎలిమెంట్స్ అండ్ రిషన్ సినిమాస్ పతాకంపై విజయ్ శేఖర్ అన్నే, సంపత్ మక, సురేష్ కొత్తింటి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రణీత్ ప్రత్తిపాటి దర్శకుడు. నాని బండ్రెడ్డి క్రియేటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రంలో ఇన్‌స్టాగ్రమ్ సెన్సేషన్ ప్రీతి పగడాల, జీ సరిగమప రన్నరప్ ప్రణవ్ కౌశిక్‌తో పాటు వంశీ పూజిత్ ముఖ్యతారలుగా నటిస్తున్నారు. మరికొంత మంది నూతన నటీనటులతో పాటు ప్రముఖ సింగర్, నటుడు ఎస్పీ చరణ్ ఈ చిత్రంలో కీలకమైన పాత్రలో కనిపించబోతున్నారు. చిత్రీకరణ పూర్తిచేసుకున్న ఈ చిత్రం వేసవిలో ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ చిత్రంలోని 'హే హలో.. నమస్తే' అంటూ సాగే లిరికల్ వీడియో సాంగ్‌ను శనివారం హైదరాబాద్‌లోని పాతబస్తీలో వినూత్నంగా విడుదల చేశారు. ఈ పాటను ముఖ్య అతిథులుగా హాజరైన ప్రముఖ పాటల రచయిత, ఆస్కార్ అవార్డ్ విన్నర్ చంద్రబోస్, పాపులర్ దర్శకుడు అనుదీప్ కేవీలు విడుదల చేశారు. చంద్రబోస్ మాట్లాడుతూ.. ఈ వేడుకకు రావడం ఎంతో సంతోషంగా వుంది. నేను ఈ రోజు ఇక్కడికి రావడానికి కారణం ఈ చిత్రం క్రియేటివ్ ప్రొడ్యూసర్ నాని బండ్రెడ్డి. ఆయన ప్రతిభ గురించి నాకు తెలుసు. ఆయన దర్శకత్వం వహించిన చిత్రం కూడా త్వరలో రాబోతుంది. తన దర్శకత్వ అనుభవంతో ఈ సినిమాకు క్రియేటివ్ నిర్మాతగా వున్నాడు. ఈ సినిమా నానికి మంచి పేరును తెచ్చిపెడుతుంది. అంతేకాదు ఈ చిత్రం అంతా నూతన నటీనటులతో, సాంకేతిక నిపుణులతో ఉన్నతంగా తీర్చిదిద్దబడింది. తప్పకుండా ఈ చిత్రం ఘనవిజయం సాధించి అందరికీ మంచి పేరును తీసుకురావాలని ఆశిస్తున్నట్లుగా చెప్పుకొచ్చారు


సినిమా నినాదం

# దర్శకుడిపై తమన్నా ప్రశంసలు!





తన 18 ఏళ్ల కెరీర్‌లో ఇలాంటి వ్యక్తిని చూడలేదని దర్శకుడు సంపత నందిపై పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు మిల్కీ బ్యూటీ తమన్నా తన టీమ్‌లోని ప్రతి ఒక్కరి ప్రతిభను గుర్తించి మెచ్చుకోవడం ఆయనకే చెల్లిందన్నారు. ఇటీవల తమన్నా కథానాయికగా 19 ఏళ్లు పూర్తి చేసుకుంది. ప్రస్తుతం బాలీవుడ్‌పై దృష్టి పెట్టిన ఆమె తాజాగా తెలుగులో ఓ సినిమాకు సైన్ చేసింది. తమన్నా ప్రధాన పాత్రలో డి.మధుతో కలిసి సంపత్ నిర్మిస్తున్న చిత్రం 'ఓదెల 2' అశోక్ తేజ దర్శకత్వం వహిస్తున్నారు. శివరాత్రి సందర్భంగా ఈ చిత్రంలోని తమన్నా లుక్‌ను విడుదల చేశారు. ఇందులో ఆమె నాగ సాధువుగా కనిపించనున్నారు. ఈ లుక్‌కు విశేష స్పందన రావడంతో సంపత్ నంది సోషల్ మీడియా వేదికగా ఆనందం వ్యక్తం చేశారు. తమన్నా లుక్ అద్భుతంగా రావడం వెనుక ఎవరెవరి కృషి ఉందో తెలియజేస్తూ పోస్ట్ పెట్టారు. కాస్ట్యూమ్ డిజైనర్ నీతా లుల్లా నుంచి తమన్నా పర్సనల్ స్టాఫ్ వరకు అందరికీ థ్యాంక్స్ చెప్పారు. దీనిపై తమన్నా స్పందిస్తూ.. "సినిమా ఒకరి ఆలోచనతో ప్రారంభం కావొచ్చు. కానీ, సమష్టి కృషి వల్లే అది రూపొందుతుంది. ప్రతి విభాగానికి చెందిన వారిని సంపత్ ప్రశంసించడం విశేషం. ఆయన చెప్పినట్లు నా లుక్ వెనుక ఎంతోమంది శ్రమ ఉంది. 'ఓదెల 2'లో భాగమైనందుకు ఆనందంగా ఉంది" అని పేర్కొన్నారు. రెండేళ్ల క్రితం ఓటీటీలో విడుదలైన 'ఓదెల రైల్వే స్టేషన్' చిత్రానికి సీక్వెల్‌గా 'ఓదెల 2' రూపొందుతుంది. పార్ట్ 1లో కీలక పాత్ర పోషించినహెబ్బా పటేల్, వశిష్ఠ ఎన్. సింహ పార్ట్ 2లోనూ నటిస్తున్నారు. ఓదెల మల్లన్న స్వామి ఆ గ్రామాన్ని దుష్టశక్తుల నుంచి ఎలా రక్షిస్తాడనే అంశంతో.. విజువల్ ఎఫెక్ట్స్‌కు ఇంపార్టెన్స్ ఇస్తూ ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు సంపత్ నంది తెలిపారు. ఈ సినిమా చిత్రీకరణ ఇటీవల కాశీలో ప్రారంభమైంది. గతంలో సంపత నంది దర్శకత్వంలో తెరకెక్కిన 'రచ్చ', 'బెంగాల్ టైగర్', 'సీటీమార్'లో తమన్నా హీరోయిన్‌గా నటించారు.





# చెక్ రిపబ్లిక్‌కు మిస్ వరల్డ్ కిరీటం..

మిస్ వరల్డ్-2024 కిరీటం చెక్ రిపబ్లిక్‌కు దక్కింది. ఆ దేశం నుంచి ప్రాతినిధ్యం వహించిన క్రిస్టినా పిస్కోవా మిస్ వరల్డ్ కిరీటాన్ని అందుకున్నారు. ముంబయి వేదికగా అట్టహాసంగా జరిగిన ఈ వేడుకలో 112 దేశాలకు చెందిన అందాల భామలు పోటీ పడ్డారు. టాప్-4లో క్రిస్టినా పిస్కోవా (చెక్ రిపబ్లిక్), యాస్మిన్ అజైటౌన్ (లెబనాన్), అచే అబ్రహాంస్ (ట్రినిడాడ్ - టుబాగో), లీసాగో చోంబోలు నిలిచారు. చివరి వరకూ ఆద్యంతం ఉత్కంఠగా సాగిన పోటీలో మిస్ వరల్డ్ కిరీటం క్రిస్టినాకు దక్కింది. రన్నరప్‌గా లెబనాన్‌కు చెందిన అజైటౌన్ నిలిచారు. భారీ అంచనాల నడుమ పోటీలో నిలిచిన భారత్‌కు ఈసారి నిరాశే ఎదురైంది. మనదేశం నుంచి ప్రాతినిధ్యం వహించిన కన్నడ భామ సినీశెట్టి టాప్-8కు పరిమితమైంది. ఇతర దేశాల భామలకు గట్టి పోటీ ఇచ్చినా, అజైటౌన్ (లెబనాన్) టాప్-4కు ఎంపిక కావడంతో సినీ శెట్టి అక్కడి నుంచి వెనుదిరిగాల్సి వచ్చింది. ఇక ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన నీతా అంబానీ.. మిస్ వరల్డ్ హ్యూమానిటేరియన్ అవార్డును అందుకున్నారు. మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ ఛైర్ ఉమెన్ జూలియా మోర్లీ ఈ అవార్డును అందజేశారు.

# యుద్ధభూమిలో కలుద్దాం.. పృథ్వికి ప్రభాస్ మెసేజ్



'సలార్' చిత్రంలో తెలుగు తెరకు పరిచయమయ్యారు పృథ్వీరాజ్ సుకుమారన్ ప్రభాస్ హీరోగా నటించిన ఈ చిత్రంలో వరద రాజమన్నార్ పాత్రలో నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం బ్లెస్సీ దర్శకత్వంలో కథానాయకుడిగా నటించిన చిత్రం 'ది గోట్‌లైఫ్' మలయాళంలో 'ఆడు జీవితం' పేరుతో తెరకెక్కింది. గోట్ డేస్ నవల ఆధారంగా రూపొందించిన ఈ చిత్రంలో అమలాపాల్ కథానాయిక. మార్చి 28న తెలుగు, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో ప్రేక్షకుల ముందుకి రానుంది. ఇటీవల విడుదలైన ఈ సినిమా ట్రైలర్ నెట్టింట హల్‌చల్ చేస్తోంది. తాజాగా దీనిపై టాలీవుడ్ అగ్ర కథానాయకుడు ప్రభాస్ పృథ్వీరాజ్‌ను ప్రశంసిస్తూ పోస్ట్ పెట్టారు. "నేను చూస్తుంది వరదరాజ మన్నార్‌గా నటించిన వ్యక్తినా! ఇది నేను నమ్మలేకపోతున్నా. పృథ్వీ మీరు చాలా అద్భుతంగా నటించారు. ఈ సినిమా కోసం ఆతురతగా ఎదురుచూస్తున్నా. చక్కని విజయం సాధిస్తుంది. మీకు అభినందనలు తెలుపుతున్నా" అని ఇన్ స్టా స్టోరీలో పోస్ట్ చేశారు. దీనికి పృథ్వీరాజ్ రిప్లై ఇచ్చారు. "దేవా.. త్వరలో యుద్ధభూమిలో కలుద్దాం" అని సమాధానమిచ్చారు. ప్రస్తుతం పృథ్వీరాజ్ సుకుమారన ప్రభాస్‌తో కలిసి 'సలార్-2 చిత్రంలోలో నటిస్తున్నారు. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో హొంబలే ఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం 2025లో విడుదల కానుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741